ఫండే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

26-10-2024శనివారం సంపుటి: 30 సంచిక: 268 పేజీలు: 14 వెల: 6.50

మహారాష్ట్రలో బాలీవుడ్ పోరాటం
ఎన్సీపిలో చేరిన సిద్ధిఖీ తనయుడు జిశాన్
5లో

# రెండేళ్లలో పోలవరం పూర్తి

## అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు


## క్షేత్రస్థాయి కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు

## నేటి నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

## రూ.100తో సభ్యత్వం తీసుకొంటే రూ.5లక్షల బీమా సౌకర్యం



**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** క్షేత్ర స్థాయి నుంచి పార్టీ కార్యకర్తల అంకితభావం, నిస్వార్ధంతో చేసే త్యాగాలు తెలుగుదేశంపార్టీకి గట్టి రక్షణ కవచాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు,కష్టనష్టాల్లోను పార్టీకి అత్యంత విశ్వసనీయతో పనిచేసేది వారేనన్నారు. క్రమశిక్షణ,విదేయత, పట్టుదల ఉన్న కార్యకర్తలు టీడీపీకి ఉన్నాకన్నారు.ఈ నెల 26 నుంచి జరగనున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆ పార్టీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో నేతలతో చర్చించారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే టిడిపి సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది. రూ.100సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారు. అలాగే రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చించారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో ఇచ్చిన 21నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారు. కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికపై చర్చిస్తున్నారు. పార్టీని ఏ లాభం ఆశించకుండా అన్ని వేళల్లో అండగా ఉన్న కార్యకర్తలకు నామినేటేడ్ పదవుల్లో ప్రాధాన్యతను ఇస్తామన్నారు.ఏ ఒక్కరికి అన్యాయం జరుగదన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని గౌరవించి పోటీకి దూరంగా నిలిచిన కార్యకర్తలు,నాయకులను ఎప్పుడు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో గత నాలుగు నెలల కాలంలో మనం జెఎస్పీ,బిజెపిలతో కలిసి నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.మన నిర్ణయాలకు కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు లభించడం మనం సాధించిన విజయం అన్నారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.సామాజిక పెన్షనులు పంపిణీ పథకం,ఫీజు రీఎంబర్స్ మెంటు బకాయిల చెల్లింపుకు తీసుకున్న నిర్ణయాలు,ప్రతి నెల మొదటి రోజునే దాదాపు లబ్దిదారులందరికి పెన్షన్ అందించడం,అన్నింటికి మించి రూ.5కే ఆహారం అందించే అన్నా క్యాంటీన్లు, అమరావతి,పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు తీసుకుని వచ్చే దిశలో మనం ప్రయత్నం చేసామన్నారు.రహదారి,రవాణా వ్యవస్థలో ప్రగతి దిశలో అడుగులు వేస్తున్నామన్నారు.ఇవన్ని ప్రజలందరికి ప్రజాప్రతినిధులు,పార్టీ క్యేడర్ అవగాహన కలిగే రీతిలో ప్రచారం చేయాలన్నారు.సభ్యత్వ నమోదు భారీగా ఉండాలన్నారు. ఇక పోలవరం అంశంపై ఆయన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ >>2



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్

# శాంతి బాటే మన మాట

## పశ్చిమాసియా నిప్పులపై నీళ్లు చల్లాలి: ప్రధాని మోడీతో భేటీ అయిన జర్మనీ ఛాన్సలర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ఉక్రెయిన్,పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆయా ప్రాంతాల్లో శాంతిస్థాపనకు కృషి జరగాలని అందుకు భారత్ సిద్ధమేనని స్పష్టం చేసారు. భారత్ జర్మనీ ఏడవ అంతర్‌ప్రభుత్వ సంప్రదింపుల చర్చల్లోభాగంగా భారత పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌తో మోడీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఉక్రెయిన్ రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో >>2

# బాధితులకు పూర్తి సాయం

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవ వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు అందించినా సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. వరదలు తగ్గిన 15 రోజుల్లో 419528 మందికి ప్రభుత్వం పరిహారం అందించింది. ఇప్పటివరకు మొత్తం రూ.618 కోట్ల పరిహారం నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ముందుగా రూ.602 కోట్లు బదిలీ చేశామని తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు తెలిపారు. తరువాత కూడా చాలా మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటిని కూడా పరిగణలోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. మళ్లీ కొత్తగా 2954 దరఖాస్తులు రాగా పరిశీలనలో 1646 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించామని మిగిలిన వాటిలో 1052 దరఖాస్తులు అర్హత లేనివిగా తేల్చామని చెప్పారు. అర్హత కలిగిన 1646 మందిలో 850 మందికి గురువారం బ్యాంక్ అకౌంట్లలో పరిహారం జమ చేశామని చెప్పారు. మిగిలిన 796 మందికి రేపు వారి అకౌంట్లలో పరిహారం జమచేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. అకౌంట్ల వివరాల్లో తప్పులు, ఇతర సాంకేతిక సమస్యలు పరిష్కరించి

> **సాంకేతిక సమస్యలతో అందని వరదబాధితులకు రెండురోజుల్లో పరిహారం**
>
> **ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం**

ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. పరిహారం కోసం వచ్చే ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అర్హులు ఉంటే తప్పకుండా సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. సచివాలయాల్లో లబ్దిదారుల వివరాలు పూర్తిగా ప్రదర్శించాలని సీఎం సూచించారు. ఒకవేళ ఎవరైనా పరిహారం పొందడానికి అనర్హులు అయితే ఆ విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజెప్పాలని ఆదేశించారు. మొత్తం 2954 దరఖాస్తుదారుల వివరాలను సచివాలయంలో వెబ్ సైట్‌లో ఉంచాలని సీఎం ఆదేశించారు. వీరితో పాటు మొదటి ఫేజ్‌లోపరిహారం పొందిన 419528 మంది పేర్లు కూడా ఆయా సచివాలయాల్లో ప్రదర్శించాలని సీఎం సూచించారు. బీమా విషయంలో తీసుకున్న చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటి వరకు 85% బీమా ప్రక్రియ పూర్తయ్యిందని మిగిలిన 15 శాతం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. బీమా కంపెనీలతో చర్చించేందుకు రేపు వారిని పిలిపించాలని సీఎం అధికారులకు సూచించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేసిందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఏ ఒక్క అర్హునికి సాయం అందకుండా ఉండకూడదని అందుకే ఇప్పటికీ ఈ అంశంపై తాను సమీక్షలు చేస్తున్నా నని సీఎం అన్నారు. అతి పెద్ద విపత్తును అత్యంత సమర్ధవంతంగా ఎదుర్కొన్న ప్రభుత్వం ఒకరిద్దరికి సాయం విషయంలో వెనకడుగు వేసేది లేదని చెప్పారు. అర్హత ఉన్న మిగిలిన అందరికీ సాయం అందుతుందని బాధిత ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

# దీపావళి నుంచే 'ఉచిత సిలిండర్'

## విధివిధానాలు నిర్దేశిస్తూ నేడు ఉత్తర్వులు: మంత్రి నాదెండ్ల



శుక్రవారం సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహార్. చిత్రంలో వీరపాండ్యన్, మనజీర్ జిలానీ సమూన్

**సచివాలయం,అక్టోబరు 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండే మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని,సంబంధిత మార్గదర్శకాలను,విధి విధానాలను నిర్ద్ేశిస్తూ నేడే ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు రాష్ట్ర రాష్ట్ర ఆహార,పౌర సరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని నాల్గో బ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తదుపరి వెంటనే ప్రతి ఇంటికి మొదటి గ్యాస్‌సిలెండర్ డెలీవరీ చేయడం జరుగుతుందన్నారు.ఎల్‌పిజి కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు,ఆధార్‌కార్డు అర్హ్వతగా ఈ పథకం అమలు చేస్తు్న్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 1.55కోట్ల గ్యాస్ కనెక్షన్లు,1.47 కోట్ల రేషన్ కార్డులున్నాయని,వీరిలో అర్హులు అందరికీ ఈ పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి ప్రభుత్వంపై >>2



# నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

## నవంబరు 6 దాకా చర్యలు వద్దని ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర నటుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసారు.తనపై నమోదు చేసి కేసులను క్వాష్ చేయాలంటూ అల్లు అర్జున్,ఆయనతో పాటు మాజీ ఎంఎల్‌ఏ రవిచంద్రకిశోర్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది.ఎఫ్‌ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు వారిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానంఆదేశించింది. నవంబరు 6వ తేదీన తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు >>2

# రూ.284కోట్లతో ప్రాజెక్టుల అత్యవసర పనులు

## మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల్లో అత్యవసర పనులను చేపట్టాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల సీఈ, ఎస్ఈలతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు సీఎం చంద్రబాబు విడుదల చేసిన రూ.284 కోట్లతో ఆ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. జగన్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల గేట్లు, షట్టర్లు రోప్స్ వంటివి నిర్వహణ సరిగా లేక నిర్వీర్యంగా మారాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టుల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన 2323 పనులకు వెంటనే టెండర్లు పిలిచి, యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ఆపరేషన్ ,నిర్వహణ కోసం ఏటా రూ.983 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, గతప్రభుత్వం ఐదేళ్లలో కేవలంరూ.275 కోట్లుమాత్రమే ఖర్చు చేసిందని అధికారులు మంత్రికి వివరించారు. >>2



శుక్రవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

# హోటళ్లకు బాంబు బెదరింపులు

## తిరుపతిలో పోలీసులను పరుగులు పెట్టించిన నకిలీ ఈ మెయిల్స్



**తిరుపతి,అక్టోబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం, యాత్రాస్థలం తిరుపతిలో పలు హోటళ్ళకు బాంబు బెదరింపు కలకలం రేపింది. ప్రశాంతమైన తిరుపతినగరంలో ఉన్న ఫళంగా ఈ మెయిల్స్ ద్వారా బాంబుల బెదరింపులు రావడంతో పోలీసులు పరుగులు తీశారు. నిశితంగా పలు హోటళ్ళలో తిరుపతి జిల్లా పోలీసులు తనిఖీలు చేశారు. ఈ మెయిల్స్ ఉత్తుత్తివని తేలడంతో అటు యాత్రికులు, హోటళ్ళ నిర్వాహకలతోబాటు ఇటు జిల్లా పోలీసులు ఒకింత ఊపిరిపీల్చుకున్నారు. అసలు ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా వాణిజ్యనగరాల్లాగా తిరుపతి నగరంలో హోటళ్ళలో బాంబులు బెదిరింపులు రావడంతో నగరజనంతో బాటు యాత్రికులు కూడా భయాందోళనకు గురయ్యారు. తిరుపతి నగరంలో తిరుమలకు వెళ్ళేందుకు ప్రధాన మార్గమైన లీలామహల్ కూడలిలోఉన్న మూడుహోటళ్ళకు, నిత్యం యాత్రికుల రాకపోకలతో రద్దీగా ఉండే రామానుజకూడలిలోని మరో హోటల్‌కు ఈ బాంబు బెదిరింపు మెయిల్స్ ఇప్పుడు పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. తిరుపతి యాత్రాస్థలంగానేగాక ప్రసిద్ధ ఆధ్యాత్మికనగరం, స్మార్ట్‌సిటీగా ఖ్యాతిచెందింది. ఇక్కడకు దేశ విధేశాలనుండి ప్రతిరోజూ 80 వేల మందివరకు యాత్రికులు తిరుమలకు >>2






శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జర్మనీ ఛాన్సలర్ షోల్జ్, సిఇఒలతో ప్రధాని మోడీ

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> పోలవరం ప్రాజెక్టు పనులనుకేంద్రం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రెండేళ్లలో పనులు పూర్తి చేసేలా ప్రణాళిక ఉండాలన్నారు. ఒక వేళ ఈ ప్రణాళిక రూపకల్పనలో ఇబ్బందులు ఎదురైతే తన వద్దకు కాంట్రాక్టరులతోపాటు అంతా రావాలని సమస్యలను తాను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.పోలవరం పనులపై చర్చించారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం, ఆ తర్వాత ప్రధాన రాతి, మట్టి డ్యాం నిర్మాణాలపై సీఎం అడిగి తెలుసుకున్నారు. 2025 మార్చి నాటికి కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తవుతుందని, ఆ తర్వాత ప్రధాన డ్యాం పనులు ప్రారంభించి 2027 జులై నాటికి పూర్తి చేసేలా పోలవరం అధికారులు ప్రణాళిక రూపొందించారు. డయాఫ్రం వాల్ ఒక సీజన్‌లోనే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. డయాఫ్రం వాల్ నిర్మాణం కొంత పూర్తయిన తర్వాత సమాంతరంగా ప్రధాన డ్యాం పనులు కూడాప్రారంభించి పూర్తి చేసేలా చూడాలని చెప్పారు. 2027 జులైవరకు ప్రణాళిక ఏర్పాటు చేసుకుంటే ఎలా అని చంద్రబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. డిజైన్ల విషయంలో కేంద్ర జలసంఘంతో సమన్వయం చేసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు. డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తయిన తర్వాతే ప్రధాన డ్యాం నిర్మాణానికి వారు సుముఖంగా ఉన్నారన్న అభిప్రాయాన్ని అధికారులు కొందరు వ్యక్తం చేశారు. కేంద్రం రెండేళ్లలో పోలవరం పూర్తి చేయాలనే గడువు విధించిందని డిజైన్ల ఆమోదం నేపథ్యంలో ఆ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చంద్రబాబు అన్నారు. కేంద్రం గడువును మీరకుండా ప్రాజెక్టుపనులు పూర్తి చేయాలన్నారు. షెడ్యూలను రూపొందిస్తే తాను పరిశీలించి ప్రజలకు వెల్లడిస్తానన్నారు. 2025 మార్చి వరకు సమయం కావాలనిబావర్ కంపెనీ కోరుతోంది. వరదల సమయంలో కొంత పని ఆపవలసి వస్తుందని అలా లెక్కించిన రోజుల విషయంలో అధికారులు, బావర్ కంపెనీ అంచనాకూ మధ్య వ్యత్యాసం ఉందని తెలిసింది. గ్యాప్ 2 ప్రధాన డ్యాం డిజైన్లు 2025 ఫిబ్రవరి నాటికి సిద్ధమవుతాయని 2025 నవంబరు నుంచి పనులు ప్రారంభించి 2027 జులైకి పూర్తి చేసేలా ప్రణాళికలో అధికారులు పేర్కొన్నారు. ప్రధాన డ్యాం గ్యాప్ 1లో రాతి మట్టికట్ట డ్యాంప నులు 2025 మార్చిలో ప్రారంభించి 2026 మార్చినాటికి పూర్తిచేసేలా ఈ ప్రణాళిక ఉంది.డయాఫ్రం వాల్ పనులు 2025 జనవరిలో ప్రారంభించి 2026మార్చికి పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

# దీపావళి నుంచే 'ఉచిత సిలిండర్'

>> రూ.2,684.75 కోట్ల భారం పడుతుందన్నారు. ఏన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొంటున్నాసరే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ పథకం అమల్లో బాగంగా ఈనెల 29నుంచి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభించడం జరుగతుందని, గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఒక ఎస్మెస్ సంబంధిత లబ్ధిదారుని ఫోన్‌కు వెళుతుందని, గ్యాస్ బుక్‌చేసుకున్న 24గంటల్లో పట్టణ ప్రాంతాల్లో,48గంటల్లో గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సిలిండర్ డెలివరీ చేసిన 48గంటల్లోనే డిబిటి విధానం ద్వారా లబ్దిదారుల ఖాతాలోకి నేరుగా రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర మార్చి 31లోపు, రెండోది జూలై 31లోపు, మూడోది నవంబర్ 30లోను ఎప్పుడైనా పొందవచ్చని తెలిపారు.ఈ పథకం అమలుకై ఏడాదిని మూడు బ్లాక్ పిరియడ్లుగా పరిగణించడం జరుగుతుందని,మొదటి బ్లాక్ పిరియడ్ ఏప్రిల్ 1 నుంచి జూలై 31వరకు,రెండో బ్లాక్ పిరియడ్‌ను ఆగస్టు 1నుంచి నవంబర్ 30 వరకు మూడోబ్లాక్‌పిరియడ్‌ను డిసెంబర్ 1నుంచి మార్చి 31 వరకు పరిగణించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ పథకం అమల్లో లబ్దిదారులకు ఏమన్నా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 1967కుఫోన్‌చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు.పథకం అమలుకు ఇప్పటికే మూడు ఆయిల్ కంపనీలతో మాట్లాడం జరిగిందని,పథకం అమలుకై ఆడ్వాన్సుగా రూ. 894.92 కోట్లను ఈనెల 29న చెక్కు రూపేణా చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రంలో ఉన్న 1.55గ్యాస్ కనెక్షన్లలో కేవలం 9.65లక్షల గ్యాస్ కనెక్షన్లకు మాత్రమే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం వర్తింపు అవుతుందన్నారు.కాకినాడలో 52వేల మెట్రిక్ టన్నుల్లో 27వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పిడిఎస్ రైస్‌గా గుర్తించడం జరిగిందని,ఇందుకు సంబంధించి 11మందిపై కేసుల బుక్ చేయడం జరిగిందన్నారు.మాటిచ్చిన ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోపు చెల్లింపులు చేయడం జరుగుతుందని ఇప్పటి వరకు 147మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24గంటల్లోపే దాదాపు రూ.34లక్షలు చెల్లించడం జరిగిందన్నారు.ఎవరూ ఊహించని విధంగా రేషన్ డిపోల ద్వారా కేజి కందిపప్పు కేవలం రూ.67లకే అందజేయడం జరుగుతుందన్నారు. పామాయిల్‌పై ఉన కస్టం డ్యూటిని కేంద్రం 7నుంచి 27శాతానికి పెంచిన నేపధ్యంలో రూ.92ల ఉన్న దాని ధర దాదాపు రూ.130లకు పెరిగిందన్నారు.అయితే తమ కమిటీ చొరవతో దాని ధర రూ.110లకు తగ్గించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,300అవుట్ లెట్స్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన వారందరికీ 2029వరకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసేవిధంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.అయితే రాష్ట్రంలో నున్న తెల్లకార్డుల్లో 60శాతం కార్డులకు మాత్రమే ఈ పథకం వర్తింపు అవుతుందని,మిగిలిన 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ మరియు కార్యదర్శి వీరపాండ్యన్,రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



శుక్రవారం రాయ్‌పూర్‌లో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న చత్తీస్‌గఢ్ గవర్నర్, ముఖ్యమంత్రి విష్ణుదేవ్

# శాంతి బాటే మన మాట

>> ఈసమస్యకు పరిష్కారందిశగా భారత్ చొరవ చూపించాలని ఒలాఫ్ సూచించడంతో ప్రధానిమోడీ స్పందించి యుద్ధాలవల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదని అన్నారు. 20వ శతాబ్దంలో ఏర్పాటయిన గ్లోబల్ ఫోరమ్‌లు 21వ శతాబ్దపు సవాళ్లను పరిష్కరించడానికి సరిపోవని మోడీ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో షోల్జ్‌కూడా ఏకీభవించారు. అంతకుముందు సదస్సును ప్రారంభించిన మోడీ ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు పెరిగినాభారత్ జర్మనీ లమధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని అన్నారు.

ఈ రెండు దేశాలమధ్య భాగస్వా మ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాలపరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన ఫోకస్ ఆన్ ఇండియాను ప్రధానిమోడీ స్వాగతించారు.ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతంచేసేందుకు ఉభయపక్షాలకృషి జరుగుతున్నదన్నారు.

# సరస్వతి పవర్ భూములుపై తక్షణం నివేదికలు ఇవ్వండి

## అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా దాచేపల్లి,మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీభూములు, వాటి విస్తీర్ణం ఎంత ఉందో తక్షణం నివేదికను ఇవ్వాలని ఏపీ అటవీ పర్యావరణ మంత్రిశాఖను చూస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల కోరారు.ఈ సంస్థకు 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే కథనాలు వెలుగు చూసిన క్రమంలో ఉప ముఖ్యమంక్రతి పవన్ కళాణ్ అత్యావసరంగా అధిరార యంత్రాంగంతో చర్చించారు. ఆ సంస్థ చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు,జలవనరులు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు, అటవీ భూములు ఏ మేరకు న్నాయో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు అధికారులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.వాగులు,వంకలు, కొండలు ఉన్నందున ఆ సంస్థకు పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారో తెలియజేయాలని పీసీబీని ఆదేశించారు. ఈ అంశంపై అటవీ,రెవెన్యూ, పీసీబీ ఉన్నతాధికారులతో త్వరలో ఉపముఖ్యమంత్రి సమీక్షించనున్నట్లు సమాచార, అటవీ భూములు విషయంలో ఎంతటి వారున్నా సహించేది లేన్నారు.రెంజ్ పారెస్ట్‌ల్లో అక్రమాలపై వివరాలను సేకరించి నివేదికను ఇవ్వాలని కోరారు.ప్రజలు, ప్రభుత్వ ఆస్తులు కాపాడటానికి రాజకీయాల్లో వచ్చాను.కబ్జాదారులు ఎవ్వరైనా సహించేది లేదన్నారు.

# ప్రగతికి బాటలు వేసే కొత్త రైలు మార్గం: డి.సిఎం పవన్

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు



**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో రైల్వే లైను నిర్మాణానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం శుభపరిణామమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ఆ మేరకు డీసీఎం కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. రూ.2245 కోట్ల నిర్మాణ వ్యయంతో 57 కిమీ మేర ఎర్రుపాలెం -అమరావతి-నంబూరు మధ్య రైల్వే లైన్ నిర్మించడం వల్ల రాజధాని అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. రాష్ట్ర పురోభివృద్ధికి దోహదం చేసే రైల్వే ప్రాజెక్ట్ మంజూరు చేసిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక్ కృతజ్ఞతలు తెలిపారు.రాజధానికి వచ్చే ప్రజలకు అధికారులు, ఉద్యోగులకే కాదు అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమలింగేశ్వర స్వామి ఆలయం, ధ్యానబుద్ధప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారికి ఈ రైల్వే లైన్ అనువుగా ఉంటుంది. వాణిజ్యపరంగా , వ్యాపారపరంగా కూడా ఈ రైలు మార్గం కచ్చితంగా రాష్ట్రాభివృద్ధికి క్రియాశీలకంగా మారబోతోంది. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినడా పోర్టులకు కొత్త రైలు మార్గం అనుసం ధామయ్యేలా ఉంటుంది కాబట్టి ఈ రైలు మార్గం వెంబడి పారిశ్రామిక పురోగతి జరుగుతుంది. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. పర్యా వరణహితంగా 6 కోట్ల కేజీల కర్బన ఉద్గారాలు తగ్గించే విధంగా నిర్మతమవుతోంది. ఇన్ని కోట్ల కేజీల కర్బన ఉద్గారాల తగ్గించడం అంటే 25 లక్షల చెట్టు పెంచినట్లే. ఈ రైల్వే ప్రాజెక్ట్ ద్వారా 19లక్షల పని దినాలు కల్పించే అవకాశం లభిం చడం గొప్ప విషయం. కొండవల్లి రిజర్వ్ ఫారెస్ట్ కి ఎలాంటి విఘాతం లేకుండా అధునా తన పరిజ్ఞానంతో రైల్వే లైన్‌నిర్మాణం కాబోతుంది. అమరావతి రైల్వే లైన్ కచ్చితంగా మోడల్ రైలు మార్గంగా నిలుస్తుంది. బహు ముఖ ప్రయోజనం కలిగిన నూతన రైలు మార్గాన్ని సాధించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి అభినందనలు తెలియ జేస్తున్నాను.

# పల్నాడు జిల్లాలో అతిసారపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడిన సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా దాచేపల్లి లో అతిసారతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారనే సమాచారం పై కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి. ప్రస్తుతం దాచేపల్లిలో పరిస్థితి ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలను వివరించిన కలెక్టర్. ఆ ప్రాంతంలో సాధారణ స్థితి వచ్చేంత వరకు నిత్యం పర్యవేక్షించాలని సూచించిన సీఎం బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసారు.

# ఇసుక సీనరేజ్ రద్దు ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉచిత ఇసుక పాలసీ-2024లో సీనరేజ్ చార్జీని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా జీవోను విడుదల చేసారు. ఉచిత ఇసుకల పాలసీపై ఈ నెల 21న జరిగిన సమీక్షా సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది..జీవోలో ఇకపై ఎటువంటి రుసుం చెల్లించకుండానే నిర్మాణ అవసరాలకు ఇసుకనుతీసుకుని వెళ్ళేలా ఆదేశాల్లో పేర్కొంది, నిర్మాణరంగం వల్ల ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు చేపట్టినట్లు జీవోలో పేర్కొంది. దీనిలో భాగంగా సీనరేజ్ ఫీజు, మెరిట్ ఆన్ శాండ్,డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగు తుందని ప్రభుత్వం తెలిపింది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను విచారించేలా విజిలెన్స్ సైతం పటిష్టం చేయాలని నిర్ణయించింది. ఇసుక లభ్యతను పెంచే విధంగా పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు స్వయంగా ఇసుక తవ్వకం తరలింపు,ఇసుక లభ్యంగాని జిల్లాల్లో స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. విజిలెన్స్ మానిటరిం గ్‌పై విధి, విధానాలను మార్పు చేసింది. ఇసుక అక్రమంగా తరలిపోకుండా జీపీఎస్ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

# రూ.284కోట్లతో ప్రాజెక్టుల అత్యవసర పనులు

>> ఈ ఏడాదికి అవసరమైన రూ.983 కోట్లు ఇచ్చేందుకు సీఎం సుముఖత వ్యక్తంచేసినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. పంట కాలువలు, డ్రైనేజీలు ,రిజర్వా యర్ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ మేనేజ్‌మెంట్ పద్దతిలో తీసుకోవాలని సీఎం సూచించారన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన నిర్వహణ లోపాల కారణంగా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 467 లిఫ్ట స్కీంలు మూలన పడ్డాయనీ దీంతో 2.90 లక్షల ఎకరాల సాగు తగ్గిందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల ప్రత్యేకచీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్ ఈఎన్‌సీ ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

>> తెలిపింది.సార్వత్రిక ఎన్నికల సమయంలో నంద్యాల వైకాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వచ్చారు,ఈ క్రమంలో వైకాంగ్రెస్ పార్టీ క్యాడర్ పట్టణ శివారుల నుంచి భారీ వాహనాలు,మోటారు సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించాయి.ఆయన పర్యటనకు అధికారిక అనుమతులు లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేసారు.ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.దీంతో అల్లు అర్జున్,శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి లపై ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారంటూ నంద్యాల టూటౌన్ పోలీసులు కేసునమోదు చేసారు.

# హోటళ్లకు బాంబు బెదరింపులు

>> పలు రకాల వ్యాపారాల కోసం విమానాల్లో, రోడ్డుమార్గాల్లో, రైళ్ళలో చేరుకుంటుంటారు. ఇలా వచ్చిన యాత్రికులు తమతమ టూర్ షెడ్యూల్‌లో బిజీగా ఉంటారు. తిరుపతినగరంలో పర్యాటకశాఖ అతిధిగృహాలు, హోటళ్ళతోబాటు టిటిడి వసతిసముదాయాలు, విశ్రాంతి గృహాలు, స్టార్‌హోటళ్ళు, ప్రైవేటు హోటళ్ళు దాదాపు పదివేలకుపైగా ఉంటాయి. అధికశాతంమంది యాత్రికులు ప్రైవేటు హోటళ్ళు, స్టార్ హోటళ్లలో గదులు తీసుకుని ఒకటిరెండురోజులుతో బాటు ఏకంగా వారం రోజులు కూడా తమ వ్యాపారలావాదేవీలపై బసచేస్తుంటారు. ఇలా వచ్చిన ప్రతి యాత్రికుడి నుండి వారివారి ఆధార్‌కార్డు, ఫోన్‌నంబర్ హోటళ్ల నిర్వాహకులు తీసుకుని గదులును అద్దెకు ఇస్తారు. ముఖ్యంగా దేశంలోని పలు రాష్ట్రాల నుండి తిరుమల యాత్రలో భాగంగా తిరుపతిలో బసచేస్తుంటారు. గత మూడునాలుగు దశాబ్ధాలులో ఎప్పుడూ లేనంతగా తిరుపతిలోని ఏకంగా నాలుగైదు హోటళ్ళకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం ఇప్పుడు దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసింది. తమిళనాడులో ఓ కేసులో ఉగ్రవాది జాఫర్ సాధిక్‌కు జైలుశిక్షపడింది. ఈ నేపథ్యంలో సిఎం కుటుంబంతోబాటు రాష్ట్రంలోని పాఠశాలలకు బాంబు బెదిరింపులు, సమీపంలోని తిరుపతిలో హోటళ్ళను కూడా బాంబులతో పేల్చేస్తామంటూ మెయిల్స్ ద్వారా హెచ్చరికలు వచ్చాయి. హోటళ్ల యజమానులు సమాచారం ఇవ్వడంతో రాత్రికిరాత్రే తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, సిఐలు రామ్‌కిశోర్, శ్రీనివాసులు తమతమ సిబ్బందితోబాటు బాంబుడిస్పోజల్ టీమ్‌లతో ఐదు హోటళ్ళను నిశితంగా తనిఖీ చేశారు. ఎక్కడా కూడా బాంబులు లేవని తేల్చారు. తిరుపతిలో భద్రత విబాగం మరింత అప్రమత్తమైంది. మరోవైపు తిరుపతి రేణిగుంట విమానాశ్రయం లోని స్టార్‌ఎయిర్‌లైన్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. భద్రత విభాగం అప్రమత్తమైంది. ఈ బెదిరింపులపై తిరుపతి అలిపిరి, ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఈ మెయిల్స్‌వచ్చిన ప్రాంతాన్ని కనుగొనే పనిలో తిరుపతి పోలీసులు నిమగ్నమయ్యారు. తిరుపతి ఆధ్యాత్మికనగరం సురక్షితంగా ఉన్నా, నిరంతరం పోలీసులు అప్రమత్తంగానే ఉంటున్నా మరింతగా వారి పనితీరుకు పదునుపెట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 26-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
దశమి తె.5.24
ఆశ్లేష ఉ.9.45
వర్జ్యం : రా.11.04-12.51
దు.ఉ.6.11-7.45
శుభసమయం:ఉ.7.50-8.30
(2) సా.6.00-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**వృషభం :** ఉద్యోగాలలో నూతన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మిథునం:** ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండటం మంచిది.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కన్య :** జీవిత భాగస్వామి నుండి ఆస్తి, వస్తులాభాలు పొందుతారు. అతిథుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. ప్రయాణాలు.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. షేర్లు, భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మీనం :** అనుకోని అవకాశాలు పొందుతారు. సంతానం నాకు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొలి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 25/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 803242
2nd Prize Rs.7000/- 99930
3rd Prize Rs.3500/-
00589 00736 08501 38622 44476
45313 66000 79908 89625 97594
4th Prize Rs.200/-
0203 0562 1405 1553 5720
5906 6282 6593 7488 9566
5th Prize Rs.100/-
0200 0274 0804 1318 1403
1611 1715 3177 3315 4617
6th Prize Rs.50/-
0015 1030 2413 4645 6264 7663
0017 1038 2476 4904 6283 7675
0019 1224 2653 5005 6286 7934
0121 1271 2663 5087 6290 8086
0169 1313 3016 5114 6528 8172
0174 1599 3349 5162 6657 8187
0192 1697 3500 5186 6734 8922
0246 1704 3621 5393 6771 8963
0389 1861 3762 5585 6974 9056
0496 1935 3782 5622 6981 9153
0579 1956 3898 5757 7248 9194
0620 2034 3959 5943 7258 9467
0874 2242 4215 6045 7274 9629
0907 2271 4216 6061 7325 9893
0926 2335 4229 6081 7406 9976
0999 2359 4452 6103 7556
1028 2402 4638 6123 7575

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 462192
2nd Prize Rs.7000/- 37744
3rd Prize Rs.3500/-
04451 21460 34377 36403 38240
59687 64633 78139 85086 95207
4th Prize Rs.200/-
0495 1213 2009 2297 5423
6085 6352 7317 9430 9773
5th Prize Rs.100/-
0448 1295 2038 2049 3047
3453 4250 5972 8165 8465
6th Prize Rs.50/-
0089 1514 3188 4663 6982 8592
0286 1606 3300 5231 7000 8825
0328 1786 3389 5389 7174 8831
0364 1987 3412 5445 7238 9022
0461 2025 3445 5496 7303 9161
0559 2065 3446 5615 7617 9206
0720 2136 3552 5871 7640 9270
0883 2211 3616 6041 7644 9435
0892 2309 3718 6087 7891 9476
0903 2471 3852 6100 8085 9500
0952 2477 3930 6112 8189 9528
1035 2587 3958 6383 8242 9717
1097 2802 3970 6589 8269 9877
1107 2814 3975 6635 8273 9879
1207 2896 4104 6640 8441 9949
1271 3085 4338 6862 8457
1322 3092 4401 6869 8535

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 782412
2nd Prize Rs.7000/- 75898
3rd Prize Rs.3500/-
26517 28827 30370 33162 36923
55929 66387 88119 93359 96803
4th Prize Rs.200/-
0377 2857 5049 5289 6064
6188 7192 8132 8813 9273
5th Prize Rs.100/-
0576 1756 2551 2669 3257
3700 6628 6783 6996 8779
6th Prize Rs.50/-
0025 2037 4450 5708 7163 8789
0389 2223 4526 5803 7357 8887
0501 2286 4701 5822 7396 9176
0757 2290 4747 5972 7486 9211
0933 2312 4763 6039 7679 9289
1020 2347 4818 6158 7718 9328
1077 2996 4822 6220 7863 9456
1119 3154 4862 6308 7872 9488
1181 3248 4985 6454 7881 9589
1199 3269 5175 6630 8271 9601
1492 3388 5288 6804 8371 9799
1533 3463 5330 6823 8504 9823
1716 3509 5401 6838 8524 9863
1891 3684 5446 6909 8650 9880
2003 4121 5449 6958 8711 9978
2007 4164 5531 7013 8723
2036 4360 5635 7117 8771

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 065664
2nd Prize Rs.7000/- 65711
3rd Prize Rs.3500/-
07446 35032 43019 49057 52817
59477 69424 73728 96234 97562
4th Prize Rs.200/-
1266 2807 2841 2960 3293
3776 4784 5794 7836 8800
5th Prize Rs.100/-
0139 0273 1120 1858 2742
5296 5387 6238 6857 8417
6th Prize Rs.50/-
0154 1697 3160 5221 6212 7841
0187 1810 3421 5230 6248 7950
0195 1871 3589 5336 6284 8021
0482 1894 3612 5378 6423 8149
0671 1982 3613 5407 6425 8229
0784 2018 3766 5437 6547 8282
0813 2153 3849 5470 6566 8309
0882 2172 3881 5577 6646 8473
0906 2255 3989 5725 6657 8506
1099 2493 4355 5742 6763 9117
1443 2834 4370 5752 6955 9146
1547 2903 4442 5789 7052 9331
1554 2968 4553 5815 7140 9363
1589 3015 4793 5858 7263 9488
1598 3067 4834 5872 7337 9634
1604 3099 5059 5975 7345
1669 3132 5117 6092 7807

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 637503
2nd Prize Rs.7000/- 69128
3rd Prize Rs.3500/-
02851 35594 43505 44858 68223
68261 68902 74900 87081 93263
4th Prize Rs.200/-
0467 0879 1171 1340 2874
4409 4756 8088 9517 9997
5th Prize Rs.100/-
0586 2164 2277 2926 4661
5149 5184 6820 8233 9809
6th Prize Rs.50/-
0091 1309 2563 4672 6133 8339
0172 1324 2720 4715 6428 8408
0174 1406 2846 4803 6589 8500
0236 1420 3074 4994 6689 8559
0253 1489 3128 5013 6693 8700
0402 1544 3236 5304 6786 8799
0500 1620 3532 5357 6833 8872
0565 1692 3595 5385 7062 8890
0595 1719 3647 5395 7134 8994
0621 1726 3712 5457 7208 9054
0626 2031 3764 5602 7256 9333
0782 2074 3793 5680 7348 9375
0836 2191 4078 5860 7617 9421
1042 2230 4210 5930 7750 9660
1061 2250 4585 5958 8201 9983
1127 2269 4654 5969 8245
1175 2384 4665 6036 8266

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 427324
2nd Prize Rs.7000/- 11182
3rd Prize Rs.3500/-
03781 17939 31966 38371 46729
48685 53617 56982 62112 96758
4th Prize Rs.200/-
2268 3768 5148 6624 7183
7706 7839 8189 9123 9280
5th Prize Rs.100/-
0434 1136 4274 4647 5048
6866 7278 7712 9309 9996
6th Prize Rs.50/-
0030 1256 2368 4664 6627 7692
0039 1291 2647 4832 6630 7809
0118 1363 2666 5009 6646 8259
0157 1472 2769 5304 6736 8438
0332 1519 2920 5331 6782 8461
0461 1673 3053 5369 6804 8580
0474 1694 3056 5379 6838 8601
0528 1711 3440 5416 6980 8620
0690 1835 3498 5442 7190 8627
0700 1860 3550 5495 7193 8659
0750 1883 3705 5607 7246 8811
0777 2027 3773 5866 7309 9033
0966 2044 3784 6067 7336 9162
1082 2159 3992 6275 7438 9244
1164 2242 4275 6342 7530 9978
1187 2244 4322 6363 7533
1209 2267 4580 6430 7545

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 292718
2nd Prize Rs.7000/- 40789
3rd Prize Rs.3500/-
39892 51124 65296 66109 69492
87406 89720 91175 98039 98558
4th Prize Rs.200/-
0483 0957 1720 3170 4454
4547 4833 5671 6690 8947
5th Prize Rs.100/-
0215 2149 3017 3262 4088
4354 6490 6750 8082 8694
6th Prize Rs.50/-
0243 1600 3160 5401 6942 8306
0266 1624 3237 5558 7066 8425
0327 1790 3286 5667 7119 8479
0506 1803 3922 5762 7175 8499
0545 1933 3968 5851 7231 8647
0663 1941 3981 5903 7235 8773
0795 2069 4068 6087 7487 8811
0823 2320 4260 6148 7548 8846
0839 2379 4438 6196 7844 8887
0861 2397 4487 6257 7858 9254
0871 2481 4518 6409 7877 9287
1031 2792 4759 6596 7904 9504
1048 2809 4798 6598 7907 9662
1225 2821 5074 6691 8147 9699
1228 3045 5205 6782 8190 9900
1332 3059 5341 6808 8215
1447 3069 5377 6860 8220

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 863964
2nd Prize Rs.7000/- 65706
3rd Prize Rs.3500/-
04850 07001 11182 26797 30491
32170 71735 88643 92600 96168
4th Prize Rs.200/-
1095 1677 3989 4194 6261
6301 6322 7389 8392 8668
5th Prize Rs.100/-
0250 1172 1619 2102 2427
4720 6506 8102 8215 8571
6th Prize Rs.50/-
0150 1574 3218 4683 7186 8641
0228 1658 3275 4735 7192 8710
0284 1959 3326 4756 7262 8741
0336 2118 3412 5009 7382 8913
0379 2154 3522 5086 7607 8931
0462 2329 3702 5313 8023 8933
0489 2350 3719 5354 8028 9013
0534 2357 3789 5362 8096 9024
0684 2390 3846 5458 8145 9037
0859 2463 3916 5780 8165 9133
0915 2524 4138 6222 8251 9363
1072 2610 4231 6330 8256 9393
1105 2679 4297 6625 8272 9537
1184 2748 4350 6674 8418 9620
1194 2929 4485 6927 8498 9716
1195 3079 4626 6993 8532
1265 3193 4662 7128 8542

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 831292
2nd Prize Rs.7000/- 42964
3rd Prize Rs.3500/-
18242 29273 29822 31537 53716
64778 75693 86612 97182 97740
4th Prize Rs.200/-
2794 3920 5329 6118 6150
6755 7845 7862 7985 8900
5th Prize Rs.100/-
0053 0237 1186 1629 2141
4795 8313 9596 9617 9717
6th Prize Rs.50/-
0222 1960 3299 5517 6653 8110
0273 1966 3794 5541 6672 8273
0360 2028 3856 5657 6759 8301
0386 2062 3880 5835 6767 8372
0541 2206 4048 6040 6814 8769
0654 2268 4081 6065 7023 8830
0886 2273 4251 6215 7174 9016
1071 2434 4466 6273 7186 9184
1152 2551 4509 6287 7249 9332
1357 2815 4629 6298 7254 9511
1402 2889 4694 6365 7322 9546
1502 3011 4951 6371 7450 9606
1694 3067 4993 6377 7595 9669
1720 3077 5013 6419 7674 9871
1725 3088 5210 6527 7864 9879
1754 3113 5361 6557 7887
1808 3159 5488 6606 7995

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 379867
2nd Prize Rs.7000/- 07541
3rd Prize Rs.3500/-
00456 18390 18595 25487 38267
55593 58166 58620 59647 67122
4th Prize Rs.200/-
3595 4417 5861 6085 6457
6512 7002 7038 8915 9096
5th Prize Rs.100/-
1783 2861 3166 4478 5172
5408 5688 5893 6053 8737
6th Prize Rs.50/-
0123 1851 3122 4200 6340 8215
0132 1852 3154 4220 6357 8245
0381 1860 3165 4357 6385 8329
0400 1963 3219 4468 6422 8402
0446 2015 3230 4541 6510 8439
0730 2035 3271 4972 6589 8495
0768 2051 3329 4992 6606 8632
1081 2248 3343 5068 6632 8715
1091 2286 3369 5299 6842 8932
1170 2301 3381 5330 7112 9184
1175 2388 3418 5546 7252 9304
1352 2408 3627 5634 7324 9388
1389 2418 3727 5638 7691 9687
1491 2525 3895 5891 7725 9763
1570 2703 3954 5987 7730 9802
1676 2784 4106 6154 7872
1826 3040 4163 6156 8181

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 536647
2nd Prize Rs.7000/- 36245
3rd Prize Rs.3500/-
00348 06473 10579 19356 43583
62522 64191 74826 75803 94023
4th Prize Rs.200/-
0122 0384 1930 3722 6447
7563 8468 8654 9889 9940
5th Prize Rs.100/-
0455 1775 1855 2535 2589
4073 4800 5487 6795 9550
6th Prize Rs.50/-
0141 1945 3557 5331 6777 8610
0239 1964 3699 5383 6905 8623
0368 1981 3766 5509 7002 8980
0624 2092 4112 5701 7044 9017
0652 2146 4122 5760 7162 9103
0655 2203 4144 5854 7330 9270
0711 2331 4189 6059 7384 9271
0779 2412 4213 6077 7530 9382
0857 2693 4238 6179 7562 9436
0858 2736 4418 6218 7709 9494
1040 2738 4470 6244 8070 9625
1208 3023 4581 6257 8135 9705
1582 3181 4685 6285 8191 9749
1687 3272 4793 6311 8204 9803
1698 3371 5152 6321 8227 9923
1752 3466 5261 6610 8383
1889 3511 5323 6752 8460

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 241988
2nd Prize Rs.7000/- 96895
3rd Prize Rs.3500/-
17275 17977 28399 28910 39524
52678 63587 74330 85542 96135
4th Prize Rs.200/-
0592 0615 1636 2249 2905
3685 5648 6677 9268 9542
5th Prize Rs.100/-
1112 1552 3178 3298 3461
4442 7571 7905 8967 9880
6th Prize Rs.50/-
0007 1945 3469 5278 6610 8851
0237 2023 3676 5324 6612 8901
0416 2054 3883 5404 6702 8970
0446 2163 4252 5449 6751 9039
0570 2296 4260 5602 6887 9150
0582 2328 4349 5634 6891 9301
0710 2359 4382 5675 6939 9339
0738 2381 4460 5686 6979 9355
0768 2430 4487 5839 7389 9423
0775 2515 4507 6035 7545 9647
0951 2648 4522 6065 7589 9741
1142 2719 4542 6109 7754 9793
1187 2732 4584 6143 7777 9947
1526 3040 4662 6151 8172 9970
1564 3091 4937 6274 8352 9998
1751 3294 5022 6520 8577
1783 3363 5209 6562 8774



## వైఎస్సార్సీ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మాజీ సీఎం జగన్‌పై ఆయన సోదరి ఏపీపీసీసీ అధ్యక్షురాలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖరాశారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులోనాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. రాజశేఖర్‌రెడ్డి కి లోకం అంతా ఒకెత్తయితే తన బిడ్డ షర్మిల ఒకెత్తే అని రాశారు. నాన్నకునేనంటే ప్రాణం, నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. నా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం. వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్‌రెడ్డిసొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమే . అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి భారతి సిమెంట్స్ , సాక్షి మీడియా క్లాసిక్ రియాలిటీ యలహంక ప్రాపర్టీ ఇలాంటివి ఏమైనా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్ అన్నారు.

## సిఐడి కోర్టుకు చేరనున్న కాదంబరి కేసు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బాలీవుడ్ నాటి కాదంబరీ జెత్వానీ కేసు సీఐడీ కోర్టుకు బదిలీ కానుంది. ఈ కేసు విచారణ బాధ్యతను సీఐడీకి ప్రభుత్వం అప్పగించింది. ఇటీవల విజయవాడ పోలీసుల నుంచి కేసు రికార్డులను సీఐడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు ప్రస్తుతం ఈ కేసు విచారణ సాగుతున్న విజయవాడలోని నాలుగో ఏసీజేఎం కోర్టులో మెమో దాకలు చేశారు. కాదంబరీ జెత్వాని కేసు తమకు బదిలీ అయిందని అందులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని నాలుగో ఏసీజేఎం కోర్టు న్యాయాధికారి రామ్మోహన్ జిల్లా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతోకేసు దస్త్రాలను నాలుగో ఏసీజేఎం కోర్టు నుంచి సీఐడీ కేసులు విచారించే మూడో ఏసీజేఎం న్యాయస్థానాకి ఈ రోజు అవకాశం ఉంది.

## ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

**అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాఓ పత్తి సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం క్వింటా పత్తి ఎనిమిదిన్నర వేలు ఉండగా ప్రస్తుతం ఆరు, ఆరున్నర వేలకు పడిపోయింది. ప్రభుత్వం రూ.7,250 మద్దతు ధర ప్రకటించినా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారుల మోసాలు పెరుగుతున్నాయి. పత్తి పంట గిట్టుబాటు కాకపోవడంతో ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. విత్తనాలు, పురుగు మందుల కల్తీ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి బదులు కంపెనీలకు ప్రబుత్వాలు అండగా నిలుస్తున్నాయన్నారు. పెరిగిన పెట్టుబడి ఖర్చులు పత్తి రైతులను అప్పుల్లో ముంచాయి. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగుబడి సగానికి పైగా తగ్గింది. అమలు చేయని ప్రభుత్వ మద్దతు ధర ప్రకటన రైతులను దగా చేయడానికేనన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సిఐఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు.

# కార్తీక మాసం దేదీప్యమానం

## దీపాలు వెలిగించుటకు ప్రత్యేక షెడ్డు



కార్తీక మాసం నదీ హారతుల దృశ్యం(ఫైల్ ఫోటో)

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ఆ నెలలో స్వామి అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లతో పాటు మహిళల మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుకొనుటకు మొదటి గోపురం బిక్షాల గాలిగోపురం సమీపంలో ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నారు. కార్తీకమాసం అమావాస్య రోజు జీవనది స్వర్ణముఖి నదిలో 'స్వర్ణమ్మ హారతులు' నిర్వహించుటకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కార్తీక మాసం అంటే శివాలయంలో దీపం వెలిగిస్తే శ్రేష్టం అనే నమ్మకం ముఖ్యంగా మహిళా భక్తుల్లో ఉంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం దక్షిణ కాశి శ్రీకాళహస్తీశ్వరాలయం. మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో ఉండగా ఒకే ఒక లింగం ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాళహస్తిలో ఉంది.కాబట్టి ఇక్కడకు కార్తీక మాసం భక్తులు తండోపతండాలుగా హాజరై తమమొక్కలు తీర్చుకొని శివయ్యను దర్శించుకుంటారు. **ఆకాశదీపంతో ప్రారంభం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి వేద పండితులు, పౌరోహితులు,అర్చకులు కలసి ధార్మిక కార్యక్రమాలను రూపకల్పన చేసారు.ఈ కార్యక్రమాలకు ఆలయ ఇఓ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.నవంబర్ 1 కార్తీకమాసం ప్రారంభం రోజు కేదార గౌరీ వ్రతంతో పాటు సాయంత్రం ఆకాశ దీపం ఆవిష్కరణతో కార్యక్రమాలు శ్రీకారం చుడతారు. నవంబర్ 1 నుంచి30 వరకు కార్యక్రమాలను రూపకల్పన చేసారు.నవంబర్ 4న మొదటి సోమ వారం అంబారి ఉత్సవం నిర్వహిస్తారు.5న నాగుల చవితి,రుద్రపాదాల వద్ద ప్రత్యేక పూజలు ఏర్పాటు.7న స్కందషష్టి,రాత్రి చెంగల్వ రాయస్వామిని నెమలి వాహన సేవ 8న కార్తీక శుక్రవారం ఉదయం అంబారి ఉత్సవం,11న సోమవారం రాత్రి అంబారి ఉత్సవం 15న రాత్రి స్వామి అమ్మవార్ల ఊంజలోసేవ 18న రాత్రి అంబారి ఉత్సవాన్ని నిర్వహించుటకు తీర్మానించారు. 20నుంచి 29 వరకు స్వామి అమ్మవార్లకు లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చన 25న రాత్రి అం బారి ఉత్సవం, 30న అష్టోత్తర కలశాభిషేకం ఉచ్చికాలంలో స్వర్ణముఖినదిలో బిల్వం కుంకుమలు నిజమజ్జనం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 12న బాలదీపం(భరణిదీపం) 13న చొక్కాణి ఉత్సవం నిర్వహించుటకు తీర్మానించారు.

**దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శివాలయంలో దీపాలు వెలిగించటం శ్రేష్టమనే నమ్మకం ఉంది.అయితే కొన్ని సంవత్సరాల క్రితం దీపాలను ఆలయం లోపల వెలిగించే వారు. కొంత కాలం కోటమండపం వద్ద పరిమితం చేసారు.

తరువాత నాలుగు గోపురాల మధ్య వెలిగించుటకు గాను బిక్షాల గాలిగోపురం, రంగుల గోపురం మధ్య ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసి ఇక్కడ అవకాశం కల్పించారు.ఈ మేరకు ఒక వేళ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయాలని ఇఓ ఆజాద్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.ఈ మేరకు ఇంజనీరింగ్ శాఖ ఏర్పాట్లు చేస్తున్నారు.

# పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు: డివిజన్‌ల వారీగా శిక్షణలు

## శ్రీకాళవాస్తి ఇటిసి కేంద్రంలో శిక్షణలు: ప్రిన్సిపల్ నాగపద్మజ





ఇటిసి శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగపద్మజ తదితరులు

**శ్రీకాళవాస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** రాష్ట్రంలోని పంచాయతీల్లో సమగ్రాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించుకొని వచ్చిన నిధులతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి ఎలా చేపట్టాలనే అంశానికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆయా డివిజన్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలను శ్రీకాళహస్తి ఇటిసి కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలు ప్రారంభమయ్యాయి.నాలుగు జిల్లాలకు రెండేసి రోజుల చొప్పున శిక్షణ ఇవ్వటానికి ప్రభుత్వం ఆదేశించింది.ఈ మేరకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈటిసి కేంద్రం ప్రిన్సిపల్ నాగపద్మజ సారధ్యంలో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఈటిసి కేంద్రంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఉన్నత స్థాయి అధికారులకు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుటకు సంబంధించి ఇక్కడ శిక్షణ ఇవ్వబడుతుందని ప్రిన్సిపల్ నాగపద్మజ వివరించారు.మొదట డివిజన్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందని తరువాత క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చి సమగ్ర ప్రణాళికలు రూపకల్పనే చేస్తామన్నారు. వచ్చిన ఆర్థిక వనరులు ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను ఏ ప్రాతిపదికన కేటాయించాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంద న్నారు.గ్రామస్థాయిలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టుటకు సంబంధించి తీసుకో వాల్సిన నిర్ణయాలను ఈ శిక్షణ లో చెప్ప బడుతుందన్నారు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 'గ్రామాల అభివృద్ధికి 'ప్రత్యేక పథకాలు, నిధులు అందిస్తున్నారని వాటిని వినియోగించి గ్రామాల రూపు రేఖలను మార్చాలని, గ్రామాల అభివృద్ధియే దేశాభివృద్ధి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయని ఈ నేపథ్యంలో ఈ శిక్షణలు అని ఆమె వివరించారు. ప్రస్తుతం తొలివిడతలో సత్యసాయి, కర్నూలు, అనంతపురం జిల్లాల ఉన్నతాధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.రెండో దశలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరుజిల్లా ఉన్నత స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో జడ్పి సిఇఓ, డిపిఓ,డిఆర్డిఏ,పిడి, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, జిల్లా స్థాయిలో నలుగురు ఎంపిడిఓలు, నలుగురుడిపిఎల్ఓలు నలుగురు గ్రామ కార్యదర్శులకు పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. రీజినల్ స్థాయి అధికారులు మలి దశలో జిల్లా, మండల, పంచాయతీస్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. కార్యక్రమంలో ఈటిసిప్రిన్సిపల్ నాగపద్మజ, వైస్ ప్రిన్సిపల్ విద్యారమ, ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ రమేష్, కడప సిఈవో ఓబులమ్మ, డిఆర్‌డిఏ ప్రాజెక్ట డైరెక్టర్‌లు సత్యసాయి, నంద్యాలజిల్లాలకు చెందిన సిబ్బందితో పాటు ఈటిసి సిబ్బంది సాయి తదితరులు హాజరయ్యారు.

## క్రీడల మంత్రి రాంప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆర్టీసి నూతన ఇడిఇ



**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి బదిలీలలో భాగంగా బాధ్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ చెంగల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్స్ అప్పల రాజు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని విజయవాడలోని విడిది కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు.రాష్ట్రంలో మంచి బలీయమైన కార్మిక వ్యవస్థ ఆర్టీసీ ఉందని,సంస్థను ఆర్థికంగా పరిపుష్టం చేయాలని ఆదేశించారు. ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా నూతన సర్వీసులు ఏర్పాటు చేయాలన్నారు.బస్సుల సర్వీసు కండీషన్‌పై దృష్టి ఉంచాలన్నారు.వీటితో పాటు మనం ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రయాణీకుల అవసరతను గుర్తించి బస్సు సర్వీసులు పెంచడమే కాకుండా, కొత్త రూట్లుల్లో నడపాలన్నారు.గత ప్రభుత్వ విధానాలు కొన్ని ఆర్టీసీ దెబ్బదీసాయన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో ముందుకు నడపాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే విద్యుత్ ప్రధానాధికారిగా బిఎం మీనా

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోనల్ విద్యుత్ ప్రధాన ఉన్నతాధికారిగా బ్రిజ్‌మోహన్ మీనాను నియమిస్తూ రైల్వే బోర్డ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పిసిఇఇగా పనిచేస్తున్న పిడి మిశ్రా ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్నారు. దీంతో రైల్ల నిర్వహణలో,విద్యుత్ రైలు మార్గాల నిర్మాణంలో,విద్యుదీకరణలో కీలకమైన ప్రధాన పాత్ర పోషించే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ సర్వీసెస్ ఇంజనీర్(సిఇఎస్ఇ)గా పనిచేస్తున్న 1989వ బ్యాచ్ ఐఆర్ఎస్ఇఇ అధికారి బ్రిజ్ మోహన్ మీనాను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా నియమించారు.

# భవిష్యత్తు కాంగ్రెస్‌పార్టీదే

### - నవంబర్ 7న ఛలో విజయవాడ
### - పిసిసి ప్రధానకార్యదర్శి సుధాకర్‌రెడ్డి



**తిరుపతి,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకానుందని, ప్రజలందరూ కాంగ్రెస పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని పిసిసి ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఈద సుధాకర్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. నవంబర్ 7వతేదీ విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పార్టీనాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారన్నారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా నుండి ప్రతి ఒక్కరూ కదలిరావాలన్నారు.శుక్రవారం తిరుపతిలోని యూత్‌హాస్టల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,

కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, నెల్లూరుజిల్లా అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఏఐసిసి బిసి సెల్‌కో ఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షుడు గోపీగౌడ్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి లోకేశ్,

జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు కలందర తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనపై విమర్శలు చేశారు.

## సారా బట్టీలపై దాడులు! - 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మండలంలోని మెట్టు చింతలో సారా బట్టీలపై శుక్రవారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించిన సామాగ్రిని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు_న్నట్లుల ప్రత్తిపాడు ఎక్సైజ్ సిఐ పి.శివప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై పి.వంశీరామ్, మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ఉద్యోగుల బ్యాంకు ఎన్నికలు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఉద్యోగుల బ్యాంకు ఎన్నికలకు ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అవసర మైన చర్యలు తీసుకోవాలని టిటిడి జెఇఒ గౌతమి ఆదేశించారు. ఉద్యోగులు తిరుపతి లోని ఎస్వీ హైస్కూల్, ఎస్‌జిఎస్ హైస్కూల్, ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 28వతేదీ సోమవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని చెప్పారు.

## వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నా :నందమూరి రామకృష్ణ



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంక టేశ్వరస్వామికి మొక్కులు తీర్చు కున్నానని, నా మనసు ఆనందంగా ఉందని సినీనటుడు నందమూరి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి అబిషేకసేవలో పాల్గొన్నారు. ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామి వారి అభిషేకసేవ దర్శనం చేయించారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని కోరుతూ మొక్కుకున్న మొక్కు తీర్చుకోవడం జరిగిందన్నారు.

## తిరుమలలో శారదాపీఠం మఠం భవనాలకు అనుమతులు రద్దు

### - నిర్మాణాలను కూల్చేసేందుకు టిటిడి చర్యలు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన తిరుమలపుణ్య క్షేత్రంలో తిరుమల తిరుపతిదేవస్థానంకు సంబంధించిన భూములు,స్థలాలు మాత్రమే ఉన్నాయి. ఈ స్థలాల్లో కొందరు ప్రజాప్రతినిధులు, అధికారంలో ఉండే ప్రభుత్వాలు తమతమ పబ్బంగడుపు కునేందుకు స్వామీజీలకు గౌరవం, భక్తిపేరుతో మఠాలు నిర్మించేందుకు అనుమతిలిచ్చారు. ఇలా తిరుమలలో గోగర్భమ్‌డ్యామ్ పరిసరాల్లో పలు రకాల మఠాలు తమతమ భవనాలను నిర్మించుకుని వ్యాపారాలు సాగిస్తున్నాయి. గత ఐదేళ్ళలో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పెద్దలు, అప్పటి టిటిడి పాలకమండళ్ళు ఏకంగా విశాఖశారదాపీఠంకు చెందిన మఠానికి అదనంగా స్థలాలు కేటాయించింది. అంతేగాక బహుళఅంస్థుల భవనాలను నిర్మించుకునేందుకు కూడా టిటిడి అంగీకరించింది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో టిటిడి గత పాలకమండలి తీసుకున్న తప్పిదాల నిర్ణయాలను, మఠంకు స్థలం కేటాయింపులను తప్పుపట్టింది. ఈ భవనాలను నిర్మించిన స్థలాలను తిరిగి టిటిడి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఈ శారదామఠంకు కేటాయించిన స్థలాల ఉత్తర్వులు రద్దుచేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, అనుచరులు రాజారెడ్డి, హరి,మనోజ్,కిశోర్ తదితరులు మఠం వద్దకు చేరుకుని దేవుని స్థలాన్ని దారాదత్తం చేయడాన్ని నిరసించారు. దీంతో టిటిడి అధికారులు కూడా కదిలారు. ఏకంగా ఆ భవనాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు. మరీ తిరుమలలో ఉద్రిక్తతత పరిస్థితులు నెలకొన్నాయి. పూర్తిస్థాయిలో పోలీసు, టిటిడి రెవెన్యూ,విజిలెన్స్ అధికారుల భద్రత నడుమ ఈ భవనాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు.


## కాలినడకన వచ్చే వృద్ధులు, గుండెవ్యాధి భక్తులకు అత్యవసర వైద్యసేవలు

**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా వేంకటరమణా.... ఆపద మొక్కులవాడా అనాధరక్షకా గోవిందా... గోవింద అంటూ మొక్కుబడుల్లో భాగంగా నిత్యం తిరుమలకు కాలినడకన భక్తులు వస్తున్నారు. వీరిలో 60ఏళ్ళు పైబడిన వృద్ధులతోబాటు చిన్నపిల్లలు, యువకులు, మహిళలు ఉంటున్నారు. అంతేగాక ఊబకాయంతో బాధపడేవారు, గుండె వ్యాధులకు సంబంధించిన అనారోగ్యంతో ఉన్న వాళ్ళు కాలినడక మార్గాల్లో వస్తున్నారు. ఇలా వస్తున్న వారిలో కొంతమంది మెట్టమార్గాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిపై టిటిడి అధికారులు కూడా ఒకింత మానవతా దృక్పథంతో ఆలోచన చేశారు. ఇలాంటి వారికోసం ప్రత్యేకంగా అలిపిరి కాలిబాట మార్గంలోని 1,500 మెట్లు గాలిగోపురం, భాష్యకార్లసన్నిధి వద్ద వైద్యశాలలు ఏర్పాటు చేసి, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఇక్కడ అత్యవసర సమయంలో వైద్యసేవలు పొందవచ్చు. తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రి, ఇతర వైద్యశాలల్లో 24 గంటలూ అందుబాటులో వైద్యసదుపాయం ఉంటుంది. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కుని టిటిడికూడా కొన్ని సూచనలు చేసింది.

60ఏళ్ళు దాటిన వృద్ధులు, మధుమేహం, అధికరక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ళ వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిదికాదు. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్ళు తిరుమలకు నడకదారిన రావడం మంచిదికాదు.

కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్న విషయం కావున భక్తులు తదనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు:టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందా గోవింద అంటూ తిరుమలకు వచ్చిన భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా సామాన్యభక్తులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకకుండా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు ఆదేశించారు. తిరుమలలోని ఔటర్‌రింగురోడ్డులో భక్తుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న నూతన క్యూలైన్లు, మరుగుదొడ్లు,ఫుడ్‌కోర్టులను ఇద్దరూ తనిఖీ చేశారు. అలాగే కౌస్తుభం, సప్తగిరి, ఎస్ఎంసి, షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద హోటళ్ళను తనిఖీ చేశారు. శుభ్రత పాటించాలని, ధరల బోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అనంతర శిలాతోరణం వద్దకు వెళ్ళి యాత్రికులు సందర్శనకు అనువైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ఈతనిఖీల్లో టిటిడి సిఇ సత్యనారాయణ, ఇఇలు వేణుగోపాల్, సుబ్రమణ్యం, డిప్యూటీ ఇఒ హెల్త్ ఆశాజ్యోతి, విఎస్ఒ సురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి ఉన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.26/VMC/CDB/2024-25, Dt.25-10-2024
RCC Drain, Compound wall, Lighting and C.C Cameras, white Kerosene, BTI Powder, Engaging of tractors with truck, VAN (Total 18 works)-Est. Amount.374.74 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

వార్త

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు, అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కి

# ప్రాణాలు తీస్తున్న చదువులు!

పవిత్రమైన విద్య వ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితులు వికటించి భావి భారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులజీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇవి రానురాను పెరిగిపోతుండడం అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్నది.విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువుచాలిస్తున్న భావిభారత పౌరులను చూసి భారతావని నివ్వెరపోతున్నది. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా వాడిపోతున్నాయి. కని, పెంచిన వారి ఆశలను చిధిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నోకారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్నిసందర్భాల్లో ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యం పాలై తనువు చాలిస్తుంటే మరికొందరు తల్లిదండ్రులు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. దేశవ్యాప్తంగా విద్యార్థుల బలవంతపు మరణాలు పెరిగిపోతుండడం పట్ల మన ప్రధాని నరేంద్రమోడీ ఆవేదన వ్యక్తం చేయడమే కాదు, ఒత్తిడిని తట్టుకునేందుకు ఏకంగా 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్నేరాశారు.మార్కులకన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై దృష్టిసారించాలని ఆ పుస్తకంలో విశ్లేషించారు. ఈ ఆత్మహత్యల్లో తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, వెస్ట్ బెంగాల్, తదితర రాష్ట్రాలు ముందున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా శిక్షణాసంస్థల కేంద్రంగా పేరుగాంచిన రాజస్థాన్‌లోని 'కోటా'లో యేటా దాదాపు లక్షాతొంభైవేల మందికిపైగా విద్యార్థులు చేరుతున్నారు. అక్కడ ప్రతియేడాది పదులసంఖ్యలో బలవన్మరణాలు జరుగుతున్నాయి. ఈయేడాది ఇప్పటికే దాదాపు ఇరవై మందివరకు మెరికల్లాంటి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గత యేడేళ్లలో దాదాపు పన్నెండువేల మందికిపైగా విద్యార్థులు దేశవ్యాప్తంగా మరణాలకు పాల్పడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. పోని పది,ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసై ర్యాంకులు సంపాదించి ప్రతిష్టాకరమైన ఐఐటిల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా ఆ తర్వాత అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. దేశంలో 2018 నుంచి 2023 వరకు ఐఐటిల్లో చదువుతున్న మెరికల్లాంటి ముప్పైమూడుమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ బలవంతపు చావులకు కారణాలెన్నో ఉన్నాయి. కారకులు ఎందరో ఉన్నారు. ప్రాచీనభారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలు అవలంబించేవారు. నలంద, తక్షశిల, తదితర విశ్వవిద్యాలయాల్లో పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి విద్యార్థులు వచ్చేవారు. అప్పట్లో తరగతిగదుల్లో తక్కువగా బోధించేవారు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం పరిస్థితులు మారిపోయాయి. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికితోడు పిల్లల చదువులకై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి, ఆతృత అంతకంతకు పెరిగివారిని చదివించుకోవడం ఒక్కటే వారి జీవితలక్ష్యంగా మారింది. పిల్లల చదువుల కోసం కడుపుచేత పట్టుకొని పట్టణాలకు, నగరాలకు వలస వచ్చి చిన్నచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. మరొకపక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నతవిద్యను అభ్యసిస్తేనే పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో సౌకర్యవంతమైన జీవనోపాధి లభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు కూడా అలాంటి సుస్థిర జీవన సుఖాన్ని అందించాలనే ఆరాటంలో పడుతున్న వ్యయప్రయాసలు అన్నీఇన్నీ కావు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఇంటర్ విద్య ఐదు లక్షల నుండి పది లక్షల వరకు చేరుకున్నది. ఈయేడాది మరింత పెరిగిందని చెప్తున్నారు. ఫీజులపై నియంత్రణ చేస్తున్నట్లు అధికారగణం ప్రకటిస్తున్నదే తప్ప ఆచరణకు వచ్చేసరికి కాగితాల వరకే పరిమితమవుతున్నది. అటు తల్లిదండ్రులపై ఫీజులభారం ఇటు పిల్లలపై చదువుల ఒత్తిడి ఊహించని రీతిలో పెరుగుతుందని చెప్పొచ్చు. ఆట పాటలు లేవు. మరో ధ్యాస, వ్యాపకానికి అవకాశం లేకుండా చదువు ఒక్కటే ఏకైక లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడిపెంచి చదివిస్తున్నారు. మానసిక ఒత్తిడితోపాటు అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక చదివే చదువులు అర్థంకాక, తమలోతాము నలిగి నలిగి విపరీతమైన టెన్షన్‌కు గురై మరో మార్గం కానరాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్నిసందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలురాసి చనువు చాలిస్తున్నారు. ప్రధానంగా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్తు కోసం ఫీజుల రూపంలో చెల్లించడంతోపాటు వారు తీసుకుంటున్న శ్రద్ధాశక్తులన్నీ గమనిస్తూ వారు ఆశించిన మేరకు తాముచదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవపరిస్థితులు చెప్పి ఒప్పించలేక ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసువిప్పితమ బాధలు వివరించలేక,ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు.ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానానికి రూపకల్పన దిశగా మేధావులు అడుగులు వేయాలి. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు.



చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.

ఐ.జాన్సన్



చేయకూడని పనులు చేసినందు వల్ల మనిషి ఏ విధంగా చెడుతాడో, చేయవలసిన పనులు చేయకపోయినా అలాగే చెడుతాడు.

జి.ముర్రే

# ప్రజావాక్కు



## అక్రమ నిర్మాణాల విషయంలో అలసత్వం తగదు!

వైకాపా నేత విజయసాయిరెడ్డి కుమార్తె సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని, కూల్చివేత ఖర్చులను నిర్మాణదారుని నుంచి రాబట్టాలని రాష్ట్ర హైకోర్టు నెలరోజులక్రితం జివిఎంసి అధికారులను ఆదేశించింది. తాజాగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారా, తదుపరి చర్యలు ఏమి తీసుకున్నారో చెప్పాలని కోర్టు కోరడం జరిగింది. కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని, రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే కూల్చివేయడమే కాకుండా, కూల్చివేత ఖర్చు, కోర్టు ఖర్చులు రాబట్టడం, ఆపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలపై అలసత్వం వహించిన బాధ్యులైన అధికారుల మీద కూడా చర్యలు తీసుకోవాలి. కోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు పాలకులు ఉపేక్ష వహించడం కూడా తప్పిదమే అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పెచ్చులూడుతున్న యం.జియం ఆస్పత్రి

ఉత్తర తెలంగాణ జిల్లాలోనే పెద్ద ఆస్పత్రిగా పేరు తెచ్చుకున్న వరంగల్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రిలోని వివిధ విభాగాల గదులు పెచ్చులు ఊడి స్లాబ్ల నుండి సలాకలు బయటకు రావడం వల్ల వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగులు, సహాయకులు, డాక్టర్లు, సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉంటున్నారు. తాజాగా ఆంకాలజీ విభాగంలో ఒకేసారి పెచ్చులు ఊడి పెద్ద ప్రమాదం తప్పింది. ఉత్తర తెలంగాణకు తల మానికమైన యం.జి.యం ఆస్పత్రిలో శిధిలావస్థలో ఉన్న గదులను మరమ్మత్తు చేయాలని రోగుల భయం పోగొట్టాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

## రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మార్పులు

ఎపిలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రాచరికపు పోకడల రద్దుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజలకు చేరువగా పరిపాలన ఉండాలన్న సిఎం ఆకాంక్ష మేరకు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రార్, సబ్‌రిజిస్ట్రార్‌లకు ప్రత్యేకంగా ఉండేఎత్తైన పోడియం,చుట్టూఉండే ఎర్రనివస్త్రం తొలగిస్తున్నారు. ఇక వారి కుర్చీ సాధారణ అధికారి తరహాలోనే ఉంటుంది.

-సి. చంద్రశేఖర్, నల్గొండ

## అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మరల శంకుస్థాపనలు చేయడం మంచిదే. కానీ గతంలో లాగా ఆచరణ సాధ్యంకానీ, సుదీర్ఘ కాలంపట్టే నిర్మాణాలు చేపట్టి,తరువాత వచ్చే పాలకులు, వాటిని ఆపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా కాకుండా,త్వరతిగతిన పూర్తిఅయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీద ఉన్నది. అలాగే రాజధానిప్రాంతంలో ఆ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ప్రధానమైన వనరులు ఉండాలి. ముఖ్యంగా వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా, ఆ రాష్ట్ర రాజధానిలోని ఎలాంటి వ్యాధులు వచ్చినప్పటికీ, చికిత్సలు చేసే వైద్యశాలలు ఉండాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రజలు చదువుకునే ఉపాధి,ఉద్యోగ కల్పనకు లభ్యమయ్యే చదువులకు సంబంధించిన కళాశాలలు ఉండాలి.ఏ ప్రాంతం నుంచి వెళ్లినా సురక్షితమైనరహదారులుండేలా ప్రభుత్వాలుఏర్పాటు చేయాలి.

-తరిగోపుల నారాయణస్వామి, రామాపురం, అనంతపురం

## పత్రికలపై అక్కసు తగదు!

కుటుంబంలో ఆస్తుల పంపకంలో వచ్చిన తగవులతో కోర్టుకెక్కిన పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్, అదే వార్తను పత్రికలు ప్రచురిస్తే మీఇంట్లో గొడవలు లేవాఅంటూ ఆక్రోశం వెళ్లగక్కడం హాస్యాస్పదంగా ఉంది. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా నుంచి ప్రతివిషయానికి కోర్టుకి పోతారు. తాజాగా తల్లీ, చెల్లిని కోర్టుకిఈడ్చారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు సిబిఐ అభియోగాలు నమోదు చేసి దశాబ్దకాలందాటిపోయింది. అదే ఆస్తుల పంపకాలపై కుటుంబ సభ్యుల మధ్య వచ్చిన తగవువివరాలు పత్రికలు ప్రచురించకుండా ఎలా ఉంటాయి. ఇతర పత్రికలు వాస్తవాలు కూడా ప్రచురించకూడదా? అధికారం పోయినా ఆలోచనలు మారలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ప్రమాణాలు పాటించని షాపులు

మధుమేహ రోగులకు వాడే ఇన్సులిన్, ఇతర రోగాలకు వాడే ప్రాణాధార ఇంజక్షన్లను మందుల దుకాణాల నిర్దిష్ట శీతల వాతావరణంలో భద్రపరచాల్సి ఉంటుంది. అప్పుడే వాటి పని తీరు సమర్థవంతంగా ఉంటుంది. కానీ ప్రముఖ మందుల దుకాణాలు సైతం ఈ ప్రమాణాలను సరిగ్గా పాటించడం లేదు. సంబంధిత అధికారులు విరివిగా తనిఖీలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'మత్తు'పై ఆరాటమే కాని పోరాటమేది?

**ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చు కున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారుచేసే యాంఫెటమైన్ టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత దేశంలో ఈతరహా మత్తుమందులు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి.అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతిక పరిజ్ఞానాన్ని ఈమత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు.**

దామెర్ల సాయిబాబ

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెబుతున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో ఈ మహమ్మారి యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం పదిహేను, పదహారేళ్ల వయసున్న పిల్లలపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. ఫలితంగా నేరాల సంఖ్య కూడా అదుపులేకుండా పెరిగిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతంపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత అగ్రస్థానం భారతే ఉంది. భారతదేశంలో ఈ వినియోగం ఊహాకందని రీతిలో పెరిగిపోతున్నదని అధికార వర్గాలే ఆందోళన చెందుతున్నాయి. 2004లో భారతదేశంలో కోటి డెబ్బైలక్షల మందికిపైగా మత్తుమందు వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పదికోట్లకు చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పది నుంచి పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా మత్తుమందులకు ఖర్చుపెడుతున్నారని అంచనా. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నిత్యం ఎక్కడో ఒక దగ్గర పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో గంజాయి సాగు ఇటీవల కాలంలో బాగావిస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. ఆ మధ్య ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి కూడా దారితీసింది. ఈ అక్రమదారులను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరని ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు. ఎందుకో ఏమోకానీ ఆ తరువాత అలాంటి ఆపరేషన్ ఆగిపోయింది. ఇతర రాష్ట్రాల మాట ఎలా ఉన్నా కనీసం రెండుతెలుగురాష్ట్రాల సరిహద్దులు, అలాగే పొరుగునున్న కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి వచ్చేమార్గాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తే కొంతవరకు అయినా కనీసం గంజాయి రవాణా తగ్గే అవకాశాలున్నాయి. ఇకపోతే విదేశాల నుండి భారీఎత్తున డ్రగ్స్ తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో ఇరవైవేల కోట్ల రూపాయల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినట్లు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరాకు కోట్లడాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాద సంస్థలకే చేరుతున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బికిస్థాన్‌తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కాశ్మీరులోని ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తుమందుల సరఫరాదారులకు గట్టిసంబంధమే ఉన్నట్లు బయటపడింది. అయితే పట్టుబడుతున్నది వందో వంతు కూడా ఉండకపోవచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చుకున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను

**ఒక్క మాట**

ఏర్పర్చుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతో పాటు రసాయనాలు తయారు చేసే యాంఫెటమైన్ టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత దేశంలో ఈ తరహా మత్తుమందులు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి. అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ మత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతానుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే క్రిప్టో కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండాపోతున్నది. గతంలో మత్తుమందులు కొనేవారు తెలిసినా, వాడకందారు నమ్మకంఉన్న వ్యాపారినే సంప్రదించేవారు. మత్తుమందులు తీసుకొని డబ్బు చేతిలో పెట్టేవారు. ఆ వ్యాపారి కూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తుమందు తెప్పించి అప్పగించేవాడు. అయితే అత్యంత పకడ్బందీగా జరుగుతున్న నిఘావిభాగం అధికారులు పటిష్టమైన వ్యూహంతో పట్టుకునేవారు.ఇప్పుడు ఆ పరిస్థితిలేదు. ఇండియాలో మారుమూల ప్రాంతంలో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్న మత్తుమందుల వ్యాపారికి ఆర్డరు ఇవ్వొచ్చు. మత్తుమందు రవాణా చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయి. చివరకు పోస్టల్ పార్సిల్ ద్వారా మత్తుమందులు రవాణాచేస్తున్న విషయం తరుచుగా బయటపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించలేకపోవడమో, లేక చట్టంలో ఉన్న లొసుగులు ఏమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు పట్టుబడుతున్న కేసులను సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో అధికారులు విఫలం కావడంతో అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. దీనికితోడు ఆరోపణలకు గురవుతున్నవారిలో ప్రముఖులు, వారి సుపుత్రులు ఉండడంతో వీగిపోవడానికి కారణాలవుతున్నాయనే కారణాలను తోసిపుచ్చలేం. గతంలో హైదరాబాద్‌లో ఇలాంటి వ్యాపారం బయటపడడంతో పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకొని పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అప్పట్లో కొందరు రాజకీయ నాయకులు పుత్రరత్నాల పేర్లు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో తెలియదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు ప్రముఖులను పిలిపించి విచారణ పేరుతో పెద్దఎత్తున హడావుడి చేశారు. ఆ కేసులో కూడా ఎవరిపై చర్యలు తీసుకున్నారో చివరికి ఏమైందో వెలుగుచూడలేదనే చెప్పొచ్చు. విచారణ చేసే సమయంలో చేసిన హడావుడి ఆ తర్వాత ఉండడం లేదు. ఇలాంటి సంఘటనలతో చట్టాలు, అధికారులన్నా మత్తు వ్యాపారులకు, వినియోగదారులకు భయభక్తులు లేకుండాపోయాయి. రానురాను ఈరక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. చివరకు ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు యుద్ధమే ప్రకటించారు. తెలంగాణ స్టేట్ నార్కోటిక్ డైరెక్టర్‌గా ఉన్నత స్థాయి పోలీసు అధికారిని నియమించి రాష్ట్రంలో మత్తుమందులకు స్థానం లేకుండా చూడాలని ఆదేశించారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు ఒక నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో అవసరం. వారి సహాయ సహకారాలు తోడ్పాటు లేకుండా వీటిని నిరోధించడం సాధ్యంకాకపోవచ్చు. స్థానిక పోలీసులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలి. వారి పరిధిలో పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేయాలి. మానవ జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు.అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలుచేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు.అన్నిటికంటే ముఖ్యంగా మాదకద్రవ్యాల ఉత్పత్తిలో, రవాణాలో, వినియోగంలో పట్టుబడితే జీవితకాలం జైళ్లలోమగ్గిపోవాల్సి వస్తుందనే భయం నేరస్తుల్లో ఏర్పడితే తప్ప ఆ మహమ్మారికి అడ్డుకట్టవేయలేం.అంతేకాదు దీనిని నిరోధించే విషయంలో బాధ్యత అంతాపాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు,ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది.ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. ●

# అమరావతికి నిధుల కొరత లేదు!



శిరందాసు నాగార్జున

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజధాని అమరావతికి మళ్లీ కొత్త కళ వచ్చింది. అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరిగిపోతున్నాయి. గత ప్రభుత్వం అయిదేళ్లపాటు మూలనపడేసిన అమరావతి నిర్మాణ పనులను ఈ ప్రభుత్వం కసితో అత్యంత వేగంగా పూర్తి చేయడానికి పూనుకుంది. అమరావతికి సంబంధించి ఈ నాలుగు నెలల్లో తీసుకున్న చర్యలే అందుకు నిదర్శనం. ఎపికి ఏకైక రాజధానిగా అమరావతి ఖాయమైపోయింది. ఇక్కడే రాజధాని నిర్మించాలని భూములిచ్చిన రైతుల ఆశలు కూడా నెరవేరినట్లయింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అదే లక్ష్యంతో చంద్రబాబు, ఆయన మంత్రివర్గం, అధికారులు చకచకా చర్యలు చేపట్టారు. పనులు ప్రారంభించారు. ముళ్ల కంపలు పెరిగి ఓ చిన్నపాటి అడివిలా తయారైన అమరావతి ప్రాంతాన్ని రాత్రిపగలు జెసిబిలతో పనులు చేయించి నెల రోజుల్లో శుభ్రం చేశారు.అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్లు రుణం ఇవ్వడానికి అంగీకరించింది. ఆ రుణాన్ని కేంద్రప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుంది. అంతేకాకుండా హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ.11 వేలకోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. రాజధాని నిర్మాణానికి ఇంకా అనేక సంస్థలు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా కృష్ణానది ఒడ్డున గుంటూరు, విజయవాడ మధ్య ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు 2014సెప్టెంబరు 4న నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రకటించారు. అమరావతి నిర్మాణానికి 2015 జూన్ 6న తాళాయపాలెం వద్ద చంద్రబాబు భూమి పూజచేశారు. 2015 అక్టోబరు 22న ఉద్దండరాయునిపాలెం వద్ద ప్రధాన మంత్రి



నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరానికి ఫైనల్ మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్‌కు చెందిన సర్బనాజురాంగ్ సింగపూర్ సంస్థ 2016 ఫిబ్రవరిలో సిద్ధం చేసింది. ఇందులో 9 నగరాలు, 27 టౌన్‌షిప్‌లు ఉంటాయి. ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా ఖర్చుకాకుండా, రైతులు కూడా లాభపడే విధంగా రాజధాని నిర్మాణం కోసం 28,538 మంది రైతుల నుంచి 34,395.50 ఎకరాలు సమీకరించడం ఓ ప్రపంచ రికార్డు. ఆ క్రెడిట్ ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కుతుంది. 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ప్రపంచస్థాయి మహానగరం నిర్మించాలన్నది చంద్రబాబు లక్ష్యం. సిఆర్డీఏ అప్పట్లో విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం రాజధాని మొదటి దశ నిర్మాణ వ్యయం రూ.52,837 కోట్లు. రూ.41,678 కోట్ల విలువైన పనులు గ్రౌండ్అయ్యాయి. రూ.5,674 కోట్లవరకు ప్రభుత్వం చెల్లించింది. అయితే అంచనా వ్యయం ప్రస్తుతం రూ.60వేల కోట్లకుచేరింది. అప్పటి టిడిపి ప్రభుత్వంలోనే శాసనసభ, శాసనమండలి భవనం, సచివాలయం భవనాలు, హైకోర్టు భవనం నిర్మించారు. అలాగే రాజధానిలోని 29 గ్రామాలలో ఇళ్లు లేని పేదలందరికీ దాదాపు ఐదువేల ప్లాట్లతో అపార్ట్‌మెంట్లు, కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తిచేశారు. రోడ్లు, విద్యుత్, టెలికం వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. ఏడు నెలల వ్యవధిలోనే ఆరులక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక సచివాలయం, శాసనసభ భవనాల నిర్మాణం పూర్తిచేసి పరిపాలన, శాసనసభ సమావేశాలు ప్రారంభించడం ద్వారా అప్పటి టిడిపి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. 2019లో వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి నిర్మాణ పనులన్నిటిని నిలిపివేసింది. మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తెచ్చింది. దాంతో ఎపికి రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఉద్యమించారు. అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగాలని ఆందోళనకు దిగారు. వారికి రాష్ట్ర ప్రజానీకం కూడా మద్దతుపలికారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడటంతో అర్థాంతరంగా ఆగిపోయిన నిర్మాణాలన్నిటీని జెట్‌స్పీడ్‌తో పునఃప్రారంభిస్తున్నారు. వివిధ దశల్లో ఉన్న పనులకు డిసెంబరులో టెండర్లు పిలుస్తారు. జనవరిలో పనులు మొదలు పెడతారు. ●

# గృహ హింస నిరోధక చట్టంపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

భారతదేశంలో స్త్రీలపైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్నిచట్టాలు చేసినా, న్యాయ వ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా హింసకు గురయ్యే వారిసంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహ హింస చట్టం చాలావరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసినా వాళ్లను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 26 అక్టోబర్ 2006 నుండి అమల్లోకి వచ్చింది.భార్యను వేధించే భర్తపైనే గృహ హింస కేసు పెట్టడంకాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. ఒక వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక లైంగిక దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు. గృహ హింసకి గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ లేదా ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమేకాదు. సివిల్ కేసు పెట్టే అవకాశం కూడా ఉంటుంది. గృహ హింస బాధితులు కేసుఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి, ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్టు తయారు చేస్తారు. ఈ రిపోర్టుని ఇన్సిడెంట్ రిపోర్టు అంటారు. గృహ హింస బారినపడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహ హింస నిరోధక చట్టం



తీసుకొచ్చింది. అంతేకాదు సెక్షన్ 498ఎ, 406, 323, 354ల ప్రకారం గృహ హింస కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. ఈ నిందితుల్లో ఆడవాళ్లు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది. కేవలం వివాహం అయిన మహిళలకే కాకుండా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్ జిబిటిలకు కూడా రక్షణ ఉంటుంది. గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి. గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా, ఎందుకోసమైనా ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరోవ్యక్తి ముఖ్యంగా స్త్రీలనుహింసిస్తే వారికి వర్తించేచట్టం. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకురావాలని డిమాండ్‌చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో గృహ హింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ దరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సిలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులున్నాయి. 18 యేళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10యేళ్ల జైలుశిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తినివివాహం చేసుకోవడానికి వీల్లేదు.అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతో కాక మరోవ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు. మగవారిపై కూడా గృహ హింస జరగొచ్చు. అలాంటప్పుడు వారు వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది. ●

26-10Pg5.qxd:26-10Pg5.qxd 1/1/02 6:33 AM Page 1



# మహారాష్ట్రలో బాలీవుడ్ పోరాటం

## శివసేన వర్సెస్ శివసేన

### షిండే వర్గం నుంచి మిలింద్ దేవ్‌రా, థాకరే గ్రూప్ నుంచి ఆదిత్యథాకరే





**ముంబయి, అక్టోబరు 25:** అవిభక్త శివసేనకు మంచి పట్టుగా ఉన్న ముంబయిలోని వొర్లిస్థానం ఇపుడు బాలివుడ్ సినిమాల పోటీని తలపిస్తోంది. థాకరే శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరే కుమారుడు ఈస్థానంనుంచి పోటీచేస్తుంటే షిండే శివసేన ఈసారి ఎలాగైనా గెలుపు సాధించాలని కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి పార్టీలో చేరిన పారిశ్రామికవేత్త మిలింద్ దేవరాను పోటీకి దింపుతోంది. గత జనవరిలోనే కాంగ్రెస్ ఎంపిగా కూడా పనిచేసిన మిలింగ్ దేవ్‌రారాజీనామాచేసి షిండే శివసేనలో చేరారు. అలాగే మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన నుంచి కూడా సందీప్‌దేశ్‌పాండే ఈసారి పోటీచేస్తున్నారు. 2019 ఎన్నికల్లో అయితే రాజ్‌థాకరే ఆదిత్యథాకరేకు మద్దతుగా తన అభ్యర్థిని పోటీకి దించలేదు. అయితే ఈసారి ఎన్నికలు పోటీ పెరుగుతుండటంతో ఆయన తన అభ్యర్థిని కూడా దించారు. దీనితో వొర్లిస్థానంలో ఇపుడు త్రిముఖపోటీ అనివార్యం అయింది. ఈస్థానానికి పోలింగ్ వచ్చేనెల 20వ తేదీనే జరుగుతుంది. ఇపుడు ముంబయి దక్షిణ లోక్‌సభ స్థానం అయితే దేవ్‌రా కుటుంబానికి పట్టున్న ప్రాంతం. మురళీ దేవ్‌రా ఈ స్థానం నుంచి నాలుగు పర్యాయాలు ఎన్నికయ్యారు. 1984నుంచి 1991వరకూ కూడా హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయన కుమారుడు మిలింద్ దేవరా కూడా రెండుపర్యాయాలు విజయం సాధించారు. 2004,2009 ఎన్నికల్లో ఆయనే పోటీచేసి గెలిచారు. ఈసారి ఆయన షిండే శివసేన అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. అప్పటినుంచి కూడా సేనకు కూడా పట్టుపెరిగింది. అరవింద్ సావంత్ ఏప్రిల్, జూన్ సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాడు. మూడో పార్టీగా థాకరే సేన నిలిచింది. కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ కూడా లోక్‌సభ ఎన్నికల్లో ఆధిపత్యం చూపించింది. ఆదిత్య థాకరేకు మద్దతుగా నిలిచారు. గత మార్చిలో షిండేశివసేన మిలింద్ దేవ్‌రాను పోటీకిదించింది. అరవింద్ సావంత్ మార్జిన్ కూడా 2019 ఎన్నికల్లో తగ్గింది1.28 లక్షల నుంచి లక్షకు పడిపోయింది. అయితే ఆదిత్య థాకరే మార్జిన్ గత ఎన్కిల్లో 65శాతం పెరిగింది. షిండేసేన, మిలింద్ దేవరా రాక ఇపుడు ఎంతమేర పనిచేస్తుందన్నది థాకరే శివసేన అధ్యయనంచేస్తోంది. ఇదిలా ఉంటే జూనియర్ థాకరే నామినేషన్ దాఖలు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బిజెపి కల్లబొల్లి హామీలు ఇస్తోందని,ఏక్‌నాథ్‌షిండే ఈసారి ఎన్నికల్లో కనిపించకుండాపోతారంటూ సవాళ్లు విసిరారు. వొర్లిస్థానం పోటీపై ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు మీకు కనిపిస్తున్నాయికదా నేనేం చెప్పనవసరం లేదని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికలు ఈసారి దేశంలోనే కీలక ఎన్నికలుగా తెలుస్తోంది. నవంబరు 20వ తేదీ జార్ఖండ్ ఎన్నికలు ఒకే విడతలో జరుగుతుంటే మహారాష్ట్రలో కూడా అదే తేదీల్లో జరుగుతున్నాయి. 2019 ఎన్నికల్లో బిజెపి శివసేన కూటమిలో విజయం సాధించినా ఉద్ధవ్‌థాకరే తిరుగుబాటుతో కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి ఎంవిఎ ప్రభుత్వం ఏర్పాటయింది. రెండేళ్ల తర్వాత ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుతో ఎంవిఎ కూటమిని గద్దెదించి ముఖ్యమంత్రి అయ్యారు. గత ఏడాది జులైలో అజిత్‌పవార్ కూడా ఎన్సీపీపై తిరుగుబాటుచేసి శరద్‌పవార్ వర్గాన్ని చీల్చి బిజెపి మద్దతుపలకడంతో ఉప ముఖ్యమంత్రి పదవిని పొందారు.



## హర్యానా స్పీకర్‌గా హార్వీందర్ కల్యాణ్ ఏకగ్రీవం

**చండీఘర్, అక్టోబరు 25:** చండీఘర్ అసెంబ్లీ స్పీకర్‌గా బిజెపి ఎమ్మెల్యే హార్వీందర్ కల్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇందుకు సంబంధించి చట్టసభలో తీర్మానం ప్రతిపాదించారు. కల్యాన్‌పేరునే ఆయన సూచించారు. బిజెపి ఎమ్మెల్యే రన్‌బీర్ గాంగ్వా ఈ ప్రతిపాదనను సమర్ధించారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయిన కల్యాన్ కర్నాల్ జిల్లాలోని ఘరౌందాస్థానంనుంచి గెలుస్తూ వస్తున్నారు.స్పీకర్‌గా ఆశీనులైన వెంటనే ముఖ్యమంత్రి సైనీ ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భూపీందర్ సింగ్ హూడా, ఐఎన్ఎల్‌డి ఎమ్మెల్యేలు ఆదిత్యదేవిలాల్, అర్జున్ చౌతాలా మరికొందరు ఎమ్మెల్యేలు స్పీకర్‌ను అభినందించారు. అంతకుముందు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇతర కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారంచేసారు. ప్రొటెమ్ స్పీకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘువీర్‌సింగ్ కడియాన్ ఎమ్మెల్యేలతోప్రమాణంచేయించారు. ఈనెల 17వ తేదీనే పంచ్‌కులలో నాయ్‌బ్‌సింగ్ సైనీ సీఎంగా ప్రమాణంచేసారు. సైనీతోపాటే ఆయన కేబినెట్‌సహచరులు ఏడుసార్లుఎమ్మెల్యేల అయిన అంబాలా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అనిల్‌విజ్, ఇస్రానా ఎమ్మెల్యే కృషన్‌లాల్‌పన్వర్, బాద్‌షాపూర్‌ఎమ్మెల్యే రావ్ నర్‌బీర్‌సింగ్; పానిపట్ రూరల్ ఎమ్మెల్యే మహీపాల్ దండా, ఫరీదాబాద్ ఎమ్మెల్యే విపుల్‌గోయల్, గోహానా ఎమ్మెల్యే అరవింద్ శర్మ, రాదౌర్ ఎమ్మెల్యే శ్యాంసింగ్ రానాలతో ప్రొటెమ్‌స్పీకర్ ప్రమాణాలు చేయించారు. మంత్రులపరంగా బర్వాలా ఎమ్మెల్యే రణ్‌బీర్ గాంగ్వా, నర్వానా ఎమ్మెల్యేయ కృషన్‌కుమార్ బేడీ, తోషామ్ ఎమ్మెల్యే శృతిచౌదరి, ఆటేలి ఎమ్మెల్యే ఆర్తిసింగ్‌రావు, టిగోంవ్ ఎమ్మెల్యే రాజేష్‌నగర్, పల్వాల్ ఎమ్మెల్యే గౌరవ్‌గౌతమ్‌లు ప్రమాణస్వీకారం చేసారు. బేడీ తన ప్రమాణం సంస్కృతంలోచేస్తే చౌదరి తన ప్రమాణం ఆంగ్లంలో చేసారు. మంత్రుల తర్వాత మహిళా ఎమ్మెల్యేలు ప్రమాణాలు చేసారు. బిజెపి ఎమ్మెల్యే బిమ్లా చౌదరి, కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గీతా భుక్కల్, బిజెపి ఎమ్మెల్యేయ కృష్ణగహ్లోవత్, కాంగ్రెస్ ఎమ్మెల్యే మంజు చౌదరి, కాంగ్రెస్ నుంచే పూజా, స్వతంత్ర ఎమ్మెల్యేసావిత్రి జిందాల్, బిజెపి ఎమ్మెల్యే శక్తిరాణి శర్మ, కాంగ్రెస్ ఎమ్మెల్యే శకుంతల ఖటక్, అదేపార్టీకి చెందిన ఒలింపియన్ రెజ్లర్ వినేష్ ఫోగట్‌లు గెలిచారు. ప్రమాణస్వీకారం తర్వాత వినేష్ ఫోగట్ ఒక క్రీడా జెర్సీని ధరించి మాట్లాడుతూ జైజవాన్, జైకిసాన్; జైఖిలాడీ, జై నౌజవాన్, జైహర్యానా అని నినాదాలు చేసారు.



## లుకౌట్ నోటీసులపై సిబిఐకి సుప్రీం వార్నింగ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మృతికేసులో సిబిఐకి సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. కేసులో నిందితురాలిగా ఉన్న రియాచక్రవర్తి ఆమె కుటుంబంపై సిబిఐ జారీచేసిన లుక్‌ఔట్ నోటీసును ఢిల్లీ హైకోర్టు స్తంభింపచేసింది. ఈ ఉత్తర్వును సవాల్‌చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టులో అప్పీలుచేయడంతో పిటిషన్ విచారించిన సుప్రీంబెంచ్ సిబిఐని హెచ్చరించింది. జస్టిస్ బిఆర్ గవాయి, కెవివిశ్వనాథన్‌లతో ఉన్న బెంచ్‌పైకిఈ పిటిషన్ విచారణకు వచ్చింది. ఇదొక పనికిమాలిన పిటిషన్ అని మేం మిమ్మల్ని హెచ్చరిస్తున్నామని తీవ్రస్వరంతో ప్రశ్నించారు. ఇలాంటి నిష్ప్రయోజన పిటిషన్లు ఇకపై వేయవద్దని సూచించింది. నిందితులు హైప్రొఫైల్ కుటుంబానికి చెందిన వారేనని, అయినా కూడా వారికి సమాజంలో లోతైన సంబంధాలున్నాయని అలాగే లుకౌట్ నోటీసులు జారీచేయడం సముచితం కాదని చురకలువేసింది. రియాచక్రవర్తి ఆమె కుటుంబం సమాజంలో లోతైన సంబంధాలున్నావారని, అంతేకాకుడా విచారణలో దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరించారని కోర్టు గుర్తుచేసింది. సుశాంత్‌కేసులో సిబిఐ 2020లోనే రియా చక్రవర్తి, ఆమెఓ సోదరుడు షౌవిక్ చక్రవర్తి, తండ్రి లెఫ్టినెంట్ కల్నల్ ఇంద్రజిత్ చక్రవర్తి ఆమె తల్లి సంధ్యా చక్రవర్తిలపై లుకౌట్ నోటీసులు జారీచేసింది. సుశాంత్ కుటుంబం పాట్నాలో చేసిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదయింది., సిబిఐ ఈకేసు దర్యాప్తుచేపట్టి ముందు లుకౌట్ నోటీసులు జారీచేసింది. అయితే బాంబే హైకోర్టు లుకౌట్ నోటీసులు కొట్టివేసింది. ఇందుకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వలేదని హైకోర్టు వెల్లడించింది. అదే సంవత్సరంలో రియా చక్రవర్తి, ఆమె కుటుంబంకూడా సుశాంత్‌రాజ్‌పుత్‌ను సంబంధించి మనీలాండరింగ్‌కేసు నమోదు చేయడాన్ని అభ్యంతరం పెట్టింది. ఈడీ దర్యాప్తులో ఆమె ఆదాయవనరులు, పెట్టుబడులు, వృత్తిపరమైనడీల్స్‌పై దృష్టిసారించింది. రాజ్‌పుత్ కుటుంబం తమ ఫిర్యాదులో రియా 15 కోట్ల రూపాయలు విడతలవారీగా సుశాంత్ ఖాతా నుంచి తన ఖాతాకు బదిలీ చేసుకుందని ఆరోపించారు.

## ఇంకెంతకాలం ఉగ్రదాడులు, తక్షణమే ఆపండి



### జమ్ముకాశ్మీర్ పాక్‌లో అంతర్భాగమన్నది కేవలం అపోహాలే

### నేషనల్ కాన్ఫరెన్స్ బాస్ ఫరూక్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** జమ్ముకాశ్మీర్‌లో పాకిస్థాన్ వైపునుంచి వస్తున్న ఉగ్రదాడులు నిలిపివేయాలని, ఆదేశం కట్టడిచేయాలని తరచూ జరుగుతున్న ఈ దాడులకుముగింపు చెప్పాలని నేషనల్ కాన్ఫరెన్స్ బాస్ ఫరూక్ అబ్దుల్లా హెచ్చరించారు. లేనిపక్షంలో సమస్యలు తప్పవని కూడా ఆయన అల్టిమేటమ్ ఇచ్చారు. స్నేహపూర్వకంగానే సమస్యలకు పరిష్కారం మంచిదని ఆయన సూచించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఉగ్రదాడులు జరుగుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ముందురోజు రాత్రి కూడా బారాముల్లాలో ఆర్మీ వాహనంపై దాడులుజరిపారు. నలుగురు చనిపోయారు. ఇద్దరు సైనికులు, ఇద్దరు పౌరులు మృతుల్లో ఉన్నట్లు ఆర్మీ ప్రకటించింది. మూడురోజుల క్రితం ఆరుగురు నిర్మాణరంగ కార్మికులు, ఒక వైద్యుడిని కూడా ఈ ఉగ్రమూకలు పొట్టనపెట్టుకున్నాయి. ఒక సముచిత పరిష్కారం అమలుకు వచ్చేంతవరకూ ఈ దాడులు కొనసాగుతూనే ఉంటాయని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో అమాయక పౌరులు చనిపోవడం కూడా చూసానని, పాకిస్థాన్ ఇలా ఎందుకు చేస్తోంది. వారి భవిష్యత్తుకు వారే ద్రోహంచేసుకుంటున్నారని అన్నారు. మా సహచరులు అనేకమంది చనిపోయారని, ప్రతి ఏటా కూడా ఇదే జరుగుతోందని, ఎవరు బాధ్యులో మీకు కూడా తెలుసని, ఇలాంటి దాడులు కాశ్మీర్‌ను పాకిస్థాన్‌తో కలుపుతాయని వారు అపోహపడుతున్నారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. వారిదేశానికి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఫోకస్ పెట్టాలని,ఈ హింసాత్మక వాతావరణానికి ముగింపు చెప్పాలని, ఇరుగుపొరుగున స్నేహపూర్వక వాతావరణం ఉండాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో సమస్యలు మళ్లీ పెరుగుతాయని అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అంతకుముందే పాకిస్థాన్‌లోని అబొట్టాబాద్‌లో ఉగ్రవాదశిక్షణ స్థావరం కొనసాగుతోందని పాక్ ఆర్మీ బేస్‌కు సమీపంలోనే ఈ స్థావరం ఉందని భారత్ నిఘా సంస్థలు వెల్లడించాయి.

### డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి ఎలన్‌మస్క్ ఆర్థిక అండదండలు

## రూ. 470 కోట్లు అందజేత : అంతర్జాతీయ మీడియా



**వాషింగ్టన్, అక్టోబరు 25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతివ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు. ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం తాజాగా మస్క్ మరో రూ.470 కోట్లు అందజేసినట్లుగా ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అధ్యక్ష ఎన్నికల ప్రచారాల్లో ట్రంప్‌నకు గానీ, బైడెన్‌కు గానా తనవైపు నుంచి ఆర్థిక సహకారం అందబోదంటూ గతంలో ప్రకటించిన మస్క్ తాజాగా ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ (పిఎసి)కి పెద్ద మొత్తంలో విరాళాలు కుమ్మరిస్తుండటం గమనార్హం.

విరాళాలు ఇవ్వడమే కాకుండా మస్క్ ట్రంప్ కోసం ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఫిలడెల్ఫియాలో ట్రంప్‌నకు మద్దతుగా సోలో క్యాంపెయిన్ నిర్వహించారు. ట్రంప్ ప్రచార కార్యక్రమాల కోసం పొలిటికల్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి 75 మిలియన్ డాలర్ల విరాళాన్ని ఇచ్చారు. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేసే స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌నకు మద్దతుగా భారీగా ఖర్చు పెడుతున్నారు. ఓటర్లను ట్రంప్‌నకు అనుకూలంగా మార్చేందుకు మస్క్ తాయిలాలు ఇస్తున్నట్లుగా, వాక్ స్వాతంత్ర్యం, తుపాకీ హక్కులపై తాము రూపొందించిన పిటిషన్‌పై సంతకాలు చేసిన ఓటర్లకు ఆయన డబ్బులు పంచుతున్నట్లు సమాచారం.

ఇదిలా ఉంటే తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటిస్తానని అలా కానిపక్షంలో సలహాదారుడిగానైనా నియమించుకుంటానని ట్రంప్ ఇటీవల జరిగిన ఓ ర్యాలీలో ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై మస్క్ సానుకూలంగా స్పందిస్తూ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ'కి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీపై మిషిగన్, నార్త్ కరోలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని అనేక మందిపై నిఘా వేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.

## పిక్నిక్ స్పాట్‌లో దారుణం: భర్తను కట్టేసి భార్యపై సామూహిక లైంగిక దాడి



**భోపాల్, అక్టోబరు 25:** స్వచ్ఛనగరంగా రికార్డు సాధించిన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన రెండు అత్యాచారఘటనలు సభ్యసమాజాన్ని ఉలికిపాటుకు గురిచేసాయి. ఒకటి రేవాలో జరిగితే మరోటి ఇండోర్‌లో జరిగింది. కోల్‌కత్తాలోని ఆర్జికర్ ఆసుపత్రిలో ట్రైనీడాక్టర్ హత్యాచార సంఘటన తర్వాత కూడా కేంద్రం చెపుతున్న కఠిన చర్యలు ఎక్కడా కనిపించడంలేదు. ఘోరాలు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో కూడా ఇద్దరు మైనర్లపై అత్యాచారానికి ఒడిగట్టారు. రేవా కేసులో అయితే మరింతదారుణంగా ఉంది. ఒక జంట దేవాలయం సమీపంలోని ఒక పిక్నిక్ స్పాట్‌కువెళ్లింది. దుండగులు వారిపై దాడి చేసారు. భర్తను చెట్టుకు కట్టేశారు. ఆతని భార్యపై సామూహిక అత్యాచారంచేసారు. అంతేకాకుండా ఈరేపిస్టులు పైశాచికంగా దాడిని చిత్రీకరించి విడియోను అన్‌లైన్‌లో పెడతామని, పోలీసులకు ఫిర్యాదులు చేస్తే కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఈనెల 21వ తేదీ ఈసంఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఆ తర్వాతరోజునే పోలీసులు కేసు నమోదుచేసి కొందరు అనుమానితులను అరెస్టు చేసారు.ఇక ఇండోర్‌లో అయితే మానసికంగా సతమతం అవుతున్న మహిళపై ఒక దినసరి కూలీ లైంగిక దాడికి పాల్పడ్డాడు. సిసిటివిఫుటేజిలో ఈమహిళ అర్థనగ్నంగా అక్కడ రక్తస్రావంతో తిరుగుతున్నట్లు కనిపించింది. నగరంలోని సదర్‌బజార్ ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. సోను అనే వ్యక్తి ఈమెపై ఈ దాడి చేసాడు. ఈ మహిళను మురుగుశుద్ధి కేంద్రం సమీపంలోకి తీసుకెళ్లాడని కనిపించింది. ఆతడిని అదుపులోకి తీసుకోగా నేరం అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలపై కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ జీతుపట్వారి అధికార బిజెపిపై మండిపడ్డారు. ఎంపి బిడ్డ నగ్నంగా రోడ్డుపై తిరుగుతుంటే సీఎం వేడుకల్లో బిజిగా ఉన్నారని ఎద్దేవా చేసారు. లాడ్లీబెహనా యోజనా అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇదే తరహాలో 2023లో ఉజ్జయినలో కూడా ఒక అత్యాచారం కేసునమోదయింది. ఒక మైనర్ బాలికను లైంగికంగా హింసించి రక్తస్రావం జరుగుతుండగా వీధుల్లో వదిలేసారు. సాయంచేయాలని ఇంటింటికీ వెళ్లి తలుపు తట్టినా ఎవ్వరూ కనికరించకపోవడం దారుణంగా మారింది. రెండు గంటలవద్ద ఆమె అలాగే ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించడం కనిపించింది. సుమారు 500 ఇళ్లు, రెస్టారెంట్లు కూడా ఆమెను విస్మరించాయి. ఒక దేవాలయ పూజారి ఆమెను ఆసుపత్రిలో చేర్పించి పోలీసులకు ఫిర్యాదు చేసేంతవరకూ ఆబాలికకు న్యాయం జరగలేదు.

## సైనికదళాల ఉపసంహారణ నెలాఖరుకు పూర్తి

### తాత్కాలిక స్థావరాలు కూడా తొలగింపు



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** భారత్ చైనా సరిహద్దుల్లో రెండుదేశాల భద్రతా బలగాల ఉపసంహరణ ఈనెలాఖరుకు పూర్తికావచ్చని ఆర్మీ వర్గాలు పేర్కొంటున్నాయి. మంగళవారం నాటికి 2020 ఏప్రిల్ 20వ తేదీనాటికి ముందున్న స్థితికి వస్తుందని ఆర్మీవర్గాల సమాచారం. కొంతమేర తాత్కాలిక మౌలికవనరులు, షెడ్లు లేదా టెంట్లు వంటి వాటిని కూడా తొలగించడం జరుగుతుందని, క్షేత్రస్థాయి కమాండర్లు తమ నిరంతర సమీక్షలు, సమావేశాలు మాత్రం కొనసాగిస్తారని తెలుస్తోంది. ఒక్కోవైపున నిఘా వ్యవస్థలు ఉంటాయి. దేశ్‌పాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో ఈ నిఘా మరింతగా ఉంటుందని, పెట్రోలింగ్‌కువెళ్లేముందుగా సమాచారం కూడా ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుందని తెలుస్తోంది. గతవారంలోనే రెండుదేశాలు ఎవరికివారు పెట్రోలింగ్ నిర్వహించుకునేందుకు ఒప్పందం జరిగింది. దీనితో ఏళ్లతరబడి కొనసాగుతున్న మిలిటరీ, దౌత్యపరమైన ఉద్రిక్తతలకు తెరపడనట్లయింది. ప్యాంగాంగ్ సరస్సు ప్రాంతంలో 2020 మేనెలనుంచి తరచూఈ ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. లడక్‌లోని గాల్వాన్ లోయలో కూడా జూన్‌నెలలో జరిగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులు చనిపోయిన సంగతి తెలిసిందే. వారాలు నెలల తరబడి గాల్వాన్ హింస రెండుదేశాలమధ్య కూడా కొనసాగింది. దీనితో ఈప్రాంతాల్లో మిలిటరీ మోహరింపు అనివార్యం అయింది. నిర్ధారణకాని అంతర్జాతీయ సరిహద్దు వెంట ఎవరికి వారు కలుదువ్వుకుంటుండటం కనిపించింది. అయితే గత ఏడాది ఆగస్టులో 70 వేల మంది సైనికులు, 90 ట్యాంకులు ఈ ప్రాంతానికి రవాణా అయ్యాయి. వందలాదిగా యుద్ధవాహనాలు కూడా వచ్చాయి. సుఖోయ్ యుద్ధవిమానాలు, జాగ్వార్ యుద్ధవిమానాలు తూర్పులడక్‌లో మోహరించడంతో యుద్ధవాతావరణాన్ని తలపించింది. అదేస్థాయిలో చైనా కూడా సైనికులను మోహరించింది. తూర్పులడక్‌నుంచి ఉత్తరప్రాంతం వరకూ కూడా ఈ మోహరింపు జరిగింది. తూర్పు కమాండ్ వద్దకూడా ఆర్మీ ఇరువైపులా మోహరించాయి.


## ఎన్సీపీలో చేరిన బాబా సిద్ధిఖీ తనయుడు జిశాన్



**ముంబయి, అక్టోబరు 25:** మహారాష్ట్ర ఎన్సీపి పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీ కుమారుడు జిశాన్ సిద్ధిఖీ కూడా ఎన్సీపి కండువా కప్పు కున్నారు. కాంగ్రెస్‌లో టికెట్ దక్కకపోవడంతో అతడు అజిత్ పవార్ వర్గంలో చేరినట్లుగా సమా చారం. ఎన్సీపి తరఫున బాంద్రా ఈస్ట్ నుంచి జిశాన్‌ను బరిలో దింపుతున్నట్లుగా పార్టీ వెల్లడించింది. గతంలో జిశాన్ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది. దీంతో ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అతడికి టికెట్ దక్కలేదు. ఎన్సీపి పవార్ వర్గం నేత, జిశాన్ తండ్రి బాబా సిద్ధిఖీ కొద్దిరోజుల క్రితమే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఎన్సీపీలో చేరడంతో ప్రాధన్యం సంతరించుకుంది. పార్టీలో చేరిన అనంతరం జిశాన్ మాట్లాడుతూ నాకు, నా కుటుంబానికి ఇది ఎంతో ముఖ్యమైన రోజు. మేము కష్టంలో ఉన్నప్పుడు మా వెంట ఉండి ధైర్యం చెప్పిన అజిత్ పవార్, ప్రఫుల్‌పటేల్, సునీల్ తట్కరేలకు కృతజ్ఞతలు. బాంద్రా నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నాను. ఇక్కడి ప్రజల ప్రేమ, మద్దతుతో మళ్లీ గెలుస్తానని నమ్ముతున్నాను అని అన్నారు. బాబా సిద్ధిఖీ 1999, 2004, 2009లో బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004, 2009లో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. దాదాపు అయిదు దశాబ్దాలపాటు కాంగ్రెస్‌పార్టీలో ఉన్న సిద్ధిఖీ కొన్ని నెలల కిందట ఎన్సీపిలో చేరారు. ప్రజాసేవ చేయడంతోపాటు గ్రాండ్‌గా పార్టీలు నిర్వహిస్తుంటారని ఆయనకు పేరుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్సీపి పవార్ వర్గం అభ్యర్థుల రెండో జాబితాను ప్రకటించింది. ఇందులోను బాబా సిద్ధిఖీ కుమారుడు జిశాన్‌కు బాంద్రా స్థానం నుంచి టికెట్ కేటాయించనట్లుగా ప్రకటించింది. ఇటీవల ఈ పార్టీ మొదటి జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధినేత అజిత్ పవార్ అతడి కుటుంబానికి కంచుకోట అయిన బారామతి స్థానం నుంచి పోటీ చేయనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలిఅసెంబ్లీ ఎన్నికలు కావడంతో మహారాష్ట్ర ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## కెనడాలో ఘోర రోడ్డు ప్రమాదం


### టెస్లా కారులో చెలరేగిన మంటలు, నలుగురు భారతీయులు మృతి



**టొరంటో, అక్టోబరు 25:** కెనడాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టొరంటో సమీపంలో అర్థరాత్రి సమయంలో ఓ టెస్లా కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు భారతీయుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. మృతుల్లో ఇద్దరు గుజరాత్‌లోని గోద్రాకు చెందిన వారిగా గుర్తించారు. గోద్రాకు చెందిన కేతా గోహిల్ (30), నిల్ గోహిల్ (26), మరో ఇద్దరితో టెస్లా కారులో ప్రయాణిస్తున్నారు. అయితే, వీరు ప్రయాణిస్తున్న కారు టొరంటో సమీపంలోని డివైడర్‌ను ఢీకొట్టింది. తర్వాత కారులో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన తర్వాత కారు బ్యాటరీకి మంటలు అంటుకున్నట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలు కోల్పోయారు. అటుగా వెళ్తున్న వాహనదారులు కారులోని వారిని రక్షించేందుకు ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మృతుల్లో ఇద్దరు ఇటీవలే కెనడా పౌరసత్వం పొందినట్లుగా తెలిసింది.

## బిష్ణోయ్ సోదరుడి ఆచూకీ చెపితే రూ.10 లక్షల రివార్డు

### ఎన్ఐఎ లుకౌట్ నోటీసులు కూడా జారీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌సోదరుడు అన్మోల్‌బిష్ణోయ్ ఆచూకి చెప్పినవారికి పదిలక్షల రూపాయలు రివార్డు ఇస్తామని జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ ప్రకటించింది. ప్రస్తుతం జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు వరుసకు తమ్ముడవుతాడు. సల్మాన్‌ఖాన్ నివాసం ముందు జరిగిన కాల్పుల సంఘటనలో అన్మోల్ ప్రమేయం ఉందన్న సమాచారంతో ఎన్ఐఎ ఆతడిపై నిఘా పెంచింది. అన్మోల్ బిష్ణోయ్ అలియాస్ భాను ప్రస్తుతం కెనడాలో ఉంటున్నట్లు ఎన్ఐఎ అనుమానిస్తోంది. అంతేకాకుండా అమెరికాకు తరచూ ప్రయాణిస్తున్నట్లు కూడా గుర్తించింది. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యకేసులో అన్మోల్ పాత్రకూడా ఉందని, తెరవెనుక కుట్ర అంతా ఆతడిదేనని ఎన్ఐఎ అనుమానిస్తోంది. ముంబయిలోని బాంద్రాలో ఈనెల 12వ తేదీ మాజీ మంత్రి సిద్ధికీని నలుగురు సాయుధ దుండగులు అతిసమీపంనుంచి కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈకేసులో సల్మాన్ ఇంటివద్ద పేలుళ్లకేసులోని ఇద్దరు నిందితులకు కోర్టు బెయిల్ నిరాకరించింది. అన్మోల్ ఒత్తిడితోనే వారంతా ఖాన్‌ను హత్యచేసేందుకు కుట్రచేసారని పోలీసులు అభియోగాలునమోదుచేసారు. అన్మోల్, లారెన్స్ ఇద్దరూ కూడా పంజాబ్‌లోని ఫాజిల్కానుంచి వచ్చినవారే. లారెన్స్ ప్రస్తుతం గుజరాత్‌లోని సాబర్మతిజైలులో ఉన్నాడు. గత ఏప్రిల్‌లోనే అన్మోల్‌పై లుకౌట్‌నోటీస్ జారీ అయింది. తొమ్మిది మంది నిందితులపై ఎన్ఐఎ కేసులునమోదుచేసింది. వీరిలో బిష్ణోయ్ సోదరులు కూడా ఉన్నారు.ఢిల్లీ, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉగ్రతరహా దాడులుచేసేందు నిధులు సేకరించడంలో నిమగ్నం అయ్యారని వీరిపై ఆరోపణలున్నాయి.

## బిన్‌లాడెన్ స్థావరంలో పాక్ మెగా ఉగ్ర ఫ్యాక్టరీ

### పసిగట్టిన భారత్ ఇంటెలిజెన్స్



**అబోటాబాద్ (పాకిస్థాన్), అక్టోబరు 25:** ప్రపంచం విస్తుపోయే విధంగా పాకిస్థాన్ ఓ మెగా ఉగ్ర ఫ్యాక్టరీని అబోటాబాద్‌లో నడుపుతోంది. ఈ విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. ఈ ఉగ్ర శిబిరాన్ని ఏకంగా సైన్యంలోని కీలక జనరల్ పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆంగ్లపత్రిక ఎన్డీటివి కథనంలో పేర్కొంది. నిషేధిత ఉగ్ర సంస్థలు, లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్లు ఏకంగా పాక్ సైనిక స్థావరం పక్కనే సంయుక్తంగా ఓ మెగా టెర్రర్ క్యాంప్‌ను ఏర్పాటు చేశాయి. ఇందులోకి అనుమతి లేకుండా బయటి వ్యక్తులు అడుగుపెట్టడం అసాధ్యం. పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి చెందిన ఓ గుర్తుతెలియని జనరల్ దీనిని పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడ యువకులు, యువతకు ఆయుధ వినియోగం, ఇతర టెర్రర్ కార్యకలాపాల్లోను శిక్షణ ఇస్తున్నారు. గతంలో అబోటాబాద్‌లోని ఓ సేఫ్‌హౌస్‌లోనే అల్‌ఖైదా ఉగ్ర సంస్థ నాయకుడు దాక్కొన్నాడు. 2011 మే నెలలో అమెరికా కమాండోలు రహస్యంగా హెలికాప్టర్లలో ఇక్కడికి వచ్చి లాడెన్‌ను మట్టుబెట్టడంతో ప్రపంచం మొత్తం అవాక్కయింది. ఆ తర్వాత పాకిస్థాన్ ఆ ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసింది. అదే స్థలంలో ఇప్పుడు అక్కడి సైన్యం కొత్తగా ఉగ్రవాద శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈప్రదేశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. టెర్రర్ చీఫ్‌లు హాఫీజ్ సయీద్, మసూద్ అజర్,సయ్యద్ సలావుద్దీన్‌లు ఈ శిబిరాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఇది పాకిస్థాన్‌లోనే అతిపెద్ద టెర్రర్ క్యాంప్‌గా ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. లష్కరే, జైషే, హిజ్బుల్ సంస్థలు ఇక్కడే నియామకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడులు తీవ్రం కావడంతో అబో టాబాద్‌లో ఉగ్రశిబిరం అంశం వెలుగులోకి రావడం గమనార్హం.

26-10Pg6exHMNWJQE.qxd:26-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1



# క్రీడారంగానికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరం

## - పిపిపి విధానం అమలుకు ప్రభుత్వం కృషి
## - శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు



**మంగళగిరి,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** క్రీడారంగం అభివృద్ధికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరమని ఆదిశగా ఏపిఐఐసీ కూడా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు,గుంటరు జిల్లా మంగళగిరి లోని ఏపిఐఐసి కార్యాలయంలో ఏపిఐఐసీ చైర్మణ మంతెన రామరాజును శాప్ చైర్మన్ మర్యాదపూర ్వకంగా కలిసి దుశా ్శలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భగా రవినాయుడు మాట్లాడుతూ క్రీడారంగం అభివృద్ధిలో పరి శ్రమలు,కార్పొరేట్ కంపెనీల పాత్ర కీలకమని పారి శ్రామికవేత్తలు కూడా ఆర్థికంగా తోడా ్పటునందిస్తే క్రీడారంగంలో సత్ఫలితాలను సాధించవచ్చన్నారు.సీఎం చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.అలాగే క్రీడారంగం అభివృద్ధికి పిపిపి విధానం అమలుపైప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు.ఏపిని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని వివరించారు. దీనిలో భాగంగా ఏపిఐసిసి చైర్మన్‌గా తమరు కూడా పారిశ్రమికవేత్తలు క్రీడారంగాన్ని ప్రోత్స హించేలా ప్రభావతం చేయాలని కోరారు.దీనిపై మంతెన రామారాజు కూడా సానుకూలంగా స్పందించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగంలో పిపిపి విధానాన్ని అమలుచేయడం ఒక బృహత్తర కార్యక్రమమన్నారు.కీడ్రారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏపిఐఐసి నుంచి అందించాలి ్సన పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తనవంతు సాయశక్తుల కృషిచేస్తానని రామరాజు బదులిచ్చారు.

## ఉచిత ఇసుకపై జిల్లా నేతలు అధికారులతో సమీక్షించిన ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ధవళేశ్వరం కాటన్ అతిథి గృహంలో శుక్రవారం రాత్రి ఉచిత ఇసుకపై జిల్లా నేతలు, అధికారులు, మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాలొ ్గన్న ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, కలెక్టర్ ప్రశాంతి, జేసి ఎస్ చిన్న రాముడు, ఆర్డీఓలు రాణి సుస్మిత, ఆర్. కృష్ణ నాయక్, పోలవరం సీఈ నరసింహామూర్తి, ఎస్ఈజీ శ్రీనివాసరావు ఇతర అధికారులు డిమాండ్‌కు అనుగుణంగా ప్రజలకు ఇసుక సరఫరా చేయడానికి ఉన్న అడ్డంకులపై సమీక్ష అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సులువుగా ఇసుక లభించేలా సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రి అన్నారు.

# విదేశీ, అంతర్రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారులు అరెస్ట్

## వివరాలు వెల్లడించిన హైదరాబాద్ సిపి ఆనంద్



**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 25, ప్రభాత వార్త:** విదేశీ డ్రగ్‌పెడ్లర్‌ను నగర పోలీసులు అరెస్ట్ చేయడమే కాకుండా అతని వద్ద నుండి విలువైన మత్తు పదార్థా లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర పోలీసు కమీషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. శుక్రవారం నగర పోలీసు కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు.మహ్మద్ అబ్దుల్ రహ్మాన్ సౌత్‌డార్ఫన్, సూడాన్ దేశస్థుడు.2016 సంవత్స రంలో సంవత్స రం చెల్లబాటు అయ్యే స్టూడెంట్ వీసా పొంది హైదరాబాద్‌కు చేరుకున్నాడు. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. గురువారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు హుమయూన్‌నగర్ పోలీసులు, హెచ్‌న్యూటీం సంయుక్తంగా రహ్మాన్‌ను అదుపులోకి తీసుకన్నారు. అతని వద్ద నుంచి 50 గ్రాముల ఖరీదైన ఎండిఎం డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు రహ్మాన్ అరెస్ట్ చేసినట్లు కమిషనర్ అధికారికంగా వెల్లడించి తదుపరి చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. కంచన్‌భాగ్ పోలీసులు,హెచ్‌న్యూ సంయు క్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అంతరాష్ట్ర డ్రగ్ సరఫరాదారు, స్థానిక డ్రగ్‌పెడ్లర్లను అదుపులోకి తీసుకు న్నారు. కమీషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం..కేరళ రాష్ట్రానికి చెందిన ఇంటర్ స్టేట్ డ్రగ్ పెడ్లర్ మహ్మద్ ఇమ్రాన్, హైద రాబాద్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్, చందానగర్‌కు చెందిన నవీన్ మత్తు పదార్థాల అమ్మకం సాగించసాగారు. కంచన్‌భాగ్ పోలీసులు, హెచ్‌న్యూ సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుండి 80 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్,10ఎల్ఎస్‌డిబ్లాస్ట్స్, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

## తనిఖీలు నిర్వహించి బాంబు లేదన్న అధికారులు

**శంషాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి జార్ఖండ్ వెళ్లా ల్సిన ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరించి అగాంతకులు కలకలం సృష్టించారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయం నుంచి జార్ఖండ్ వెళ్లాల్సి న విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అందులో ఉన్న ప్రయాణికులను కిందికి దింపి సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు సిఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే అవిమానాన్ని నిలిపివేసి తనిఖీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలను పసిగట్టే వస్తువులతోపాటు మెటల్ డిటెక్టర్ శునకాలను రంగంలోకి దింపి విమానంలో అణువణువునా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వ హించారు. అందులో ఎలాంటి పేలుడు పదార్థం లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలోని విమానాలకు ఈ నెలలో వచ్చిన ఐదవ ఫేక్ బాంబు బెదిరింపుగా అధికారులు పేర్కొన్నారు.

## తప్పడు ధ్రువీకరణపత్రాల కేసులో శ్రీకాంత్‌గౌడ్ లొంగుబాటు

### తన వాహనంలో విడిచిపెట్టిన మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** మాజీమంత్రి శ్రీని వాస్‌గౌడ్ సోదరుడు శ్రీకాంత్‌గౌడ్ పోలీసుల ఎదుట లొంగిపోవడం సంచ లనంగా మారింది. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ పల్లి శివారులోని 523 సర్వే నంబర్‌లోని ప్రభుత్వం భూమిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు.. సంతకాలతో ప్లాట్లుగా చేసి విక్రయాలు చేసిన వ్యవహా రంలో నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయిన సంగతి తెలిసిందే. మహ బూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలోన కేసు నమోదు విచారణ చేపట్టిన పోలీసులు ముగ్గురిని రిమాండ్ చేశారు. ఎ4గా ఉన్న శ్రీకాంత్‌గౌడ్ కొన్నిరోజులుగా బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోవడంతో లొంగిపోయారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన సోదరుడిని స్వయంగా వాహనంలో తీసుకొచ్చి మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ లో వదిలిపెట్టారు. కాగా శ్రీకాంత్‌గౌడ్ లొంగిపోతున్న విషయం తెలు సుకు న్న పలువురు బిఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.

# డబుల్‌బెడ్ ఇళ్ల కోసం ప్రజావాణికి భారీగా తరలివచ్చిన మహిళలు

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 25, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 509దరఖాస్తులు అందాయి.వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200దరఖాస్తులు,రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 57దరఖాస్తులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 35దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీ ద్వారా 5దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.



# నదీ ప్రవాహం తగ్గిన వెంటనే అందుబాటులోకి ఓపెన్ రీచ్‌లు

## బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులతో సమస్యలపై చర్చించిన మంత్రి రామానాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసనసభ్యులు, మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి వాడపల్లి, ఔరంగాబాద్ ఇసుక ర్యాంపులను క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులతో ముఖాముఖి సంభాషించి, వారి ఇబ్బందులు తెలుసుకుని, అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు మరింత సరళీకృత విధానంలో వినియోగదారులకి అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా నేడు క్షేత్రస్థాయిలో ఇసుక ర్యాంపులు పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం ఇసుక దోపిడీ చేసిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అభ్యంతరాలు ఉండటం వలన కొన్ని ఇసుక ర్యాంపులను ప్రారంభించలేకపోయామని, దీంతో ప్రారంభించిన ఇసుక ర్యాంపులు పైనే ఒత్తిడి ఉండటం క్షేత్రస్థాయి పరిశీలన చేసిన సందర్భంలో గమనించడం జరిగిందని పేర్కొన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులతో తీసుకువచ్చే ఇసుకను ఆన్లైన్, ఆఫ్‌లైన్ విధానంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, సమస్యను పరిష్కరించి వినియోగదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా గోదావరిలో అటు కృష్ణానదిలో వరద ప్రభావం ఉందని దీనిని అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందజేస్తామన్నారు. ఓపెన్ రీచ్‌లు కూడా ప్రారంభమైతే వినియోగదారుల డిమాండ్ తగ్గట్టుగా అందరికీ అందుబాటులో ఇసుక ఉంటుందనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వినియోగదారులకు డిమాండ్‌కు అనుసరించి ఇసుకను అందుబాటులో ఉండేలా రెవెన్యూ, ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 30 నుంచి 40 వేల కోట్లు రూపాయలను ఇసుకపై అక్రమ ఆదాయాన్ని సమకూర్చుకుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం ద్వారా ప్రజలకు ఉచితంగానే ఇసుకను అందించాలని ప్రభుత్వ నిర్ణయానికి అందరూ సహకరించాలని మంత్రి కోరారు. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లపై ఇసుకను ఉచితంగా తీసుకుని వెళ్లవచ్చు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. ఈ విధానానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు అధికారులు పని చెయ్యాల్సి ఉంటుందని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదనీరు తగ్గిన తరావ్త మరో వారం, పది రోజుల్లో ఓపెన్‌రీచ్‌లను పూర్తి స్థాయిలో ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో 50 కిలోమీటర్ల దూరంలో ఇసుకను త్రవ్వేందుకు అనుమతులు లేదని ఎన్జీటీ వారి ఉత్తర్వులు మేరకు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు అవసరమైన ఇసుక కొవ్వూరు రాజమండ్రి నుంచి వినియోగదారులకు అందుబాటులో అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇసుకరీచ్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చే విధంగా కలెక్టర్‌కు, మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచిత ఇసుకను ఆన్లైన్ ఆఫ్‌లైన్ విధానంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతీరోజూ ఇసుక ర్యాంపులను పరిశీలించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో త్రవ్విన ఇసుకకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆ మేరకు జిల్లా కలెక్టర్‌కు, అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటీలకు అక్టోబర్ 13 నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను చెలి ్లంపులు జరుపుతామని ఆ మేరకు అధికారులకి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే వారు రాకపోతే ఆఫ్ లైన్‌లో వచ్చిన వారికి ఇసుకను అందించే విధంగా అధికారులు సహకరించాలన్నారు.

వాడపల్లి ఇసుక ర్యాంపు ద్వారా ప్రతీరోజూ 5వేల టన్నులు బయటకి వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ప్రక్రియను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనివలన డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని రీచ్‌లలో ఇసుక లభ్యత ఉంటుందో అంతా మార్కెట్‌లోనికి పంపించడం వలన ఇసుక డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని తద్వారా బ్లాక్ మార్ట్ మార్కెటింగ్ కూడా నిరోధించ వచ్చునని మంత్రి పేర్కొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు వెంట శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఆర్డీఓ ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, ఏడి మైన్స్ డి ఫణి బూషణ్ రెడ్డి, పోలవరం సిఈ నరసింహామూర్తి, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, కొవ్వూరు డిఎస్పి దేవకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మఆలయంలో 30న శ్రీ మహాలక్ష్మి యాగం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 25, ప్రభాత'వార్త' :** ఈనెల 30న ధనత్రయోదశి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. రు.1000ల రుసుము గల ఈటికెట్లతో ఉదయం 8గంటలకు దంపతులు నూతన యాగశాలలో జరిగే ఈ యాగంలో పాల్గొనాలని తెలిపారు. - దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ: దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలెప్‌మెంట్ శాఖ మంత్రి పి నారాయణ, కేంద్ర హడ్కో అధికారులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు.

వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మవారి సేవలో హైకోర్టున్యాయమూర్తి: దుర్గమ్మవారిని శుక్రవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె సుమతి దంపతులు తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి దుర్గమ్మ వారి పంచ హారతుల కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేద పండితులు వేదా శీర్వచనాలు పలికారు. - సౌందర్య లహరి, శివానందలహరి పారాయణం : దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం కళావేదికపై వి ప్రసన్న కుమార్ బృందం సౌందర్యలహరి, శివానందలహరి లను తమ శిష్యులతో కలిసి పారాయణం చేసి భక్తులను రంజింపచేశారు.



మంత్రి నారాయణ, హడ్కో అధికారులకు దుర్గమ్మవారిచిత్రపటం అందిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

# రేపటితో ముగియనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

## నాలుగోరోజు 67 శాతం హాజరు
## నేడు పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రేపటి (ఆదివారం)తో ముగియనున్నాయి. నాలుగు రోజులుగా మెయిన్స్ పరీ క్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం క్వాలిఫైయింగ్ టెస్ట్ జనరల్ ఇంగ్లీష్ జరుగగా.. మంగళవారం పేపర్-1 జనరల్ ఎస్సే పరీక్ష జరగింది, బుధవారం పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ పరీక్ష జరిగింది. గురువారం పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్ పరీక్ష జరగగా.. శుక్రవారం పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్ష జరిగింది. మంగళవారం నుంచి సబ్జెక్టు పరీక్షలు ప్రారంభం అయ్యాయి. సోమవారం జరిగిన క్వాలిఫైయింగ్ పరీక్ష జనరల్ ఇంగ్లీష్‌కి 31,383 మందికి గానూ 22,744 మంది(72.40 శాతం) మంది హాజరు కాగా.. ఆ తరువాత నుంచి జరిగే సబ్జెక్టు వారీ పరీక్షలకి 70 శాతం లోపు హాజరు ఉంటుంది. శుక్రవారం జరిగిన పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్ మెంట్ పరీక్షకు 31,383 మందికి గానూ 21,759 మంది హాజర య్యారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహి స్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రిలిమ్స్ పరీక్ష అనంతరం మెయిన్స్‌కి 31,383 మందిని ఎంపిక చేశారు. వారికి హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 27 కలిపి ... మొత్తం 46 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. రేపటి(అక్టోబర్ 27)తో పరీక్షలు ముగియనున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష కావడంతో.. మధ్యాహ్నం 1.30 గంటలకే పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తున్నారు. 1.30 లోపుగా వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాల్లోనికి పోలీసులు అనుమతిస్తున్నారు. నేడు(అక్టోబర్ 26న) పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష జరగనుండగా.. రేపు(అక్టోబర్ 27న) చివరి పరీక్ష పేపర్-6 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్ష జరగనుంది. దీంతో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ముగియనున్నాయి.

# ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్‌కు ముగిసిన వెబ్‌ఆప్షన్లు


## 10,354 మంది వెబ్‌ఆప్షన్లు.. 28న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఇంటర్మీ డియట్‌లో బైపీసీ గ్రూపునకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సె లింగ్‌కు సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ గురు వారం(అక్టోబర్ 25)తో ముగిసింది. ఎప్‌సెట్ (బైపీపీ) కౌన్సెలింగ్ ముగిసే సరికి 16,913 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో సుమారు 9786 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజర య్యారు. ఈ నెల 19 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 21 నుంచి విద్యా ర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. బుధవారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కూడా గురువారంతో ముగి సింది. 10354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సెలింగ్‌లో భాగంగా.. బీఫార్మ సీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజి నీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను చేపట్టను న్నారు. ఈ నెల 21 నుంచే ప్రారంభమైన వెబ్ ఆప్షన్లకి 10354మంది విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను ఇచ్చా రు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ నెల 28న మొదటివిడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లిం చి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7,835 సీట్లు... 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉన్నా యి. రెండు కాలేజీల్లో 51 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందు బాటులో ఉన్నాయి.

## గుజరాత్‌లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు రూ.24,819 కోట్ల

# సాంప్రదాయేతర విద్యుత్ ట్రాన్స్‌మిషన్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** గుజరాత్‌లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సాంప్రదాయేతర విద్యుత్ ట్రాన్స్‌మిషన్ రూ. 24819 కోట్లతో ఏర్పాటు చేయడానికి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందుకొంది. టిబిసిబి ద్వారా మొదటి హెచ్‌విడిసి ప్రాజెక్టు ఖవ్దా లో 30జిడబ్ల్యు సాంప్రదాయేతర ఇందన పార్క్ అత్యంత కీలకమైన ప్రదేశాలకు విద్యుత్ ట్రాన్స్‌మిషన్ చేయడానికి లోడ్ సామర్థ్యం పెంచుకోవడానికి ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రప్రభుత్వ మంత్రిత్వశాఖ పరిధిలోని మహారత్న పవర్ గ్రిడ్ కంపెనీ 2024 సెప్టెంబర్ 30 నుంచి తనకున్న ట్రాన్స్‌మీషన్ సిస్టమ్‌తో 99.8శాతం మేరకు విద్యుత్ ప్రసారం చేస్తున్నది. 279 సబ్‌స్టేషన్లు, 178195 సికెఎం ట్రాన్స్ మిషన్ లైన్లతో 537,276 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్‌లతో మానవ రహిత డిజిటల్ సొల్యూషన్‌తో మెరుగైన రీతిలో విద్యుత్ ప్రసారాలు గరిష్ఠ ప్రయోజనాలు అందేలా ఏలాంటినష్టాలు దొర్లకుండాచేస్తున్నది. ట్రాన్స్‌మీషన్ లాస్ చాలా తక్కువ మొత్తంలో ఉందని ఆ సంస్థ ప్రకటించుకొంది. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మహా రత్న ఎంటర్‌ప్రైజ్ గుజరాత్‌లో 6000 ఎండబ్ల్యు, 800 కెవి హెచ్‌విడిసి టెర్మినల్ మహా రాష్ట్రలో నాగరపూర్ కెపిఎస్2 800కెవి హెచ్‌విడిసి బైపోల్ లైన్ కపిఎస్2నాగపూర్ 1200కిమి మధ్య గుజరదాత్ మరియు వార్ధా ఎల్ఐఎల్ఓ ఆఫ్ వార్ధ మధ్య లైన్లు వివిధ ఈక్విప్‌మెంట్ లతో విద్యుత్ ట్రాన్సిమిషన్ చేస్తున్నాయి. మహారాష్ట్రలలోని నాగపూర్‌లో 765కెవిడి/సి లైన్ సరఫరా అసోసియేటెడ్ ఈక్విప్‌మెంట్ ఇంటరక్షన్‌ఆఫన్ టెర్మినల్ వివిధ అనుబంధ పరికాలతో సమర్థవంతంగాజరగుతున్నది.



# చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన జానీమాస్టర్

**హైదరాబాద్ (సైదాబాద్), అక్టోబరు 25, ప్రభాతవార్త:** అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీబాషా అలియాస్ జానీమాస్టర్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుద లయ్యారు. లైంగిక వేధింపులు, పోక్సో కేసులో జానీమాస్టర్‌ను రాజేం ద్రనగర్ ఎస్ఒటి పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా కోర్టులో ప్రవేశపెట్టి పిటి వారెంట్ తీసుకుని హైదరాబాద్ తీసుకువచ్చి చంచల్‌గూడజైలుకు తరలించారు. న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేయడంతో ఆయన జైలునుంచి విడుదలయ్యారు. జానీ కుటుంబ సభ్యులు, అభిమానులు జైలు వద్దకు చేరుకుని ఆయనకు స్వాగతం పలి కారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేష నల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# భవనం పైనుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బలవన్మరణం

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 25, ప్రభాతవార్త :** పని ఒత్తిడిని తట్టుకోలేని ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఏడంతస్థుల భవనం పైనుంచి దూకి బలవన్మరణం చెందాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీ సుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తణుకు ప్రాంతానికి చెందిన నాగ ప్రభాకర్ రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లోని ఓ వసతి గృహంలో ఉంటూ గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల తను పని చేస్తున్న కంపెనీలో పనిఒత్తిడి పెరిగింది. దీన్ని తట్టుకోలేక తరుచూ స్నేహితులతో తన బాధను చెప్పుకొనేవాడు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కోకాపేట్‌లో తానుంటున్న వసతిగృహం ఏడో అంతస్థు పైనుంచి కిందకు దూకి దుర్మరణం చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ప్రాంతానికి తరలించారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో కెఎ పాల్ వాదనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 25:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు శుక్రవారం(అక్టోబర్ 25) మరోసారి విచారించింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కెఎ పాల్ హై కోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో పాల్ పార్టీ ఇన్ పర్సన్ (స్వయంగా) కెఎ పాల్ వాదనలు వినిపించారు.

## మండలంలోని సమస్యలను పరిష్కరించాలి -సీపీఐ



ఎటపాక,అక్టోబర్, 25, ప్రభాతవార్త

మండల సమస్యల సమస్యలు పరిష్కరించాలనీ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ పేర్కొన్నారు. యటపాక మండలం లోని గన్నవరం లో సీపీఐ సమవేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పనులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నందున పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన, వరదల వల్ల నష్ట పోయి, వ్యవసాయం పనులు లేకుండా పోయాయని, మా నాలుగు మండలాల్లో జాతీయ ఉపాధి హామీ పని 150 రోజులకు పెంచాలని కేవలం పోడు పట్టాలున్న కుటుంబానికి మాత్రమే 150రోజులు పని కల్పిస్తున్నారని, పోలవరం నిర్వశిత ప్రాంతం లోని ఉపాధి హామీ కూలీలందరికి 150 రోజులు పనిదినాలు పెంచాలని, మండలంలోనీ కొల్లూగూడెం నుండి మురుమూరు వరకు వున్న గ్రామాల ప్రజలకు మిగతా మండలాల వారికి ఇచ్చిన విధంగా జీవనభృతి 4800 రూపాయలు ఇవ్వాలన్నారు. యటపాకమండలం లోని పోలవరం ప్రాజెక్టు ముంపు భూములకు, గ్రామాలకు కాంటూరు తో సంబంధం లేకుండా పరిహారం ఇవ్వాలని డిమాండ్ ఛేశారు. అంతే కాకుండా కొత్త పింఛన్ లు ఇవ్వాలని, ఇటివల కాలం లో మరణించిన అర్హులైన వారందరికీ చంద్రన్న భీమా వెంటనే అందించాలన్నారు. నాలుగు మండలాల్లో ఉపాధి హామీ పథకం లో కొత్తగా cc రోడ్లు డ్రైన్లు మంజూరు చేయాలనీ తెలిపారు. సచివాలయం జూనియర్ లైన్ మెన్ లను విద్యుత్ అధికారులు పంచాయతీ పనులు వీధి లైట్లు, మోటార్ ల పనులకు పంపడం లేదని, సర్పంచ్ లు గ్రామస్థులతో మాటలు పడుతున్నారని, ఈ విషయాన్ని త్వరలో పీవో దృష్టికి తీసుకొని వెళతామన్నారు. ఎంపీటీసీ కంటే రాజు మాట్లాడుతూ ఎంపీటీసీ పనులకు సంబందించిన అనుమతులు ఇవ్వకుండా ఎంపీడీఓ కార్యాలయం అధికారులు అలసత్వం వహిస్తున్నారని వెంటనే అనుమతులు ఇవ్వాలని లేదంటే ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో గన్నవరం సర్పంచ్ గడ్డం భద్రమ్మ, వల్లభనేని సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి యాలిశాల నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు వైద్యశిబిరాలు



రాజవొమ్మంగి అక్టోబర్, 25, ప్రభాతవార్త

శుక్రవారం రత్నాలపేట, మారేడు బాక గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో వైద్యశిభిరాలను నిర్వహించారు. జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారి డా.నాగార్జున 77 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం.ఎల్.హెచ్.పి. సరస్వతి, హెచ్.వి.రమణ, హెల్త్ అసిస్టెంట్ రాజబాబు, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు 'ఆశ్రమ' విద్యార్థి

కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి అండర్ -14 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్ లో మండలంలోని నడింపాలెం ఆశ్రమ బాలుర పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ముచ్వల చందు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర, పిఈటీ శోభన్ బాబు తెలిపారు. ఏ ఎల్ పురం హై స్కూల్ లో శుక్రవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా16నియోజక వర్గాల నుంచి వాలీబాల్ పోటీలకు సెలక్షన్స్ నిర్వహించగా తమ పాఠశాల నుంచి చందు అనే విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలియజేసారు. కాగా ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

### వేములపూడి సామిల్లుపై స్టేట్ విజిలెన్స్

## అటవీశాఖాధికారులు దాడులు



నర్సీపట్నం అక్టోబర్, 25 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి శ్రీనివాస సామిల్లుపై స్టేట్ విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు.అక్రమంగా కలప నిలవచేసి కటింగ్ నిర్వహిస్తుండగా రాష్ట్ర అటవిశాఖ విజిలెన్స్ అధికారులు మెరుపు దాడి చేసి కలప స్వాధీనం చేసుకుని మిగిలిన సీజ్ చేశారు, అనంతం విద్యుత్ శాఖ అధికారులు కు ఫిర్యాదు చేసి విద్యుత్ కలెక్షన్ నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసారు.కోటవురట్ల మండలం అన్నవరం సామిల్లులో అక్రమ కలప కోత జరుగుతుందని స్టేట్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు స్టేట్ విజిలెన్స్ డీఎఫ్వో ధర్మరక్షిత్ సిబ్బందితో కలిసి ఈ నెల 22న దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే.ఆ మిల్లులో కలప అక్రమ నిల్వలు లేవని అధికారులు గుర్తించగా, ఇందులో భాగంగా వేములపూడి శ్రీనివాస సామిల్లుపై గురువారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిం చారు.అక్రమ కలప కోస్తుండగా ఫారెస్ట్ విజిలెన్స్ అధి కారులు పట్టుకున్నారు. కలపను స్వాధీనం చేసుకుని, మిల్లులోని పనులు నిలిపివేశారు.

## రామారావుపేటలో కల్వర్టు నిర్మాణ పనులకు శ్రీకారం

నర్సీపట్నం అక్టోబర్, 25 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావు పేటలో కల్వర్టుల నిర్మాణ పనులు శు క్రవారం ప్రారంభమయ్యాయి. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులు సుమారు 6 లక్షల రూపాయలతో మూడు కల్వర్లు నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే రామారావు పేటలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ఇన్ చార్జ్ నీటికొండ గోవిందు, జనసేన వార్డు ఇన్చార్జ్ మారిశెట్టి రాజా, టీడీపీ నాయకులు శెట్టి శ్రీను, జనసేన నాయకులు హర్ష, సాయి పాల్గొన్నారు.

## కొయ్యూరు పూర్వపు ఎస్ఐపై సస్పెన్షన్ వేటు



కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త

కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఇటీవల పనిచేసిన ఎస్.ఐ. రామకృష్ణను సస్పెండ్ చేస్తూ డీఐజి గోపీనాథ్ జెట్టి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా, కొయ్యూరు పోలీస్ స్టేషన్కు చెందిన ఎస్ఐ కె.రామ కృష్ణ గంజాయి వ్యాపారులతో కుమ్మక్కయ్యారనే కారణంగా సస్పెన్షన్కు గురయ్యారు.ఈ ఏడాది జూలై 4 వ తేదీన 20 కిలోల గంజాయితో ముగ్గురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేయకుండా, గంజాయి స్వాధీనం చేయకుండా, నిందితుల నుండి ఆన్లైన్ చెల్లింపుల ద్వారా రూ.1,25,000/- వసూలు చేసినట్లు వెల్లడైంది.దీంతో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ సమర్పించిన ప్రత్యేక నివేదిక ఆధారంగా, విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కె.రామ కృష్ణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## పెయింటర్ శ్రీను కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం



అరకులోయ, అక్టోబర్, 25 ప్రభాతవార్త

అరకులోయలో పెయింటింగ్ పనిచేస్తూ, అనారోగ్యంతో మృతిచెందిన పెయింటర్ కొర్ర శ్రీను కుటుంబానికి తేజావలి పెయింటర్ అసోసియేషన్ (సి ఐ టి యు ) 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించింది. అరకులోయ సి కాలనీ చెందిన కొర్ర శ్రీను పెయింటర్, అనారోగ్యంతో శు క్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తేజావలి పెయింటర్ అసోసియేషన్ (సిఐటియు) శ్రీను కుటుంబాన్ని పరామర్శించి, 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, యూనియన్ అధ్యక్షులు కొండలరావు, కార్యదర్శి దాసు, గోపి, రాజేంద్ర సుంకరమెట్ట ప్రెసిడెంట్ చిన్న బాబు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరావు మాట్లాడుతూ శ్రీను సిఐటియు భవన నిర్మాణ రంగంలో చురుకుగా పనిచేసేవారిని, కరోనా సమయంలో ప్రజలను చైతన్యం చేయడంలోనూ, సహకారం అందించడంలోనూ ముందుండేవాడని తెలిపారు. సంఘానికి శ్రీను మరణం తీరనిలోటని అన్నారు. వారి కుటుంబానికి సంఘంతో పాటు సిఐటియు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వీర్రాజు, సుధా, అప్పారావు, తదితరులుసభ్యులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ




నక్కపల్లి, అక్టోబర్, 25, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో పదవతరగతి చదువుతున్న విద్యార్థుల కు పాఠశాల ఉపాధ్యాయులు పదివేల రూపాయల ఆర్థిక సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు హెచ్ఎం. సి.హెచ్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పాఠశాల లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్న కారణంగా పదవతరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామన్నారు. ఏడు సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, రమేష్ బాబు,చిన్నారావు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌కు గురికావద్దు.. మత్తుకులోను కావద్దు..!

### కాకరపాడు గురుకుల కళాశాల విద్యార్థులకు పోలీస్ క్లాస్



కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త

యువత సైబర్ నేరాలకు గురి కావద్దని, అలాగే పాల్పడవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మండలంలోని కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులకు కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ, ఇతర సిబ్బంది హితబోధ చేశారు. జీవితంలో విద్యార్థి దశ, అందునా టీనేజ్ దశ జీవితములోని దిశను మారుస్తాయని, ఈ దశలో యువత నడిచిన మార్గాన్ని బట్టి జీవితంలోని భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, కావున ఈ దశలోనే యువత సన్మార్గంలో నడిచి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎట్టి పరిస్థితులలో సైబర్ జోలికి పోకుండా, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ముందుకు నడిచి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కృషి చేయాలని హితబోధ చేశారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు

## ఫ్యాన్లు బహూకరణ



రాజవొమ్మంగి అక్టోబర్, 25, ప్రభాతవార్త

తాము చదివిన పాఠశాలకు గుర్తింపుగా కనీస సౌకర్యం కల్పించాలని పూర్వ విద్యార్థులు ముందడుగు వేశారు. జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1984.85 సం. పదోతరగతి విద్యార్థులు పాఠశాలకు ఫ్యాన్లను బహుకరించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణ దొర, చైర్మన్ అడపా కామేశ్వరరావు చేతులు మీదుగా హెచ్.యం.రాజు కు నాలుగు ఫ్యాన్లను పూర్వవిద్యార్థులు జగన్నాథం, పద్మసుందరి, చిన్నమ్ములు అందించారు. పూర్వవిద్యార్థులు ప్రోత్సాహాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో యం. ఇ.ఓ కె.వి.వి.సత్యనారాయణ దొర, హెచ్.యం.రాజు, పూర్వ విద్యార్థులు కె జగన్నాథం, వి.పద్మసుందరి, చిన్నమ్ములు, శాంత కుమారి, వరలక్ష్మి, సీతామహాలక్ష్మి, సూర్యకుమారి, వీరబాబు, సూర్యనారాయణ, రాజేంద్రప్రసాద్, గవర్రాజు, అప్పారావు, గణపతి, జి.సత్యనారాయణ, కె.సత్యనారాయణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటోమేటిక్ ఫిట్నెస్ సెంటర్ పనులను పరిశీలించిన డీటీసీ ఆదినారాయణ



మాధవధార, అక్టోబర్ 25, ప్రభాతవార్త

విశాఖలో గల గంభీరంలో నిర్మించబడుచున్న ఆటో మేటిక్ ఫిట్నెస్ సెంటర్ ను మరియు ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ పనులను ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోమేటిక్ ఫిట్నెస్ సెంటర్ పనులు, ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ పనులను కూడా త్వరతగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. సిబ్బందితో మాట్లాడుతూ ఆర్థిక లక్షాలను సాధించాలని,ప్రజలకు పారదర్శికంగా నేరుగా మెరుగైన సేవలు అందించాలని తెలియజేసారు.

## 27న బీచ్‌లో "విక్టరీ ఎట్ సి" స్తూపంపై లేజర్ షో నిర్వహణ

### అందరికీ ఆహ్వానం.. ప్రజలందరూ తిలకించండి.. : జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద్ రాజు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)




మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అక్టోబర్ 27 (ఆదివారం) సాయంత్రం 7 గంటల నుండి బీచ్ రోడ్డులో వైఎంసిఎ సమీపాన గల "విక్టరీ ఎట్ సీ" స్తూపముపై సౌండ్ మరియు లేజర్ ప్రదర్శన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజల వీక్షణ కొరకు నిర్వహించడం జరుగునని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం తెలియజేశారు.ఈ లేజర్ షోలో 1971 నౌకాదళం యుద్ధం మరియు విశాఖ నగరం యొక్క పాత్ర, యుద్ధ వీరుల సాహసాలతో పాటు దేశ చరిత్రను తెలిపే విధంగా అద్భుతమైన లేజర్ షో నిర్వహిం చడం జరుగునన్నారు. ఇప్పటికే సెప్టెంబర్ రెండవ తేదీన ట్రయల్ రన్ గా "విక్టరీ ఎట్ సి" స్తూపంపై ఈ లేజర్ షోను ప్రదర్శించడం జరిగిందని, ఇకపై ప్రతి ఆదివారం ప్రజల వీక్షనార్థం ప్రదర్శించడం జరుగుతుందని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. అక్టోబర్ 27, 2024 ఆదివారం సాయంత్రం 7 గంటలకు బీచ్ రోడ్డులో వైఎంసిఏ సమీపానగల విక్టరీ ఎట్ సీ స్తూపం పై ఈ లేజర్ షో ను ప్రదర్శించడం జరుగునని కావున ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ప్రజలందరూ ఈ అద్భుతమైన ప్రదర్శనను తిలకించవలసినదిగా జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ తెలిపారని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు

## పశు గణనతోనే పథకాలు అమలు



ఆనందపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పశు గణన కోసం వచ్చే సిబ్బందికి రైతులు కచ్చితమైన సమాచారం అందించాలని పశు వైద్యాధికారి అనీల్ కుమార్ కోరారు. మండలంలోని లొడగలవానిపాలెం, వేములవలస, గంభీరం, పాలవలస పంచాయితీలలో శుక్రవారం పశు గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ మట్లాడుతూ పశు గణన కార్యక్రమం వచ్చే ఏడాది ఫిబ్రవరి 8 వరకూ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి ఇంటిని సందర్శించి వారికి ఉన్న పశువులు,కుక్కలు, కోళ్లు, పెంపకం పక్షులు వివరాలను సిబ్బంది సేకరిస్తారని వారికి పూర్తి సమాచారం అందించాలని కోరారు. వాటి ఆధారంగానే ప్రభుత్వం పథకాలను అమలు పరుస్తుందని అనీల్ కుమార్ ఈ సందర్భంగా చెప్పారు.

## నీటి సంఘాల ఎన్నికలకు సన్నాహాలు

ఆనందపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ నోటిఫికేషన్ జారీ చేశారు. నెల రోజుల్లో ఎన్నికలను నిర్వహిస్తారు. భీమిలి నియోజక వర్గంలో 16 నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు కసర త్తులు ప్రారంభించారు. ఈ మేరకు ఓటర్ జాబితాలను రూపొం దించడంలో అధికారులు నిమగ్న మయ్యారు. భీమిలి మండలంలోని రాజులు తాళ్ళవలస పెద్ద చెరువు, దాకమర్రిలోని ఇల్లమ్మదేవి చెరువు, కాపులుప్పాడలోని ఓపెన్ హెడ్ ఛానల్ కు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పద్మనాభం మండలంలోని పాండ్రంగి దివాన్జీ కాలువ, కురపల్లి ఛానల్, పోట్నూరు నూకాంబికా చెరువు, మద్ది రాజు, వెంకట పతిరాజు చెరువు, పాండ్రంగి కాటమయ్య చెరువు, కోరాడలోని కృష్ణం రాజుచెరువు, గండవరంలో కర్రివాని చెరువు, నరసింహ రాజు చెరువు, పెంటలో గుండం చెరువుకు ఎన్నికలు నిర్వహిస్తారు. అలాగే ఆనందపురం మండలంలోని గంభీరం రిజర్వాయర్, గుడిలోవ ఛానల్, కుసులువాడ లోని పల్లి చెరువు, సోంట్యాంలోని పెద్ద చెరువుకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 6న ఓటరు జాబితాను విడుదల చేసి 11వ తేదీ వరకూ అభ్యంతరాలు స్వీకరిస్తారు. 13న తుది జాబితాను ప్రకటించి 21 నుంచి 23 వరకూ నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తారు.

## వాణిజ్య దుకాణాల టెండర్లు షురూ..

### వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో వచ్చె నెల 11న టెండర్ -ఈఎండి రూ. 20వేల నుండి రూ.50 వేలకి పెంపు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

ఎండాడ (సాగర్‌నగర్)లో ఇస్కాన్ టెంపుల్ ప్రక్కనే వున్న ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ భవనంలో మెదటి, రెండవ అంతస్తులోని ఆఫీసు స్థలములు నెల సరి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై ఇచ్చుటకు ఇంకా కొన్ని ఆఫీసు స్థలములు బహిరంగ వేలం పాట ద్వారా అద్దెకు ఇవ్వదలుచుకున్నట్టు వీఎంఆర్డీఏ సెక్రెటరీ తెలిపారు. వీటి పూర్తి వివరములు అనగా విస్తీర్ణము, అద్దె, వి.యం.ఆర్.డి.ఏ అప్సెట్ ధర మొదలగునవి విఎం ఆర్డీఏ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.విఎంఆర్డీఏ.జివోవి.ఇన్ నందు చూసుకోవచ్చన్నారు. ఈ ఆఫీసు స్థల ములు యదాతథంగా 3సం.ల కాల పరిమితి కొరకు నెలసరి అద్దె ప్రాతిపదికపై వేలం వేయబడుతుం దన్నారు. ఆశక్తిగల వారు, ధరఖాస్తులను వి.యం.ఆర్.డి.ఏ వెబ్ సైట్ నందు గాని లేదా వి.ఎం.ఆర్. డి.ఎ కార్యాలయము (8వ అంతస్తు) రెవిన్యూ విభాగం నందు గాని తీసుకోవచ్చునన్నారు. ధరఖాస్తుతో పాటుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (వీఎంఆర్డీఏ బ్రాంచ్) సిరిపురం లో ధరఖాస్తు రుసుము ఒక్కింటికి రూ.2 వేలు చలానా రూపములో చెల్లించి, ధరావత్తు సొమ్ము ఒక్కింటికి రూ.50 వేలను ది మెట్రో పాలిటన్ కమీషనర్, వి.యం.ఆర్.డి.ఏ, విశాఖపట్నం పేరున డి.డి. తీసుకొని, పూరించిన ధరఖాస్తు, చలానా, డి.డి. లు మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కార్యాలయములో (8వ అంతస్తు)లో వచ్చే నెల 8వ తారీఖు సాయంత్రం 5 గంటల లోపు ఇవ్వలన్నారు. వచ్చే నెల 11న ఈ టెండర్లను వుడా చిల్డ్రన్ ఏరీనాలో నిర్వహిస్తామన్నారు.

## ఐటీ సెజ్‌లో సెక్యూరిటీ ఆడిట్‌ను నిర్వహించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఐటీ సెజ్‌లో శుక్రవారం సీపీ శంఖబ్రత బాగ్చి సెక్యూరిటీ ఆడిట్‌ను నిర్వహించారు.ఐటీ సంస్థల ప్రతినిధులు, ఏపీఐఐసీ, జీవీఎంసీ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్న ఈ సెక్యూరిటీ ఆడిట్‌లో ఐటీ సంస్థలు నగరంలో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్న నేపథ్యంలో సదరు ప్రాంతాల లో భద్రతకు తీసుకోవలసిన చర్యలపై, అనుసరిం చవలసిన ముందస్తు చర్యలపై అన్ని శాఖలు చర్చించి తగు నిర్ణయాలు తీసుకున్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి నిర్వహణా, లైటింగ్‌లేని ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాటు, పొదలు తొలగించి అన్ని ప్రాంతాలను విజిబుల్‌గా కనిపించేలా చేయడం, 24/7 పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించడం వంటి పలు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

## నర్సీపట్నంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తనిఖీలు



నర్సీపట్నం అక్టోబర్, 25 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం పోలీస్ స్టేషన్ సిఐ గోవిందరావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం టౌన్ పోలీస్ వారు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో ప్రయాణికుల లగేజ్, ఆర్టీసీ పార్సెల్లు తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ గోవిందరావు మాట్లాడుతూ గంజాయి తదితర మత్తు పదార్థాలు రవాణా అరికట్టడానికి తనిఖీలు నిర్వహించినామని తెలిపారు ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ప్రతిచోట నిఘ పెంచామని తెలిపారు.ఎవరికైనా గంజాయి గురించి సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు ఈ తనిఖీలలో సిఐ గోవిందరావు SI రమేష్గా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్డామినల్ సర్జరీ ప్రక్రియతో సుఖవైన ప్రసవం



జగదాంబ,అక్టోబర్ 25, ప్రభాతవార్త

విశాఖ నగరానికి చెందిన 34 సంవత్సరాల మహిళకు గతంలో అనేకసార్లు అబార్షన్లు, రెటినోపతితో బాధపడుతున్న ప్రీమెచ్యూరిటీ ప్రసవం జరిగింది.ఇవన్నీ కూడా రెండుసార్లు విఫలమైన యోని ఎస్సెర్లేజ్ తో జరిగింది.ఇది గతంలో అనేక గర్భధారణ నష్టాలకు దారితీసింది. డాక్టర్ కిరణ్మయి గొట్టాపు నేతృత్వంలోని వైద్యబృందం సమస్యను పరిష్కరించడానికి ఇన్వాసివ్ రోబోటిక్ సహాయక అబ్డామినల్ సర్జరీ ప్రక్రియతో గర్భం సజావుగా సాగింది. మెడికవర్ హాస్పిటల్లో ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చింది.ఇది బలహీనమైన గర్భాశయం ఉన్న మహిళల్లో గర్భధారణ నష్టాన్ని నివారించడానికి ఉపయోగించే అతి తక్కువగా చేయబడే ఇన్వాసివ్ సర్జికల్ టెక్నిక్ అని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కిరణ్మయి గొట్టాపు తెలిపారు. ఇది పిండం పుట్టేవరకు ఎటువంటి సమస్యలు లేకుండా గర్భం లోపల సురక్షితంగా ఉండటానికి సహాయపడుతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన, మెరుగైన చికిత్స పద్ధతులతో చికిత్సనందించేందుకు మెడికవర్ ఆసుపత్రి ఇరవై నాలుగు గంటలు అగ్రగామి వైద్యబృందం అందుబాటులో ఉంటుంది.రోగులకు ఎటువంటి ఇబ్బంది కల్గించని రీతిలో ప్రపంచశ్రేణి వైద్య సదుపాయాలతో కూడిన మెరుగైన చికిత్స అని తెలిపారు.

## తెలుగు సినీపరిశ్రమ రాష్ట్రానికి తరలిరావలనే ప్రకటనపై హర్షం

-ఏపీ ఫిల్మ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్ కంచర్ల



విశాఖపట్నం ,అక్టోబర్ 25, ప్రభాతవార్త

తెలుగు సినీ పరిశ్రమ ఏపీకి తరలిరావాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేసిన ప్రకటనపై ఏపీ ఫిల్మ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత నిర్మాత డా.కంచర్ల అచ్యుతరావు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి సినీ పరిశ్రమ రావడం ఇక్కడి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లోని సినిమాల నిర్మాణాలు జరగడం వలన రాష్ట్రంలోని కళాకారులకు, సినీ పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు కూడా సినీ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తనకి హామీ ఇచ్చిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రానికి సినీ పరిశ్రమ రావడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయ్యే అవకాశం వుంటుందన్నారు. తద్వారా రాష్ట్రంలోని సినీ నిర్మాతలు సినిమాలు నిర్మించడానికి మరో రాష్ట్రానికి వెళ్లే ఇబ్బందులు కూడా తప్పుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ జిల్లాలోని చాలా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నింటిని ప్రత్యేక కోణంలో తమ సినిమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేపడతామని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వంలో సినీ పరిశ్రమకి మంచిరోజులు వస్తాయనే నమ్మకం ముఖ్యమంత్రి ప్రకటనతో బలం చేకూరిందని కంచర్ల అచ్యుతరావు స్పష్టం చేశారు.

## ప్రపంచ అయోడిన్ దినోత్సవ వారోత్సవాలు నిర్వహణ



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు

మధురవాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం 2024నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు అధ్యక్షతన జిల్లా ప్రోగ్రాం అధికారులు ఈనెల 21వ తేదీన ప్రపంచ అయోడిన్ దినోత్సవ వారోత్సవాలు ఈనెల 21నుండి 27వరకు ప్రారంభమయ్యాయి.ఈ వారోత్సవాల్లో భాగంగా విశాఖ జిల్లాలో ప్రతీ స్కూల్ నందు మంచి ఆరోగ్యం కొరకు రోజుకు ఒకస్పూన్ కంటే ఎక్కువగా అయోడిన్ ఉప్పు వాడరాదని తెలిపారు. ఈసందర్భంగా డా. విశ్వనాధం వాంబే కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో సునీల్ శర్మ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించారు. విశాఖ జిల్లా అదనపు అయోడైజ్ ఉప్పు ఉపయోగాలను వివరించారు. అయోడైజ్ ఉప్పునే వాడండి. పిల్లల శారీరక మానసిక ఎదుగుదల ఉప్పునే వాడండి మీరు తినే ఆహారంలో అయోడిన్ లోపం ఉన్నట్టు అయితే గర్భిణీ లలో గర్భస్రావం, మృత శిశు జననాలు, నెలలు నిండకుండా ప్రసవం జన్మించిన పిల్లలలో పుట్టుకతో లోపాలు సంభవించవచ్చు, మనం తినే ఆహారంలో అయోడిన్ లోపిస్తే పిల్లలలో మరుగుజుతనం, బుద్ధి మాంద్యం చెవుడు మూగ వంటి వైకల్యములు సంభవిస్తాయి. అందుకే ఎప్పుడూ అయోడిన్ గల ఉప్పునే వాడండి అని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్ వి సమత, ఇతరప్రోగ్రాం అధికారులు వాంబే కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.సుస్మిత, ఇతర ఆరోగ్య సిబ్బంది నాగభూషణం ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఉర్రూతలూగించిన 'గీత్ సంగీత్' సినీ సంగీత విభావరి



జగదాంబ,అక్టోబర్ 24, ప్రభాతవార్త

గీత్ సంగీత్ సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయం హాల్లో సంస్థ అధ్యక్షుడు, గాయకుడు మాజీ డిసిపి మహమ్మద్ఖాన్ ఆధ్వర్యంలో 'మక్కలతో చెప్పాలని ఉంది' శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని ఉర్రూతలూగించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎసిపి లక్ష్మణరావు హాజరై మాట్లాడుతూ విశాఖ కళాకారులకు నిలయం అనే దిశగా గాయని, గాయకులు ఎంతో మధురంగా ఆలపించారన్నారు. ఈ సందర్భంగా మాజీ డిసిపి, గాయకుడు మహమ్మద్ఖాన్ ఆలపించిన సినీ గీతాలు అలరించాయని, ఆయనలో గాయకుడిని చూసి ఆనందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పెమ్మరాజు రామ్, గంటి ఉషా పాడిన 'ఆ మబ్బులెరేలను చూడాలని పిలిచే...అప్పారావు,పావని పాడిన భలే భలే మాగాడివోయ్ ...వెంకటేశ్వరరావు, రంజిత పాడిన ఝుమ్మా ఝుమ్మా కొమ్మల్లో, రంగారావు, లీల పాడిన జామురాతిరి జాబిలమ్మా, రామ్నారాయణ, శైలజామీరజ్ పాడిన ఏమో ఏమో ఇది, వీరేంద్ర పాడిన నమ్మవేమోగాని వంటి గీతాలను గాయని, గాయకులు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.మహ్మద్ ఖాన్,పావని ఆలపించిన 'మక్కలతో చెప్పాలని ఉంది' టైటిల్సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.తొలుత సకల కళాకారుల సంఘం ప్రధానకార్యదర్శి చెన్నాప్రగడ రావు, గీత్ సంగీత్ అధ్యక్షుడు మహమ్మద్ఖాన్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## హత్యకు గురైన దళిత యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

దళిత యువకుడి హత్యకేసులో వెనుక ఎంతటి వారున్నా వారికి శిక్ష పడేలా కూటమి ప్రభుత్వంలో న్యాయం జరగాలని దళితసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు డిమాండ్ చేశారు. ఎన్హెచ్5 రోడ్డులో గల దళిత సేన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ళు దాటినప్పటికి ఇంతవరకు వైసిపి ప్రభుత్వంలో పురోగతి లేదన్నారు. ఈ హత్యకేసు వెనుక మాజీ మంత్రి తనయుడు శ్రీకాంత్ ఉన్నాడని పోలీసులు గుర్తించినట్టు వార్తలు వచ్చాయని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లిపాలెం, వాలంటరీగా చేస్తున్న దళిత యువకుడిని ప్లాన్ ప్రకారం హత్యచేసి తప్పించుకున్నారని, చిరుద్యోగంతో కుటుంబాన్ని పోషిస్తున్న దళిత యువకుడి హత్యతో ఆ కుటుంబానికి పూర్తిగా అన్యాయం జరిగిందని,ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని,ప్రధాన నిందితుడిని అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. దళితసేన నగర అధ్యక్షుడు పువ్వాడ కామేశ్వరరావు, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా, సిటీ సెక్రటరీ పట్నాల రూప్సి దళిత సేన సభ్యులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణులను దేవస్థాన పాలకమండలిలోకి తీసుకుంటున్నందుకు కృతజ్ఞతలు

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్, మంత్రివర్గానికి జిల్లానాయి బ్రాహ్మణ సంఘం తరుపున సంఘం అధ్యక్షుడు నరవ పైడిరాజు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో అన్ని కార్పొరేషన్లద్వారా మరిన్ని పదవులు రావాలని ప్రభుత్వాన్ని అతి త్వరలో కోరుతామన్నారు. నాయిబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని, ఆర్థికంగా ఎదగాలని, సమాజంలోమన కులం వారికి గౌరవం ఉండేటట్టు తీర్మానం చేసినందుకు కూటమి ప్రభుత్వ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని నాయిబ్రాహ్మణులకు మీ వెనుకే ఉంటామని హామీ ఇచ్చారు.

## సాలూరి, కోటి స్వరబాణీలు చిరస్మరణీయం



జగదాంబ,అక్టోబర్ 25, ప్రభాతవార్త

సాలూరి స్వరబాణీలు చిరస్మరణీయమని ఎసిపి నార్నె నరసింహమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం అక్కయ్యపాలెంలో గల స్వరరాయ స్టూడియోలో జరిగిన ఫ్యామిలీ మెలోడీస్ ఆధ్వర్యంలో సినీ సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు, కోటి స్వరపరచిన చిత్రగీతాలతో 'ఏమని పాడెదనో' శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. విశ్వప్రసాద్,కోమలిపాడిన ఒక పూల బాణం, శివ నారాయణ, లక్ష్మీసౌక్యర పాడిన గుమ గుమాయించు కొండెం,శ్యామ్సుందర్,రమాదేవి పాడిన చిలిపి నవ్వుల నిను చూడగానే రాంబాబు, పూర్ణిమ పాడిన ఉన్నమాట చెప్పలేవా, ఎస్ఎస్ఎన్ రాజు కృష్ణవేణి పాడిన ప్రియా ప్రియతమా రాగాలు, ఎస్ ఎస్ రావు,ఉత్తేజ్య పాడిన గోరువెచ్చని సూరీడమ్మ,పాడిన ఏ చోట ఉన్నా తదితర సినీ గీతాలు ఆలపించి శ్రోతలను ఆకట్టుకున్నారు.ఎసిపి నరసింహమూర్తి సాలూరి, కోటి చిత్రపటాలపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నాప్రగడ అధ్యక్షతవహించగా, గాయని, గాయకులు విశ్వప్రసాద్, శివనారాయణ, కళారంగ సేవకులు కొణతాలరాజు పాల్గొన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా డబుల్ఇస్మార్ట్

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వస్తుంది.డైనమిక్ పూరి జగన్నాథ్ డైరెక్షన్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన డబుల్ ఇస్మార్ట్ సినిమాను ఆదివారం సాయంత్రం వరల్డ్ టెలివిజన్ప్రీమియర్ గా అందిస్తోంది. పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్బుల్ చుట్టూ తిరుగుతుంది. అతను గ్లియోమా నిర్ధారణ ఆయన తర్వాత మరణం నుంచి తప్పించుకోవడానికి ఆరాటపడతాడు అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడులో బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒకశాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుతుంది. ఈఅన్వేషణలో హైదరాబాద్లోని శంకర్ సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్ బుల్ మెమరీ ట్రాన్స్ఫర్ జరుగుతుందన్నారు. రామ్పోతినేని కావ్య థాపర్ జంటగా నటించిన సినిమాలు కీలకపాత్రలు పోషించారన్నారు.

## రాష్ట్ర పర్యాటక రంగానికి ..

7వ పేజీ తరువాయి..

సమ్మిట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించడం శుభపరిణామని అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగానికి పరి శ్రమ హోదా కల్పించడం, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. కొత్తపర్యాటక హిత పాలసీ అమల్లోకి రానుం దన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా స్టేక్ హోల్డర్లకు అనుకూలంగా ఉండేలా పాలసీ రూపకల్పన చేస్తున్నామన్నారు. ఈసంద ర్భంగా ఆయన సెప్టెంబర్ 27వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షే త్రంలో రాష్ట్ర ప్రభ/త్వంవ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం లో రాష్ట్ర పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. పర్యాటక అభివృద్ధి కోసం ప్రాజెక్టులతో ముందుకు వస్తే ప్రభుత్వ పరంగా రాయితీలు కల్పిస్తామన్నారు. మొత్తం ఉపాధి కల్పనలో టూరిజం ద్వారా కనీసం 20శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తసీఉకుంటుందన్నారు. వివిధ వర్గాల నుంచి తీసుకున్న సమాచారంతో కార్యాచరణ ప్రారంబించా మన్నారు. కేరళ తరహాలో ఏపీ రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని వనరులున్నాయని అందులో భాగంగా 974కి.మీల సుదీర్ఘతీర ప్రాంతం పదుల సంఖ్యలో బీచ్లు అపార సహజ వనరులు, నదులు చరిత్ర సంస్కృతి, ప్రాచీన ఆలయాలు బౌద్ధారామాలు వన్యప్రాణి, అభయారణ్యాలు జాతీయ పార్కులు ఇలా ఎన్నో విధాలుగా పర్యాటకులను ఆకర్శించే ప్రాంతాలు ఉన్నాయన్నారు. టెంపుల్ ఎకో అడ్వెంచర్ వెల్నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తానున్నామని తద్వారా సత్ఫలితాలు సాదిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ల కృషితో కేంద్రప్రభుత్వం సైతం స్వదేశీ దర్శన, ప్రసాద్ తదితర పథకాలతో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని వృద్ధి చేయడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో బీచ్ టూరిజం అభివృద్ధి చేసి జనవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. సినిమాలు లఘు చిత్రాల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రాచుర్యం కల్పిస్తా మన్నారు. దేశంలో 3వ అతిపెద్ద సముద్ర తీరం ఏపీలో ఉన్నప్పటికీ కేవలం రుషికొండ మాత్రమే బ్లూఫాగ్ బీచ్గా ఎంపికైందని దానితో పాటు అందమైన కాకినాడ సూర్యలంక మైపాడురామాపురం బీచ్ లున్నాయని గుర్తుచేశారు. ఎండోమెంట్ ఫారెస్ట్ టూరిజం మంత్రులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైందని మంత్రి దుర్గేష్ తెలిపారు. టెంపుల్ ఎకో టూరిజం అభివృద్ధికి అవసరమైన సలహాలు తీసుకొని ముందుకెళ్తామన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది అధ్యాత్మిక ప్రాం తాలకు వచ్చే పర్యాటకులేనని ఈక్రమంలో ఉదాహరణకు సింహాచలం, లాంటి ప్రాంతానికి పర్యాటకుడు వస్తే సమీపంలోని లంబసింగ్ అరుకులోయి, మారేడుమిల్లి వంటి ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ లు అభివృద్ధిచేయాలని భావిస్తున్నామని తద్వారా ఆయా ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు మూడు నాలుగు రోజులపాటు ఉండే విధంగా మౌలిక వసతుల కల్పనకుక ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. అదేవిధంగా తొట్లకొండ, శ్యాలిహుండం బౌద్ధారామాలు అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో భాగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో భాగంగా నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ నగరంగా దక్షిణ భారతదేశంలో విశాఖకు చోటు కల్పించడం గర్వించదగ్గ అంశమన్నారు. ఏపీలో సినీరంగం అభివృద్ధి చెందాలని మంత్రి కాంక్షిం చారు. రాష్ట్రంలో ఫిల్మ్ టూరిజం అభివృద్ధి చెందేందుకు మంచి అవకాశాలున్నాయని ఈ సందర్భంగా వివరించారు. చిత్రపరిశ్రమ అభివృద్ధికి విశాఖ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. విశాఖలో షూటింగ్స్ కోసం సింగిల్ విండో సిస్టం తీసికొస్తామన్నారు. ఏ పాలసీలు అమలు చేస్తే బాగుంటుందో సూచించాలని సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ను కోరారు. పీపీపీ విధానంలో మందుకెళ్లి అభివృద్ధి చేసుకుందామని సూచించారు. ఈ విషయంపై విజయవాడలో సమావేశం ఏర్పాటు చేసు కొని చర్చిద్దామన్నారు. సినిమా ఇండస్ట్రీ కోరిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసికుంటా మన్నారు. ప్రోత్సా హం అందిస్తామన్నారు.ఏపీ టూరిజం మరింత వృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్త చేశారు. రుషికొండ భవనాలను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై నెలరోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎం శ్రీభరత్, సురేష్ ప్రొడక్షన్స్ సీఈవో సిని నిర్మాట దగ్గుబాటి సురేష్బాబు, సీఐఐ విశాఖచైర్మన్ రాజేష్ గ్రంధి, సీఐఐ విశాఖ వైస్ చైర్మన్ వి అజయ్ కుమార్, సీఐఐ టూరిజం ప్యానెల్ కన్వీనర్ రాజీ ఇందుకూరి, జేఎల్ఎల్ ప్రతినిధి జెర్రి కింగ్సె సీనియర్ డైరెక్టర్ ఎస్ రాబిన్, సీఐఐ ప్రతినిధులు వి మురళీకృష్ణ, ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్ రాజారెడ్డి, ఇమాజిక్ వరల్డ్ ఎంటర్టైన్ మెంట్ లిమిటెడ్ సీఈవో ధీమంత్బక్షి, హాలిడుస్ బిజినెస్ యాత్రా ఆన్ లైన్ లిమిటెడ్ సీఓఓ క్రిషన్సింగ్, హాలిడే వరల్డ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ మోహన్ బుక్ హై షో వర్ధన్ సిగటాపు, నీతి ఆయోగ కన్సల్టెంట్ మనేంద్రజైన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర చెస్ పోటీలకు ఎంపికైన బాలికకు కర్రి సాయికృష్ణ అభినందన

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి ఆడారి మౌనిక అన్నపూర్ణ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలో మౌనిక పాల్గొననుంది మౌనిక మంచి ఫలితం సాధించి మునగపాకకు మంచిపేరు తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, పాఠశాల చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు, మునగపాక గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామూర్తి విల్లూరు నర్సింగరావు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే ఉన్నత గుర్తింపు

7వ పేజీ తరువాయి..

ఉన్నందుకు క్రమశిక్షణ సమయపాలన ఎక్కువగా అలవాటు చేసుకునే వారన్నారు. జీవితంలో పైకి రావాలంటే తల్లిదండ్రులు తమకు విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిన అధ్యాపకులను గౌరవించాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలు, కళారంగం, వ్యక్తిగత నైపుణ్యం ఎప్పటికప్పుడు పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. డి సరోజ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థులు దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. తదుపరి ఫ్రెషర్స్ డే వేడుకలన్నారు. తదుపరి ఫ్రెషర్స్ డే వేడుకలు సందర్భంగా విద్యార్థి విద్యార్థులు నిర్వహించిన కబడ్డీ కో కో క్రికెట్, ప్రత్యేక వంటలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు టీమ్లకు బహుమతులు మెడల్స్ సర్టిఫికేట్లను ముఖ్య అతిధి చేతుల మీదుగా ప్రధానోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

7వ పేజీ తరువాయి..

నాకు అనుబంధం ఉంది నేను ఆంధ్ర మెడికల్కళాశాలలో ఎంబిబిఎస్ చదవుకున్నాను. నాపై పెట్టిన బాధ్యతలను అధిస్టానం ఆదేశాల ప్రకారం నిర్వర్తిస్తాను. గత వైసీపీ ప్రభుత్వంలో విధ్వంసకరపాలన జరిగింది. నాయకులు విశాఖను దోచుకున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము అని అన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలనను అంతం చేయడానికి కొందరు నాయకులు త్యాగాలు చేశారు. మూడు పార్టీలలో కష్టపడి పనిచేసినవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం రాష్ట్రానికి మెండుగా ఉందన్నారు.గతంలో విశాఖనుంచివెళ్ళిపోయి లులు మహల్ కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో మరలా తిరిగి వస్తుందని తెలిపారు. జగన్మోహన్రెడ్డి గత ఐదు సంవత్సరాలలో పంచాయితీలకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు అని అన్నారు. సర్పంచ్ ల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం వైఫల్యాల వలన ఇప్పటికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిన్న జగన్ గుర్ల వచ్చారు. ఆ పాపం జగన్ ది... ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా ప్రతిపక్ష హోదాలో ఉన్నట్లు జగన్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్రెడ్డి రానున్న ఎన్నికలలో ఇప్పుడు వచ్చిన 11సీట్లు కూడా రావు అని ఆక్షేపించారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ఆడపిల్లల కోసం మాట్లాడుతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎప్పుడూ పరదాల మాటునే పర్యటనలకు వచ్చేవారు. వైసీపీ పార్టీని విడిచిపెట్టి ఒక్కొక్కరు బయటకు వస్తున్నారన్నారు. జగన్మోహన్రెడ్డి వేరే పార్టీలతో కలవడానికి తిరుగుతున్నారు. విశాఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం ఆయన జగన్మోహన్రెడ్డి ప్రతిష్టాత్మకమైన ఆంధ్రా విశ్వవిద్యాలయంలో రాజకీయాలు చేసి భ్రష్టు పట్టించారన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాము అని వివరించారు.

## జిల్లా అధికారులతో..

7వ పేజీ తరువాయి..

రామకృష్ణ బాబు పంచకర్ల రమేష్బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎం హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ సంఖ్రబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, వీఎంఆర్డిఏ కమిషనర్ కెఎస్ విశ్వనాథన్, డిసిపి అజిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్కుమార్, విశాఖ భీమిలి ఆర్డీవోలు, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొని రా ష్ట్ర అంశాలుపై సమీక్షించారు.

## కేదార విశాల్ మోగా మార్ట్ ఫైల్స్ పేపర్లను సెబీతో ప్రమోట్

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కేదార్ ప్రమోట్ చేసిన సూపర్మార్ట్ మేజర్ విశాల్ మెగా మార్ట్ తన అప్డేటెడ్ డ్రాఫ్ట్ పేపర్లను క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ కోసం రూ.ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్లను దాఖలు చేసింది. 10ఒక్కొక్కటి కలిపి రూ. ప్రమోటర్ సమయత్ ద్వారా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 8వేల కోట్లు సేవలు ఎల్ఎల్పీ ప్రస్తుతం, గురుగ్రామ్ ఆధారిత సూపర్మార్ట్ మేజర్లో సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్పి96.55శాతం వాటాను కలిగి ఉంది విశాల్ మెగా మార్ట్ రహస్యఆఫర్ డాక్యుమెంట్ను సెప్టెంబర్ 25, 2024 న సెబీ ఆమోదించిన తర్వాత అప్డేట్ చేయబడిన డ్రాఫ్ట్ ఫైలింగ్ వస్తుంది కంపెనీ గోప్యమైన ప్రీ ఫైలింగ్ మార్గ ద్వారా జూలైలో తన ఆఫర్ పత్రాన్ని దాఖలు చేసింది. చివరగా, పబ్లిక్ వ్యాఖ్యల కారణంగా మార్పులను చేర్చిన తర్వాత, కంపెనీ డిఆర్హెచ్పిని నవీకరించాలి. విశాల్ మెగా మార్ట్ భారత దేశంలోని మధ్య దిగువ, మధ్య ఆదాయ వినియోగదారులకు అందించే వన్ స్టాప్ డెస్టినేషన్ ఉత్పత్తి శ్రేణిలో అంతర్గత, థర్డ్ పార్టీ బ్రాండ్లు ఉన్నాయి.

## అమెజాన్ డాట్ ఇన్లో ప్రైస్ క్రాష్ స్టోర్ డీల్స్

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ముగుస్తున్న నేపథ్యంలో శ్రేణులలో ఉత్తేజభరితమైన చివరి నిమిషం డీల్స్ కొన్నింటిని మీరు పొందడానికి ఇది సమయం. అమేజాన్ డాట్ ఇన్ శ్రేణులలో ఉత్తేజభరితమైన గొప్ప ఆఫర్లు పెద్ద ఆదాలు బ్లాక్ బస్టర్ వినోదం, ఉత్పత్తి విడుదలలతో పండుగ సీజన్ అందిస్తోంది. ప్రైస్ స్టోర్గా కస్టమర్లు శామ్ సంగ్, రెడ్మీ, వన్ప్లస్, ఐక్యూఓఓ, సోనీ ప్లే స్టేషన్ ఫెరేరో రోషర్, ఫిలిప్స్ యాపిల్ డెల్, ఐఎఫ్బి ఉపకరణాలు టమ్మీ హిల్ఫిగర్, యుఎస్ పోలో అస్సోసినేషన్ బజాజ్ అప్లైయెన్సెస్ బోట్ సహా బ్రాండ్స్ నుంచి ఉత్తేజభరితమైన ఆఫర్లు అందిస్తున్నారు. కస్టమర్లు ఐసీఐసీఐ బ్యాంక్, ఏక్సిస్ బ్యాంక్ ఐడిఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్, బాబ్ కార్డు హెచ్ఎస్ బీసీ కార్డ్స్ పై 10శాతం తక్షణ డిస్కొంట్ పొందవచ్చు అమేజాన్ పే బంపర్ రికార్స్ ను అమేజాన్ పే బంపర్ రికార్డ్స్ను తమ 1వ, 5వ, 10వ 15వ యుపిఐ లావాదేవీలతో రూ.10వేల వరకు రివార్డ్స్ను సంపాదించవచ్చు అక్టోబర్ 29, 2024 న అమేజాన్ ఇండియన్ ఫెస్టివల్ ముగుస్తుంది.

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి

7వ పేజీ తరువాయి..

చొక్కా చిన్న తదితరులు జిల్లా ఇన్చార్జి బాల వీరంజనేయస్వామికి సమస్యలపై వినతి పత్రం అందజేశారు ఈసమస్యలను దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కూడా తెలియ జేశారు. మత్స్యవేట బంవ్ సమయంలో మత్స్యకారుల భరోసా కింద ఒక్కొక్కరికి 20వేలు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈసీజన్లో ఎనిమిది బోట్లు నీట మునగడం కాలిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం బాధిత బోటు యాజమానులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. రెండునెలలుగా తుఫాన్లు పట్టిపీడిస్తున్న నేపథ్యంలో బోట్లు వేటకు వెళ్లలేదని మత్స్యకారులు ఉపాధికి దూరమయ్యారని జీవనోపాధిగా బియ్యం అందజేయాలని కోరారు. బోట్లకు సుమారు మూడు కోట్ల రూపాయల ఆయల్సబ్సిడీ ప్రభుత్వ బకాయి పడి ఉందని ఆ మొత్తం విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని డోల బాల వీరాంజనేయ స్వామి హామీ ఇచ్చారు.

## మంత్రి బాలాంజనేయ స్వామిని..

7వ పేజీ తరువాయి..

ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రసంగిస్తూ రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధి పై దృష్టి సారించాలని కోరారు. సౌత్లో అనేక కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈకార్యాలయంలో టీడీపీ పెద్దలు, ఎంపీలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, వివిధ హోదాల్లో వున్న కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## టొయోటా రూమియన్ లిమిటెడ్ ఫెస్టివల్ ఎడిషన్ పరిచయం చేసిన టీకేఎం

అల్లిపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కార్ల కొనుగోలుదారుల కోసం ఈ పండుగ సీజన్ ను ప్రత్యేక ంగా మలుస్తూ టొయోటా కిర్లోస్కర మోటర్ ఈరోజు ఫెస్టివ్ ఎడిషన్నను పరిచయం చేసింది. ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీ ప్యాకేజీలను కలిగి ఉన్న ఈ లిమిటెడ్ ఎడిషన్ సీజన్ ను చక్కగా ఆకర్షణీయమైన శైలిలో జరుపుకోవడానికి సరైన మొబిలిటీ ఎంపికగా నిలుస్తుందని టికేఎం ప్రాంతీయప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు రూమియన్ ఈ పండుగ ఎడిషన్, అన్ని గ్రేడులలోఅందుబాటులో ఉంది, కస్టమర్లు ప్రీమియం అనుభవాన్ని ఆస్వాదిస్తున్నారని నిర్ధారిస్తూ రూ.20, 608 విలువైన డీలర్ ఫిట్టేడ్ టిజిఎ ప్యాకేజీతో వస్తుందన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
చిప్పాద బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 91591 31459.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినప్పటికీ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 22-11-2024 శుక్రవారం మ. 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిప్పాద బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి ప్రత్యామ్నాయంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
| --- | --- | --- |
| 294016540002401 | శ్రీ ప్రదీప్, తండ్రి: ప్రభాకరన్, ఒలికల్, పిటుంపరపి.ఒ., పదనెక్కార-689662 | 33.50 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 22-11-2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "చిప్పాద బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 25.10.2024 సం/- బ్రాంచ్ మేనేజర్



**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, **MATOORI PRAJNA** D/O MATOORI LAXMANA RAO, previously called GORZILLA PRAJNA R/O 30-46-15/2, LAXMIPURAM COLONY, VADLAPUDI, VIZAG now changed my name from GORZILLA PRAJNA to MATOORI PRAJNA Henceforth I will be called as **MATOORI PRAJNA** (New Name) for all purposes.
**(Ro.28775)**

★ I, **PERUMAL PANDURANGAN** S/O PERUMAL PERUMAL, previously called PANDURANGA PERUMAL R/O 13-111/128, 80TH FEET ROAD, CHINA-MUSHIDIVADA, VIZAG now changed my name from PANDURANGA PERUMAL to PERUMAL PANDURANGAN Henceforth I will be called as **PERUMAL PANDURANGAN** for all purposes.
**(Ro.No.28825)**

★ I, **ARIPILLI GOVIND RAO** S/O ARIPILLI VENKATA RAO, previously called ARAPILLI GOVINDA RAO R/O 44-45-3/12, NARENDRA NAGAR, THATICHETLAPALEM, VIZAG now changed my name from ARAPILLI GOVINDA RAO to ARIPILLI GOVIND RAO Henceforth I will be called as **ARIPILLI GOVIND RAO** for all purposes.
**(Ro.No.28830)**

★ I, **BATHINA NALINI** W/O JONNA AMAR NADH, previously called JONNA NALINI JEEVANA R/O 3-120/1A, LALITHA NAGAR, DASPALLA LAYOUT, YENDADA, VIZAG now changed my name from JONNA NALINI JEEVANA to BATHINA NALINI Henceforth I will be called as **BATHINA NALINI** for all purposes.
**(Ro.No.28885)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**స్వాధీనత ప్రకటన**
(రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 24.08.2024 నాటికి **రూ. 26,17,559/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల పదిహేడు వేల ఐదు వందల యాభై తొమ్మిది రూపాయలు)** + తేది 24.08.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు): **1) శ్రీ. తులసి జైభీమ్, తండ్రి: తులసి కృష్ణ, డి.నెం. 332/2, ఫ్లాట్ నెం. టి.ఎఫ్.-1, మూడవ అంతస్తు, తులసి హైట్స్, ప్లాట్ నెం-57, ఇందిరాగాంధీ నగర్, ఆదర్శ నగర్, విశాఖపట్నం-530040,** వారిని కోరుతూ **తేది. 24.08.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **24.10.2024** న **నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది 24.08.2024 నాటికి **రూ. 26,17,559/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల పదిహేడు వేల ఐదు వందల యాభై తొమ్మిది రూపాయలు)** + తేది 24.08.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**
జి.వి.ఎం.సి. పరిధి, ఇందిరా గాంధీ నగర్, పాత డైరీ ఫాం దగ్గర, చినగదిలి గ్రామం, మొత్తం స్థలము 242 చ॥గ॥ లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 40.35 చ॥గ॥ లేదా 33.73 చ॥మీ॥ వాటాతో "తులసి హైట్స్" మూడవ అంతస్తులో 950 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాలతో కలుపుకుని) మరియు క్రింది అంతస్తులో 60 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. TF-1. **స్థలానికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 56, **దక్షిణం:** ప్లాట్ నెం. 60, **పడమర:** ప్లాట్ నెం. 58, **ఉత్తరం:** 20 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, పడమర: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, ఉత్తరం: ఓపెన్ టెర్రస్, మెట్లు మరియు లిఫ్ట్.

తేది: 24.10.2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda**
సిరిపురం బ్రాంచ్, 1వ ఫ్లోర్, శ్రావ్య మ్యానర్, విశాఖపట్నం - 530003. ఫోన్: 0891 - 2732865, 2732864, ఇ-మెయిల్: siripu@bankofbaroda.com, www.bankofbaroda.com

**డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: శ్రీ చక్రంతపు సతీష్, కేరాఫ్ : రమణ, 261/1, పరదేశిపాలెం, మధురవాడ, పరదేశిపాలెం, విశాఖపట్నం (అర్బన్), పరదేశిపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 532401. వేరొక చిరునామా: శ్రీ చక్రంతపు సతీష్, ఫ్లాట్ నెం. 304, 2వ ఫ్లోర్, ఆశ్రయం హైట్స్, డి.నెం. 3-42/1, ప్లాట్ నెం. 8, పరదేశిపాలెం, విశాఖపట్నం.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, సిరిపురం బ్రాంచ్, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - టెర్మ్‌లోన్ (బరోడా హోమ్ లోన్ - HSG-LN-EI-NON CAPITALISE) 52270600007096 & టెర్మ్‌లోన్ (బరోడా హోమ్ సువిధ పర్సనల్) 52270600007157 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా **తేది. 20-09-2024**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది: మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది. 18-09-2024** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది. 14.09.2024** నాటికి **రూ. 30,99,221.67** పై (అక్షరాల ముప్పై లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే) + **తేది. 15.09.2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, పరదేశిపాలెం గ్రామం, సర్వే నెం. 68/2ఎ, పట్టా నెం. 272, ప్లాట్ నెం. 8 లోని 885.33 చ॥గ॥లు లేదా 740.225 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 354.13 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా లోని 35.413 చ॥గ॥లు లేదా 29.609 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "ఆశ్రయం హైట్స్" రెండవ అంతస్తు నందు 1000 చ॥అ॥లు బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో మరియు ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 116583P020000698, మున్సిపల్ అసెస్మెంట్ నెం. 1086564803, డోర్ నెం. 3-42/1తో గల ఫ్లాట్ నెం. 304 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఆర్. సాంబశివరావు గారి ప్రహరీ గోడ, **దక్షిణం :** శ్రీమతి సాగరం సరోజ గారికి చెందిన మిగిలిన స్థలం, **పడమర :** శ్రీ ఆర్. రవితేజ గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు :** 96 అ॥లు లేదా 29.26 మీ॥లు, **దక్షిణం :** 83 అ॥లు లేదా 25.29 మీ॥లు, **పడమర :** 96 అ॥లు లేదా 29.26 మీ॥లు, **ఉత్తరం :** 83 అ॥లు లేదా 25.29 మీ॥లు., **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.304 హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, **దక్షిణం :** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం. 303కు మధ్య గల ఉమ్మడి గోడ, **పడమర :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం. 305కు మధ్య గల ఉమ్మడి గోడ.

తేది : 25-10-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

## చిన్నమట్టపల్లి పంచాయతీలోని
# ఇళ్ళకు స్ట్రక్చర్ సర్వే చేయించండి

**- పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌కు వైసిపి నేతల వినతి**

వి.ఆర్.పురం, అక్టోబర్, 25, ప్రభాతవార్త



మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల చింతరేవుపల్లి, గుండుగూడెం, కన్నాయిగూడెం, ప్రత్తిపాక గ్రామాల్లోని ఇళ్ళకు స్ట్రక్చర్ సర్వే చేయించాలని, చిన్నమట్టపల్లి సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టా.రామారావు, ఆ పార్టీ నాయకులు కోటం జయరాజులు పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళ వందన, ఎస్.డి.సి లక్ష్మీపతి లకు వినతి పత్రం అందించారు. ఈ మేరకు శుక్రవారం చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో వారు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళ వందన, ఎస్.డి.సి లక్ష్మీపతి లను కలిసి పై గ్రామాల్లోని పరిస్థితులను వివరించారు. ప్రతి ఏటా పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో, ఇళ్ళు నీట మునిగి, మునిగి ఇళ్ళ స్వరూపం మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్ట్రక్చర్ వ్యాల్యూవేషన్ ప్రక్రియ ఆలస్యం చేస్తే, బాధితులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని వారు అధికారులకు వివరించారు. దీని పై స్పందించిన అధికారులు స్ట్రక్చర్ వ్యాల్యూ వేషన్ సర్వే ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తామని వారికి హామీ ఇచ్చారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులకు దూరం

**పంచాయతీ కార్యదర్శి యల సుధా**




దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 25, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రంతోనే వ్యాధుల నుంచి విముక్తి పొందుతామని సోవ్వా పంచాయతీ కార్యదర్శి యాల సుధా అన్నారు. శుక్రవారం సోవ్వా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించి, శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో పరిశుభ్రతను పాటించే విధంగా ఇంటింటికి చెత్తబుట్టలను పంపిణీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ చెత్తబుట్టలను సత్తి కుటుంబం సద్వినియోగం చేసుకొని పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు అవగాహన చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు నంద, రవి, రత్న కుమారి, సంజీవ్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం



నక్కపల్లి, అక్టోబర్, 25, ప్రభాతవార్త

బాల కార్మిక నిర్మూలనకై కార్మిక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని మండలంలోని నిర్వహించారు. ఎలమంచిలి ఎలమంచిలి డివిజన్ కార్మిక శాఖ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు తోపాటు లోవ రాజు , జిల్లా బాలల సంరక్షణ ప్రతినిధి అమ్మాజీ , సోషల్ వర్కర్ కె వీ చిన్నారావు, జిల్లా కో-ఆర్డినేటర్, సీడ్ ఆర్గనైజేషన్ లు కలిసి నక్కపల్లి పట్టణంలో ఉన్న వివిధ వ్యాపార సంస్థలను తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని ఎవరైనా తల్లిదండ్రులు పనిలో పెట్టుకోమని వస్తే వారి వివరాలు అందజేయాలని సూచించారు.

# పశుగణన కార్యక్రమంలో రైతుల పూర్తిగా సహకరించాలి



మాకవరపాలెం అక్టోబర్, 25, ప్రభాతవార్త

పశుగణన కార్యక్రమంలో భాగంగా పశువుల సంబంధించిన సమగ్ర సమాచారాన్ని రైతులు అందించాలని పశు వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాల వద్ద పశుగణన కార్యక్రమాన్ని వివరించే పోస్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం మండలంలో ప్రారంభించినట్లు తెలిపారు. పశువుల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఎన్ని పశువులు ఉన్నాయో గుర్తించడం ద్వారా ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో దొహద పడుతుందన్నారు. పశువుల సంఖ్యను లెక్కించడం ద్వారా రైతులకు అవసరమైన పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టడంలో ఎంతో సహకరిస్తుందన్నారు. దీని ద్వారా పశువుల రంగానికి నూతన పథకాలు రూపకల్పనకు పశుగణన ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ ప్రతాప్ తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీన ప్రారంభమైన పశుగణన కార్యక్రమం 28వ తేదీ వరకు మండలంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ముగ్గురు పశు వైద్యాధికారులు సూపర్ వైజర్లుగాను పదిమంది సిబ్బంది పశు ఘణనలో పాల్గొంటారన్నారు. స్థానిక పశువైద్య కార్యాలయం వద్ద సిబ్బంది రైతులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పశువైద్యులు అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చురుగ్గా కొనసాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

నక్కపల్లి, అక్టోబర్, 25, ప్రభాతవార్త



త్వరంలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల నమోద కార్యక్రమం పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొనసాగుతుంది. నక్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగుతున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఓటర్ నమోదు కార్యక్రమం లో భాగంగా మండలం లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కళాశాల లెక్చరర్స్ లను కలసి నమోదు చేస్తున్నారు. నమోదు పత్రాలు ను నక్కపల్లి తహశీల్దారు కార్యాలయంలో పి ఆర్ టి యు నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులు తోడపు వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ కలసి అందజేశారు.

# సీసీ ఎస్ పోలీసులతో జిల్లా ఎస్పీ సమావేశం

అనకాపల్లి, అక్టోబర్, 25, ప్రభాతవార్త



దొంగతనాలను అరికట్టేందుకు, చోరీ సొత్తు రికవరీ శాతాన్ని పెంచేందుకు సీ.సీ.ఎస్ పోలీసులతో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సమావేశం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా పోలీసు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించి, పరవాడ లో జరిగిన ఏటీఎం దొంగతనం లో నిందితులు వాడినట్లు అనుమానిస్తున్న వాహనం కేరళ రాష్ట్రం, త్రిశూర్ లో ఇదే రకమైన నేరంలో పట్టుబడిన నిందితుల వాహనంతో సరిపోలడంతో పీ.టీ వారెంట్ పై నిందితుల్ని ఇక్కడికి తీసుకుని వచ్చి విచారించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న దొంగతనాలు ఏ విధంగా జరుగుతున్నది తెలుసుకుని, చేయవలసిన కార్యాచరణ గూర్చి అధికారులకు సూచనలు చేశారు. ఎస్పై ల నేతృత్వంలో క్రైమ్ టీం లను ఏర్పాటు చేసి, దొంగతనాల్లో పోగొట్టుకున్న ఆస్తి రికవరీ శాతాన్ని పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాత్రి పగలు గస్తీలను ముమ్మరం చేయాలన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టంతో అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను తనిఖీలు చేయాలన్నారు. జైలు నుండి విడుదలైన నిందితుల కదలికలపై నిఘా కొనసాగించాలని, సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులతో మాట్లాడి నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఊర్లకు వెళ్లే వారు తమ ఇంటిని ఎల్.హెచ్.ఎం.ఎస్ లు పెట్టుకోవడం ద్వారా పోలీసు లు పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుందన్నారు. బైట ఊర్లకు వెళ్లే వారు ఇంటి లో విలువైన బంగారం, నగదు తదితర బ్యాంక్ లాకర్ లో పెట్టుకొనే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్ రావు, సీ.సీ.ఎస్ ఎస్సైలు రమేష్, సత్యనారాయణ, ప్రసాద్, ఫణిదాసు ఇతర సీ.సీ.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పశుగణన కార్యక్రమం ప్రారంభం

**జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**

అనకాపల్లి, అక్టోబర్, 25, ప్రభాతవార్త



జిల్లాలో నేటినుండి పశు గణన కార్యక్రమం నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయ చాంబరులో శుక్రవారం జరిగిన సమావేశంలో పశు గణన గోడ పత్రిక, గణన కిట్లను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 21వ జాతీయ పశు గణన ప్రక్రియ కింద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొ న్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నాలుగు నెలలలో ఈ ప్రక్రియ పూర్తిచేయాలని అదికారులను ఆదేశించారు. జిల్లాలోని 24 గ్రామీణ మండలాలతో పాటు, పట్టణ ప్రాంతాల్లోనూ పశు గణన చేపడతామన్నారు. జిల్లా లోని ప్రతి ఇంటిని సందర్శించి, వాళ్ల పరిధిలోని గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు తదితర 16 రకాల పశువులు, జీవాల సంఖ్య లెక్కించి, యాప్లో నమోదు చేయనున్నట్టు వివరించారు. జిల్లాలో అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28 వరకు జరిగే ఈ పశు గణన కార్యక్రమం కొరకు 294 ఎన్యుమరేటర్లు, 59 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. గణనకర్తలకు (ఎన్యుమరేట్లకు) ప్రజలు సహకరించి కచ్చితమైన వివరాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.బి. రామ మోహనరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ సభలతోనే సమస్యల పరిష్కారం

**రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నాని బాబు**



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 25, ప్రభాతవార్త

గ్రామసభలతోనే సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలకమని రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నాని బాబు అన్నారు. శుక్రవారం పోతంగి పంచాయితీ ఉయ్యాలగూడ గ్రామంలో రీసర్వే గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో చేపట్టిన రీ సర్వే లో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకుంటే ఆ సమస్యలకు పరిష్కారం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పంచాయతీలో నిర్వహించిన రీ సర్వేలో సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకుని మీ ఒక సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రమేష్, వీఆర్ఏ బాలకృష్ణ, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# ప్రశాస్త్ యాప్‌పై ప్రధానోపాధ్యాయులకు అవగాహన



నక్కపల్లి, అక్టోబర్, 25, ప్రభాతవార్త

ప్రశస్తు యాప్ పైన స్థానిక ఏం.ఆర్.సి లో మండలంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు ఎం ఈ ఓ లు ఎం. నరేష్, వి. నూకరాజు అవగాహన కల్పించారు. ప్రశాస్త్ యాప్ యొక్క ప్రాధాన్యత ని ఏ విధంగా స్క్రీనింగ్ చేయాలి అనేది వివరించారు. ఈ కార్యక్రమం లో గోడిచర్ల ప్రత్యేక విద్యను బోదించే ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ ప్రశాస్త్ యాప్ పై ప్రధానోపాధ్యాయులు ఏవిధంగా లాగిన్ అవ్వాలని ఉపాధ్యాయులు ఏ విధంగా స్క్రీనింగ్ చేయాలి స్క్రీనింగ్ చేయటం ద్వారా విద్యార్థుల లో ఉన్న అభ్యసన లోపల్ని తెలుసుకోవటంకు ఈ యాప్ ఎంతగా ఉపాధ్యాయలకి ఉపయోగ ఉపయోగపడుతుందో యాస్మీన్ వివరించారు.

# పట్టణ సీఐను కలిసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

నర్సీపట్నం అక్టోబర్, 25 ప్రభాతవార్త



నర్సీపట్నంలో శుక్రవారం పట్టణ సీఐ గోవిందరావును ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ నియోజవర్గ కన్వీనర్ మారెడుపూడి సతీష్ మాట్లాడుతూ 27వ తేదీన నర్సీపట్నంలో జరిగే ఎమ్మార్పీఎస్ ఇతర అనుబంధ సంస్థల విస్తృతస్థాయి సమావేశం కు అనుమతి కోరినట్లు చెప్పారు. సీఐని కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ మారెడుపూడి లోకేష్,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసీ భవన్‌కు ప్రభుత్వ తోడ్పాటును అందించాలి..



రాజవొమ్మంగి అక్టోబర్, 25, ప్రభాతవార్త



జిల్లాలో ప్రతీ మండల కేంద్రంలో ఆదివాసీ భవన్ ఏర్పాటుకు ప్రభుత్వం సహకారాన్ని అందించాలని దండ కారుణ్య విమోచన సమితి కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. మాణిక్యం అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కన ఆదివాసీ జె. ఏ. సి అద్వరంలో ఆదివాసీ భవన్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ ఆదివాసీయులు స్వయంపాలనతో ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి సాధ్యమని.అన్నారు. ఆదివాసీ చైతన్య సంఘం వ్యవస్థాపకులు వెదుళ్ల లచ్చిరెడ్డి మాట్లాడుతూ గిరిజన సంఘాలన్నీ ఒక్కటైతేనే చట్టాల అమలు, నకిలీ ఎస్టీ కులధ్రువపత్రాలు నివారణ, అక్రమ కట్టడాలు నిలుపుదల జరుగుతుందని అన్నారు. గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ జీవో నెంబర్ .3, పీసా చట్ట అమలుకు పోరాటం చేయాలన్నారు. ఆదివాసీ భవన్ నిర్మాణానికి తమ సహకారం ఉంటుందని సర్పంచులు రమణి, సత్యవతి, శివ, మురళీకృష్ణ, జగన్నాథం లు అన్నారు. ఈకార్యక్రమంలోఆదివాసీ చైతన్య సంఘ వ్యవస్థాపకులు లచ్చిరెడ్డి, దండకారుణ్య విమోచన సమితి కేంద్రంకమిటీ సభ్యులు ఎస్.మాణిక్యం, చీఫ్ కోఆర్డినేటరు ధనుంజయ, దండకారుణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కూడా ఆనందరావు, సర్పంచులు గొల్లపూడి రమణి, చీడి శివ, కొంగర మురళీకృష్ణ, చీడి శివ, మిరియాల సత్యవతి, లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, ఆదివాసీ అడ్డతీగల నాయకులు స్వప్న కుమారి, ఆదివాసీ జె. ఏ. సి నేతలు లోతా రామారావు, ఈకా శ్రీనివాస్, సింగిరెడ్డి అచ్చారావు, తాము సురిబాబు, ఆదివాసీ జె. ఏ. సి చైర్మన్ వంతు బాలకృష్ణ, బీరబోయిన రామకృష్ణ, వజ్రపు అప్పారావు, లోసుల రాజబాబు, గంపా నాగరాజు, పూసం వెంకటేష్, నేసం నాగేశ్వరరావు, ఆడివాసీయులు పాల్గొన్నారు.

# మండలంలో ముమ్మరంగా 'ఫ్రైడే డ్రైడే'

**ఎంపీడీవో నేతృత్వంలో సచివాలయాల్లో పారిశుద్ధ్య పనులు .**



కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రై డే ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో నేతృత్వంలో మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో సిబ్బంది పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధుల నివారణ సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో ఎస్కే వి ప్రసాద్ కోరారు. మండలంలోని రావణాపల్లి లో "ఫ్రైడే డ్రై డే " పురస్కరించుకుని సర్పంచ్ కాకురి లక్ష్మి, ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రమదానంతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో ఏపు గా పెరిగిన పిచ్చి తుప్పలను తొలగించి కాలువలను శుభ్రం చేయించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం పంచాయతీ లో విధిగా అన్ని విధుల్లో పారిశుధ్యం మెరుగుపరుకోవాలని ఆయన ఆదేశించారు.సీజనల్ గా ప్రబలే వ్యాధులు కేవలం పారిశుధ్యం లేకనే వివిధ రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రత్యేక శ్రద్ధతో సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.రజనీ ,వి ఆర్ ఓ సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని రాజేంద్రపాలెం, కొయ్యూరు, మర్రివాడ, బూదరాళ్ల, యు. చీడిపాలెం చీడిపాలెం, మంప రేవళ్లు తదితర అన్ని గ్రామ సచివాలయాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.

# రాజకీయంగా ఆయన లేని లోటు తీరనిది..!

**మాజీ ఎమ్మెల్యే దేముడు వర్ధంతిలో మాజీఎంపీ మాధవిచే గొడుగులు పంపిణీ**



కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త

గిరిజన నిరుపేదల పెన్నిధి చిరస్మరణీయులు దివంగత గొడ్డేటి దేముడు సేవలు మరువలేనివని, ఆయన లేని లోటు రాజకీయంగా తీర్చలేనిదని అరకు మాజీ ఎంపి జి.మాధవి, నేను సైతం ట్రస్ట్ ఛైర్మన్ కె .శివప్రసాద్, జడ్పిటిసి వారా నూకరాజు,ఎంపీటీసీ బిడిజన అప్పారావు, జిల్లా వైసిపి పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నీలాపు సూరిబాబు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు తొమ్మిదోవర్ధంతి సందర్భంగా మండలంలోని డౌనూరులో శుక్రవారం వారపు సంతలో రోడ్లపై చిరు వ్యాపారం సాగించే సుమారు 200 మంది చిరు వ్యాపారులకు దివంగత మాజీ ఎమ్మెల్యే దేముడు జ్ఞాపకార్థంగా నిలువు నీడ నిచ్చే పొడవైన గొడుగులను మాజీ ఎంపి జి.మాధవి ,నేను సైతం ట్రస్ట్ ఛైర్మెన్ మరియు ఎం పి భర్త కె.శివప్రసాద్, జడ్పీటిసి నూకరాజు,ఎంపీటీసీ అప్పారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు నీలాపు సూరిబాబు, పొట్టిక పోతురాజుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం దివంగత మాజీ ఎమ్మెల్యే దేముడు నియయోజక వర్గంలో ప్రజలకు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ వర్ధంతి వేడుకల్లో నేను సైతం ట్రస్ట్ ఛైర్మెన్ శివప్రసాద్ , డౌనూరు సర్పంచ్ పొట్టిక భవానీ,మారిపాలెం సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, సినియర్ నాయకులు పేట్ల గాంధీ,ట్రస్ట్ డైరెక్టర్ సురేష్ పట్నాయక్,గ్రామ పెద్దలు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లంకపొగాకు రైతులను ఆందోళనకు గురి చేస్తున్న తుఫాను ముప్పు

వి.ఆర్.పురం, అక్టోబర్, 25, ప్రభాతవార్త



లంక పొగాకు రైతులను తుఫాను ముప్పు ఆందోళనకు గురిచేస్తుంది.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫానుగా మారి, రానున్న మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.లంక పొగాకు సాగుకు ప్రసిద్ధి చెందిన వి.ఆర్.పురం మండలంలోని శబరి,గోదావరి పరివాహక భూముల్లో రైతులు పెద్ద ఎత్తున పొగాకు సాగు చేపట్టారు. ఈ పరిస్థితుల్లో తుఫాన్ మూలంగా భారీ వర్షాలు కురిసినట్లయితే, లంక పొగాకు రైతులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉంది. 15.రోజుల వ్యవధిలో రెండుసార్లు తుఫాన్లు నమోదవడం రైతులను కలవరపాడుకు గురిచేస్తుంది.

**కోత దశలో వరి పైర్లు, తుఫాన్ తాకితే ప్యాడికి తీవ్ర నష్టమే........**

వి.ఆర్.పురం మండలంలో ప్రధాన సాగు వరి పంట. చాలా చోట్ల వరి పైర్లు కోతకు వచ్చాయి. ముందస్తుగా నాట్లు వేసిన కొందరు రైతులు ఇప్పటికే వరి కోతలు కోశారు. ఈ పరిస్థితుల్లో తుఫాన్ కారణంగా వర్షాలు కురిసినట్లైతే,లంకపోగాకు రైతులతో పాటుగా, వరి సాగుచేసిన రైతులకు సైతం నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని,రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏ ఎల్ పురం హైస్కూల్లో అండర్ 14..

# జిల్లాస్థాయి బాలికల వాలీబాల్ పోటీలు ప్రారంభం




గొలుగొండ అక్టోబర్, 25 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి అండర్ -14 బాలబాలికల వాలీ బాల్ పోటీలు మరియు ఎంపికకు ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు వి. నాగభూషణం అధ్యక్షతన నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో ప్రారంభమయ్యే ఆటలు పోటీలకు జిల్లాలో 16 నియోజకవర్గాల స్థాయిలో గెలుపొందిన బాల బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటారు. ఒక్కొక్క జట్టు చొప్పున 32 జట్లు హాజరయ్యారన్నారు. అనంతరం ఈ వాలీబాల్ పోటీలను గ్రామ సర్పంచ్ లోచల.సుజాత ఆటలుపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాటలాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా విద్యార్థి దశలో ఎంతో అవసరం అన్నారు. చదువు మానసిక వికాసాన్ని ఇస్తే,ఆటలు శారీరక దృఢత్వాం పెంపొందేందుకు దోహదపడతాయన్నారు. మాటల్లో రాణించి తగిన పత్రాలు పొందితే రాబోవు రోజుల్లో విద్యతోపాటు అంది ఉపాధిలో తోడుగా నిలుస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఓ సత్యనారాయణ, ఎస్ ఐ తారకేశ్వరరావు,యస్.యమ్.సి చైర్మన్ లగుడు వెంకట రాజుల నాయుడు,చోద్యం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరావు,యమ్.పి.టి.సి సభ్యులు చింతల.బుల్లి ప్రసాద్, మరియు పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు టి.వి. రమణ, మాధవి, జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్

రంపచోడవరం అక్టోబర్, 25, ప్రభాతవార్త





మారేడుమిల్లి మండల అభివృద్ధికి సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ కోరారు. తన కార్యాలయంలో శుక్రవారం గ్రామ సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారిచేసారు. సిబ్బంది సకాలంలో విధులకు రావాలని, ప్రజల నుంచి అందుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వాహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్లోరినేషన్ పరీక్ష జరిగిన తర్వాతే ప్రజలకు త్రాగునీరు అందించాలని అన్నారు. సిబ్బంది హాజరు సక్రమంగా ఉండాలని , వెల్ఫేర్ సహాయకులు ప్రతి సోమవారం, గురువారం విధిగా పాఠశాలలు సందర్శించి టాయిలెట్స్, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత పరిశీలించాలని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా పూర్తికాని పనులు సత్వరమే చేపట్టాలని అలాగే అంగన్వాడీ కేంద్రాలలో మంజూరైనా అయిన మరుగుదొడ్లు అనుకున్న సమయానికి నాణ్యతలో రాజీలేకుండా కట్టాలని అన్నారు. మహిళా సంఘాలకు కొత్త రుణాలు మంజూరు చేసి వ్యక్తిగత వ్యాపారాలను ప్రోత్సాహించాలని అదే సమయంలో రుణాల బాఖీలు కూడా రికవరీ చెయ్యాలని సూచించారు. ఉపాధి హామీ పథకం సక్రమంగా జరగాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఎం రత్నకుమారి, ఏఈ ఆర్.డబ్ల్యూ.యస్ జీ.నారాయణరావ్, విస్తరణ అధికారి పి విజయకుమార్, ఏ.పి.ఎం సుధాకర్, ఏ.పి.ఓ రెడ్డిబాబు తదితరులు పాల్గొన్నారు

## పాడేరు డివిజన్ పరిధిలో సమస్యలపై

# కలెక్టర్‌కు సర్పంచుల వినతి

### సత్వరమే పరిష్కారానికి చొరవ చూపండి :

### రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కుందేరి రామకృష్ణ

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 25, ప్రభాతవార్త



పాడేరు డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కుందేరి రామకృష్ణ అన్నారు. శుక్రవారం పాడేరు డివిజన్ పరిధిలో సర్పంచులతో కలిసి పంచాయితీలలో నెలకొన్న సమస్యలపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 25 జిల్లాలకు కేటాయించిన సిసి రోడ్లు,తారు రోడ్లు, మెటల్ రోడ్లను అల్లూరి జిల్లాకు కూడ కేటాయించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ పనులకు సంబంధించిన మెటీరియల్ డబ్బులు వెండర్ పేమెంట్ కాకుండా గ్రామపంచాయతీ మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం అకౌంట్ లో జమ చేస్తూ క్లాత్ మిత్రలకు వేతనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులను ఎస్ఎఫ్సి నుండి గ్రామపంచాయతీలకు కేటాయించి ఐటీడీఏ నిధులను గ్రామపంచాయితీలకు కొంతమేర కేటాయించి అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.జీకేవీది సర్పంచ్ కొర్ర సుభద్ర,రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, సంకాడ సర్పంచ్ నాగులమ్మ, పాలమామిడి సర్పంచ్ రామకృష్ణ, హుకుంపేట సర్పంచ్ సమీడ పూర్ణిమ,గలగండ పంచాయితీ సర్పంచ్ లోవిదాస్, జామగూడ సర్పంచ్ వెంకట్రావు, బొండపల్లి సర్పంచ్ మత్స్య రాజ్, ముంచంగిపుట్టు జర్రెల సర్పంచులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

### చిన్నారులకు విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి: దారకొండ వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 25, ప్రభాతవార్త





చిన్నారులకు విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. హెడ్ కౌంట్ సర్వే అఫ్ రొటీన్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు చిన్నారులకు క్రమంగా టీకాలు వేయించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు. చిన్నారులు వ్యాధులకు దూరంగా ఉంటారని ఆమె తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు చిన్నారులకు క్రమంగా వేయించాల్సిన టీకాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు టీకాలపై అశ్రద్ధ చేయరాదని ఆమె తెలిపారు. అలాగే చిన్నారుల్లో వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకుని వచ్చి మెరుగైన వైద్యం చేయించాలన్నారు. చిన్నారులకు నాటు వైద్యం, పసర మందులు పట్టరాదన్నారు. నాటు వైద్యం చేయించడం వల్ల చిన్నారుల ప్రాణానికి పెను ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. వాతావరణంలో కలిగిన మార్పులు వల్ల గిరిజన గ్రామాల్లో జ్వరాలు, అదిసారా ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు.

**ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసిన సిబ్బంది..**

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణకుమారి, ఎం ఎల్ హెచ్ పి పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీకి 118 మంది దరఖాస్తులు

రాజవొమ్మంగి అక్టోబర్, 25, ప్రభాతవార్త

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు 118 మంది ఉపాధ్యాయులు దరకాస్తు చేసుకున్నట్లు రాజవొమ్మంగి మండల తహసీల్దారు కె.సూర్యారావు తెలిపారు. అక్టోబరు 25 తేదీ తో దరకాస్తు గడువు ముగిసిందని తహసీల్దారు అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ఎస్.కె.కరీముల్లా, ఆర్.ఐ. చెల్లయ్యమ్మ, ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపురేటర్ త్రినాధ్ పాల్గొన్నారు.

# పశుగణనకు రైతులు సహకారం అందించాలి

గొలుగొండ అక్టోబర్, 25 ప్రభాతవార్త



పశుగణనకు మండలంలో రైతులు సహాయ సహకారాలు అందించాలని పశు వైద్య శాఖ అధికారి ఎల్ రమేష్ అన్నారు. 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని పాత మల్లంపేటలో సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి చేతుల ప్రారంభించారు. పెంచుతున్న పశువుల వివరాలను అధికారులకు తెలియజేస్తే భాగంగా పశువుల సంబంధించిన సమగ్ర సమాచారాన్ని రైతులు అందించాలని పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ కోరారు. పశుగణన కార్యక్రమాన్ని వివరించే పోస్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం మండలంలో ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని రకాల పశువులను రైతులు పెంచుతున్నారో గుర్తించడం ద్వారా పశువుల సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. పశువుల సంఖ్యను లెక్కించడం ద్వారా పశు సంరక్షణ, పాడి అభివృద్ధికి రైతులకు అవసరమైన పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టడంలో దోహదపడుతుందన్నారు. తద్వారా పశువుల పశువుల పథకంలో ఆ రంగాన్ని నూతన ఆవిష్కరణలతో పథకాలు రూపకల్పనకు పశుగణన ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీన ప్రారంభమైన పశుగణన కార్యక్రమం 28వ తేదీ వరకు మండలంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ముగ్గురు పశు వైద్యాధికారులు సూపర్ వైజర్లుగాను పదిమంది సిబ్బంది పశు ఘణనలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు గెద్దం ఆనంద్, పశు వైద్య శాఖ సహాయకులు, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## నేడు రాజవొమ్మంగిలో ఎమ్మెల్యేతో

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..

### మండల టిడిపి అధ్యక్షులు జి.పెద్దిరాజు

రాజవొమ్మంగి అక్టోబర్, 25, ప్రభాతవార్త

శనివారం రాజవొమ్మంగిగ్రామంలో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, విజయ్ భాస్కర్ చేతులు మీదుగా జరుగుతుందని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు.టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ కోరుతున్నారు.

# జీకేవీధిలో వైకాపాకు షాక్

### గంగులయ్య ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకున్న సర్పంచులు పలువురు సీనియర్ నాయకులు

### ప్రస్తుతా పాలనా మెచ్చి ప్రాంత అభివృద్ధి కోసమే వైకాపాకు దూరం: మాజీ పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 25, ప్రభాతవార్త





మండలంలో వైకాపాకు గట్టి షాక్ ఎదురైంది.ఎన్నో ఏళ్లుగా వైకాపా పార్టీలో ఉంటు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన సీనియర్ నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ,ఏఎంసీ డైరెక్టర్ త్రిమూర్తులు మరి కొంతమంది సీనియర్ నాయకులు వైకాపాను వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నారు.పాడేరు కేంద్రంగా ఇన్చార్జి వంపురి గంగులయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.దీంతో జీకేవీది మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ ఎదురైందనే చెప్పవచ్చు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన మెచ్చి ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆలోచనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యామని మాజీ పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్,పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణవంశీ అన్నారు. పార్టీ మారడంలో ఎటువంటి దురుద్దేశం లేదని భేదాభిప్రాయాలు లేకుండా ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా సామరస్యంగా ముందుకెళ్తామని తెలిపారు. జనసేన సీనియర్ నాయకులు జీకేవీది మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలపై టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు

గొలుగొండ అక్టోబర్, 25 ప్రభాతవార్త



కృష్ణాదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య ఆరోగ్య సేవ సేవలపై టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో సేవలో అందిస్తున్న సిహెచ్ నాగపురం సబ్ సెంటర్ లో ప్రజలకు అందుతున్న సేవల పై అనకాపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం సమీక్ష నిర్వహించారు. కేంద్రం, సబ్ సెంటర్ పరిధిలో గర్భిణీలకు, కౌమరా బాలికలకు రక్త పరీక్షలు నిర్వహణపై నమోదు రిజిస్టర్ పరిశీలించారు. హెచ్ ఎం ఐ ఎస్ నమోదు పత్రాలు పై జిల్లా గణ%శీ%కాధికారి ఏ రామచంద్ర రావు సిబ్బందికి వివరించారు. ప్రస్తుత సీజన్లో వ్యాధులు ప్రభలకుండా, ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. డయేరియా ప్రభలకుండా మంచినీటి ట్యాంకులను క్రమంగా శుభ్రం చేసి క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిపిఓ జగదీష్ ఆర్ సి హెచ్ రికార్డ్స్ పరిశీలించి తగిన సూచనలు చేశారు. డేటా మేనేజర్ జనార్దన్ డి. ఎస్. పి కార్యక్రమం సంబందించిన పి ఎల్ ఎస్ ఫార్మ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, పీహెచ్ఎన్ ఎల్ సావిత్రి, ఎంపీహెచ్ ఈవో బివి సత్యనారాయణ రావు , హెచ్ వి . ఎన్ వరలక్ష్మి, యం ఎల్ హెచ్ పి, ఏ ఏన్ యం లు మరియు ఆశాలు పాల్గున్నారు.

# రూ.17వేల విలువగల తంగేడు దుంగలు స్వాధీనం

### పెదవలస ఫారెస్ట్ రేంజ్ అధికారిణి శివరంజని

కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త



మండలంలోని దొడ్డవరం గ్రామ శివారులలో అక్రమంగా నిల్వ ఉంచిన 74 తంగేడు దుంగలను స్వాధీనం చేసుకున్నామని పెదవలస అటవీ రేంజ్ అధికారిణి శివరంజని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సిబ్బందితో కలిసి శుక్రవారం దొడ్డవరం పరిసర ప్రాంతాల్లో సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా, సుమారు రూ.17,000 విలువ చేసే తంగేడు దుంగలు పట్టుబడ్డాయని చెప్పారు. ఈమేరకు వాటిని స్వాధీనం చేసుకుని కాకరపాడు అటవీ కలపడిపోకు తరలించామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మేజర్ పంచాయతీలో.. పూడికతీత పనులు

గొలుగొండ అక్టోబర్, 25 ప్రభాతవార్త



ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో వీధి కాలవల్లో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులు ముమ్మరంగా చేపట్టారు. సర్పంచ్ లోచుల సుజాత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కొరుప్రోలు శ్రీనివాసరావు పర్యవేక్షణలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలో అన్ని వీధిలో పూడిక తీత పనులు చేపడతామని, మురికినీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న అన్నిటిని తొలగిస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం పనులు చేపట్టామన్నారు. ప్రధానంగా కొన్ని వీధుల్లో మురుగు ప్రవాహం నిలిచిపోతుందని, వీధి రోడ్లపై ప్రవహించి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. అటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి సాధించి మొదటగా వాటిని తొలగించి శుభ్రం చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పశుగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వి.ఆర్.పురం, అక్టోబర్, 25, ప్రభాతవార్త



రైతులు తమ తమ పశువులను పశు గణన చేయించుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి.లక్ష్మి రైతులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని పెద్దమట్టపల్లి పశు వైద్యశాలలో సర్పంచ్ లక్ష్మి 21.వ అఖిల భారత పశుగణన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ మినప.రాజేశ్వరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఐదేళ్లకోసారి జాతీయ స్థాయిలో పశు గణన (పశువుల లెక్కింపు) కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా 2024. సంవత్సరానికి గాను నేటి నుండి మండలంలో పశుగణన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులందరు తమ తమ పశువులకు పశుగణన చేయించుకోవాలని ఆమె కోరారు. పశుగణన చేయించుకోవటం ద్వారా కలిగే ఉపయోగాల గురించి ఆమె రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎ.హెచ్.ఎ రాజు, ఎ.హెచ్.ఎ దిలీఫ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రోలుగుంట గ్రామంలో శ్రమదాన కార్యక్రమం

### పరిశుభ్రతతో ఆరోగ్యం : ఎంపీపీ బోయిన కుమారి

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 25, ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యమని ప్రతి ఒక్కరూ శుభ్రత కలిగి ఉండాలని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. శుక్రవారం దారకొండ పంచాయితీ రోలుగుంట గ్రామంలో శ్రమదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటి చుట్టుప్రక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రతతో ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో దారకొండ పంచాయితీ సర్పంచ్ నడిగట్ల రాజు,ఎంపీటీసీ మాడి రామన్న,కార్యదర్శి రాజ్యలక్ష్మి,జీకేవీది ఉప సర్పంచ్ రాంబాబు, వెంకట మూర్తి, సచివాలయ సిబ్బంది క్లాత్ మిత్రలు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి

# జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ రూ.5000 వితరణ



చింతూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త

చింతూరు మండల కేంద్రంలో అస్వస్థకు గురై మృతి చెందిన లక్ష్మి కుటుంబానికి జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలను అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన లక్ష్మి మృతదేహాన్ని చింతూరు తరలించగా పలువురు కుటుంబాన్ని సందర్శించి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకేసి ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్. షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# వంచంగిలో పిఠాపురం సి.యం.సి ఆసుపత్రి వైద్యశిబిరం

రాజవొమ్మంగి అక్టోబర్, 25, ప్రభాతవార్త



శుక్రవారం వంచంగి గ్రామంలో పిఠాపురం అగ్రహారం సి.యం.సి ఆసుపత్రి డైరెక్టర్ అమృతలాల్ , ఏలేశ్వరం జీసస్ మినిస్ట్రీస్ డా.ఏ. విజయబాబు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డా.విజయబాబు, డా.అమృతలాల్, డా.రాజేంద్ర లు 120 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు.12 మందిని కంటి అపురేషన్లకు పిఠాపురం తరలించారు. మాజీ సర్పంచ్ తమదాల సత్యనారాయణ, క్రీస్తు పరిచర్య సంఘ వ్యవస్థాపకులు డి.డి.ఎస్.మనోహర్ రాజు ఆధ్వర్యంలో కూంద్రు మాణిక్యం సహకారంతో వైద్య శిబిరం జరిగింది. ఈకార్యక్రమంలో కూంద్రు మాణిక్యం, తమదాల సత్యనారాయణ, డి.డి.ఎస్ మనోహర్ రాజు, చవల జయబాబు, జర్తా సత్తిబాబు, దూరిపల్లి రత్నరాజు, దబ్బా రాజమోహన్, కల్యాణి, అంగన్వాడీ వర్కర్స్, ఆశవర్కర్స్, సచివాలయ ఉద్యోగులు, క్రీస్తు సంఘస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# 12 వేలు విలువచేసే అక్రమ కలప స్వాధీనం

### కలప అక్రమ రవాణా, నిల్వలపై చర్యలు తీసుకుంటాం

### : పెదవలస అటవీ శాఖ అధికారిని శివరంజని

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 25, ప్రభాతవార్త





మండలంలో అటవీ శాఖ ప్రాంతాలలో అక్రమ కలప రవాణా చేసిన నిల్వలు చేపట్టిన చట్టపరంగా చర్యలు చేపడతామని పెదవలస పరిధి అడవి శాఖ అధికారిని శివరంజని అన్నారు. శుక్రవారం తమ పరిధిలో అక్రమ కలప నిల్వల సమాచారంతో పలు ప్రాంతాలలో బృందంతో తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆ తనిఖీలలో గరికబంద గ్రామ శివారులో సుమారు 12 వేల విలువచేసే 14 బూసి దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న 14 బూసి దుంగలను కాకరపాడు అటవీ డిపోకు తరలించడం జరిగిందన్నారు. అటవీ కలప అక్రమ నిల్వపై విచారణ చేపడుతున్నామని దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలోని సమస్యలను పరిష్కరించాలి -సీపీఐ



ఎటపాక,అక్టోబర్, 25, ప్రభాతవార్త

మండల సమస్యల సమస్యలు పరిష్కరించాలనీ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ పేర్కొన్నారు. యటపాక మండలం లోని గన్నవరం లో సీపీఐ సమవేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పనులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నందున పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన, వరదల వల్ల నష్ట పోయి, వ్యవసాయం పనులు లేకుండా పోయాయని, మా నాలుగు మండలాల్లో జాతీయ ఉపాధి హామీ పని 150 రోజులకు పెంచాలని కేవలం పోడు పట్టాలున్న కుటుంబానికి మాత్రమే 150రోజులు పని కల్పిస్తున్నారని, పోలవరం నిర్వశిత ప్రాంతం లోని ఉపాధి హామీ కూలీలందరికి 150 రోజులు పనిదినాలు పెంచాలని, మండలంలోనీ కొల్లూగూడెం నుండి మురుమూరు వరకు వున్న గ్రామాల ప్రజలకు మిగతా మండలాల వారికి ఇచ్చిన విధంగా జీవనభృతి 4800 రూపాయలు ఇవ్వాలన్నారు. యటపాకమండలం లోని పోలవరం ప్రాజెక్టు ముంపు భూములకు, గ్రామాలకు కాంటూరు తో సంబంధం లేకుండా పరిహారం ఇవ్వాలని డిమాండ్ ఛేశారు. అంతే కాకుండా కొత్త పింఛన్ లు ఇవ్వాలని, ఇటివల కాలం లో మరణించిన అర్హులైన వారందరికీ చంద్రన్న భీమా వెంటనే అందించాలన్నారు. నాలుగు మండలాల్లో ఉపాధి హామీ పథకం లో కొత్తగా cc రోడ్లు డ్రైన్లు మంజూరు చేయాలనీ తెలిపారు. సచివాలయం జూనియర్ లైన్ మెన్ లను విద్యుత్ అధికారులు పంచాయతీ పనులు వీధి లైట్లు, మోటార్ ల పనులకు పంపడం లేదని, సర్పంచ్ లు గ్రామస్థులతో మాటలు పడుతున్నారని, ఈ విషయాన్ని త్వరలో పీవో దృష్టికి తీసుకొని వెళతామన్నారు. ఎంపీటీసీ కంటే రాజు మాట్లాడుతూ ఎంపీటీసీ పనులకు సంబందించిన అనుమతులు ఇవ్వకుండా ఎంపీడీఓ కార్యాలయం అధికారులు అలసత్వం వహిస్తున్నారని వెంటనే అనుమతులు ఇవ్వాలని లేదంటే ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో గన్నవరం సర్పంచ్ గడ్డం భద్రమ్మ, వల్లభనేని సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి యాలిశాల నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు వైద్యశిబిరాలు



రాజవొమ్మంగి అక్టోబర్, 25, ప్రభాతవార్త

శుక్రవారం రత్నాలపేట, మారేడు బాక గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో వైద్యశిభిరాలను నిర్వహించారు. జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారి డా.నాగార్జున 77 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం.ఎల్.హెచ్.పి. సరస్వతి, హెచ్.వి.రమణ, హెల్త్ అసిస్టెంట్ రాజబాబు, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు 'ఆశ్రమ' విద్యార్థి

కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి అండర్ -14 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్ లో మండలంలోని నడింపాలెం ఆశ్రమ బాలుర పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ముచ్చల చందు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర, పిఈటీ శోభన్ బాబు తెలిపారు. ఏ ఎల్ పురం హై స్కూల్ లో శుక్రవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా16నియోజక వర్గాల నుంచి వాలీబాల్ పోటీలకు సెలక్షన్స్ నిర్వహించగా తమ పాఠశాల నుంచి చందు అనే విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలియజేసారు. కాగా ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

### వేములపూడి సామిల్లుపై స్టేట్ విజిలెన్స్
## అటవీశాఖాధికారులు దాడులు



నర్సీపట్నం అక్టోబర్, 25 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి శ్రీనివాస సామిల్లుపై స్టేట్ విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు.అక్రమంగా కలప నిలవచేసి కటింగ్ నిర్వహిస్తుండగా రాష్ట్ర అటవిశాఖ విజిలెన్స్ అధికారులు మెరుపు దాడి చేసి కలప స్వాధీనం చేసుకుని మిగిలిన సీజ్ చేశారు, అనంతం విద్యుత్ శాఖ అధికారులు కు ఫిర్యాదు చేసి విద్యుత్ కలెక్షన్ నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసారు.కోటవురట్ల మండలం అన్నవరం సామిల్లులో అక్రమ కలప కోత జరుగుతుందని స్టేట్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు స్టేట్ విజిలెన్స్ డీఎఫ్వో ధర్మరక్షిత్ సిబ్బందితో కలిసి ఈ నెల 22న దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే.ఆ మిల్లులో కలప అక్రమ నిల్వలు లేవని అధికారులు గుర్తించగా, ఇందులో భాగంగా వేములపూడి శ్రీనివాస సామిల్లుపై గురువారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిం చారు.అక్రమ కలప కోస్తుండగా ఫారెస్ట్ విజిలెన్స్ అధి కారులు పట్టుకున్నారు. కలపను స్వాధీనం చేసుకుని, మిల్లులోని పనులు నిలిపివేశారు.

## రామారావుపేటలో కల్వర్టు నిర్మాణ పనులకు శ్రీకారం

నర్సీపట్నం అక్టోబర్, 25 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో కల్వర్టుల నిర్మాణ పనులు శు క్రవారం ప్రారంభమయ్యాయి. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులు సుమారు 6 లక్షల రూపాయలతో మూడు కల్వర్లు నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే రామారావుపేటలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ఇన్ చార్జ్ నీటికొండ గోవిందు, జనసేన వార్డు ఇన్చార్జ్ మారిశెట్టి రాజా, టీడీపీ నాయకులు శెట్టి శ్రీను, జనసేన నాయకులు హర్ష, సాయి పాల్గొన్నారు.

## కొయ్యూరు పూర్వపు ఎస్ఐపై సస్పెన్షన్ వేటు



కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త

కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఇటీవల పనిచేసిన ఎస్.ఐ. రామకృష్ణను సస్పెండ్ చేస్తూ డీఐజి గోపీనాథ్ జెట్టి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా, కొయ్యూరు పోలీస్ స్టేషన్కు చెందిన ఎస్ఐ కె.రామ కృష్ణ గంజాయి వ్యాపారులతో కుమ్మక్కయ్యారనే కారణంగా సస్పెన్షన్కు గురయ్యారు.ఈ ఏడాది జూలై 4 వ తేదీన 20 కిలోల గంజాయితో ముగ్గురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేయకుండా, గంజాయి స్వాధీనం చేయకుండా, నిందితుల నుండి ఆన్లైన్ చెల్లింపుల ద్వారా రూ.1,25,000/- వసూలు చేసినట్లు వెల్లడైంది.దీంతో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ సమర్పించిన ప్రత్యేక నివేదిక ఆధారంగా, విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కె.రామ కృష్ణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## పెయింటర్ శ్రీను కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం



అరకులోయ, అక్టోబర్, 25 ప్రభాతవార్త

అరకులోయలో పెయింటింగ్ పనిచేస్తూ, అనారోగ్యంతో మృతిచెందిన పెయింటర్ కొర్ర శ్రీను కుటుంబానికి తేజావలి పెయింటర్ అసోసియేషన్ (సి ఐ టి యు ) 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించింది. అరకులోయ సి కాలనీ చెందిన కొర్ర శ్రీను పెయింటర్, అనారోగ్యంతో శు క్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తేజావలి పెయింటర్ అసోసియేషన్ (సిఐటియు) శ్రీను కుటుంబాన్ని పరామర్శించి, 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, యూనియన్ అధ్యక్షులు కొండలరావు, కార్యదర్శి దాసు, గోపి, రాజేంద్ర సుంకరమెట్ట ప్రెసిడెంట్ చిన్న బాబు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరావు మాట్లాడుతూ శ్రీను సిఐటియు భవన నిర్మాణ రంగంలో చురుకుగా పనిచేసేవారిని, కరోనా సమయంలో ప్రజలను చైతన్యం చేయడంలోనూ, సహకారం అందించడంలోనూ ముందుండేవాడని తెలిపారు. సంఘానికి శ్రీను మరణం తీరనిలోటని అన్నారు. వారి కుటుంబానికి సంఘంతో పాటు సిఐటియు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వీర్రాజు, సుధా, అప్పారావు, తదితరులుసభ్యులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ




నక్కపల్లి, అక్టోబర్, 25, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో పదవతరగతి చదువుతున్న విద్యార్థుల కు పాఠశాల ఉపాధ్యాయులు పదివేల రూపాయల ఆర్థిక సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు హెచ్ఎం. సి.హెచ్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పాఠశాల లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్న కారణంగా పదవతరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామన్నారు. ఏడు సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, రమేష్ బాబు,చిన్నారావు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌కు గురికావద్దు.. మత్తుకులోను కావద్దు..!
### కాకరపాడు గురుకుల కళాశాల విద్యార్థులకు పోలీస్ క్లాస్



కొయ్యూరు, అక్టోబర్, 25, ప్రభాతవార్త

యువత సైబర్ నేరాలకు గురి కావద్దని, అలాగే పాల్పడవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మండలంలోని కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులకు కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ, ఇతర సిబ్బంది హితబోధ చేశారు. జీవితంలో విద్యార్థి దశ, అందునా టీనేజ్ దశ జీవితములోని దిశను మారుస్తాయని, ఈ దశలో యువత నడిచిన మార్గాన్ని బట్టి జీవితంలోని భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, కావున ఈ దశలోనే యువత సన్మార్గంలో నడిచి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎట్టి పరిస్థితులలో సైబర్ జోలికి పోకుండా, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ముందుకు నడిచి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కృషి చేయాలని హితబోధ చేశారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు
## ఫ్యాన్లు బహూకరణ



రాజవొమ్మంగి అక్టోబర్, 25, ప్రభాతవార్త

తాము చదివిన పాఠశాలకు గుర్తింపుగా కనీస సౌకర్యం కల్పించాలని పూర్వ విద్యార్థులు ముందడుగు వేశారు. జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1984.85 సం. పదోతరగతి విద్యార్థులు పాఠశాలకు ఫ్యాన్లను బహుకరించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.వి.వి.సత్యనారాయణ దొర, చైర్మన్ అడపా కామేశ్వరరావు చేతులు మీదుగా హెచ్.యం.రాజు కు నాలుగు ఫ్యాన్లను పూర్వవిద్యార్థులు జగన్నాధం, పద్మసుందరి, చిన్నమ్ములు అందించారు. పూర్వవిద్యార్థులు ప్రోత్సాహాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో యం. ఇ.ఓ కె.వి.వి.సత్యనారాయణ దొర, హెచ్.యం.రాజు, పూర్వ విద్యార్థులు కె జగన్నాధం, వి.పద్మసుందరి, చిన్నమ్ములు, శాంత కుమారి, వరలక్ష్మి, సీతామహాలక్ష్మీ, సూర్యకుమారి, వీరబాబు, సూర్యనారాయణ, రాజేంద్రప్రసాద్, గవర్రాజు, అప్పారావు, గణపతి, జి.సత్యనారాయణ, కె.సత్యనారాయణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటోమేటిక్ ఫిట్నెస్ సెంటర్ పనులను పరిశీలించిన డీటీసీ ఆదినారాయణ



మాధవధార, అక్టోబర్ 25, ప్రభాతవార్త

విశాఖలో గల గంభీరంలో నిర్మించబడుచున్న ఆటో మేటిక్ ఫిట్నెస్ సెంటర్ ను మరియు ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ పనులను ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోమేటిక్ ఫిట్నెస్ సెంటర్ పనులు, ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ పనులను కూడా త్వరతగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. సిబ్బందితో మాట్లాడుతూ ఆర్థిక లక్షాలను సాధించాలని.ప్రజలకు పారదర్శికంగా నేరుగా మెరుగైన సేవలు అందించాలని తెలియజేసారు.

## 27న బీచ్‌లో "విక్టరీ ఎట్ సి" స్తూపంపై లేజర్ షో నిర్వహణ
### అందరికీ ఆహ్వానం.. ప్రజలందరూ తిలకించండి.. : జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద్ రాజు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)




మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అక్టోబర్ 27 (ఆదివారం) సాయంత్రం 7 గంటల నుండి బీచ్ రోడ్డులో వైఎంసిఏ సమీపాన గల "విక్టరీ ఎట్ సీ" స్థూపముపై సౌండ్ మరియు లేజర్ ప్రదర్శన జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజల వీక్షణ కొరకు నిర్వహించడం జరుగునని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం తెలియజేశారు.ఈ లేజర్ షోలో 1971 నౌకాదళం యుద్ధం మరియు విశాఖ నగరం యొక్క పాత్ర, యుద్ధ వీరుల సాహసాలతో పాటు దేశ చరిత్రను తెలిపే విధంగా అద్భుతమైన లేజర్ షో నిర్వహిం చడం జరుగునన్నారు. ఇప్పటికే సెప్టెంబర్ రెండవ తేదీన ట్రయల్ రన్ గా "విక్టరీ ఎట్ సి" స్తూపంపై ఈ లేజర్ షోను ప్రదర్శించడం జరిగిం దని, ఇకపై ప్రతి ఆదివారం ప్రజల వీక్షనార్థం ప్రదర్శించడం జరుగుతుందని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. అక్టోబర్ 27, 2024 ఆదివారం సాయంత్రం 7 గంటలకు బీచ్ రోడ్డులో వైఎంసిఏ సమీపానగల విక్టరీ ఎట్ సీ స్థూపం పై ఈ లేజర్ షో ను ప్రదర్శించడం జరుగునని కావున ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ప్రజలందరూ ఈ అద్భుతమైన ప్రదర్శనను తిలకించవలసినదిగా జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ తెలిపారని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు

## పశు గణనతోనే పథకాలు అమలు



ఆనందపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పశు గణన కోసం వచ్చే సిబ్బందికి రైతులు కచ్చితమైన సమాచారం అందించాలని పశు వైద్యాధికారి అనీల్ కుమార్ కోరారు. మండలంలోని లొడగలవానిపాలెం, వేములవలస, గంభీరం, పాలవలస పంచాయితీలలో శుక్రవారం పశు గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ మట్లాడుతూ పశు గణన కార్యక్రమం వచ్చే ఏడాది ఫిబ్రవరి 8 వరకూ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి ఇంటిని సందర్శించి వారికి ఉన్న పశువులు,కుక్కలు, కోళ్లు, పెంపకం పక్షులు వివరాలను సిబ్బంది సేకరిస్తారని వారికి పూర్తి సమాచారం అందించాలని కోరారు. వాటి ఆధారంగానే ప్రభుత్వం పథకాలను అమలు పరుస్తుందని అనీల్ కుమార్ ఈ సందర్భంగా చెప్పారు.

## నీటి సంఘాల ఎన్నికలకు సన్నాహాలు

ఆనందపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి అధికారు లు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ నోటిఫికేషన్ జారీ చేశారు. నెల రోజుల్లో ఎన్నికలను నిర్వహిస్తారు. భీమిలి నియోజక వర్గంలో 16 నీటి సంఘా లకు ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు కసర త్తులు ప్రారంభించారు. ఈ మేరకు ఓటర్ జాబితాలను రూపొం దించడంలో అధికారులు నిమగ్న మయ్యారు. భీమిలి మండలంలోని రాజులు తాళ్ళవలస పెద్ద చెరువు, దాకమర్రిలోని ఇల్లమ్మదేవి చెరువు, కాపులుప్పాడలోని ఓపెన్ హెడ్ ఛానల్ కు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పద్మనాభం మండలంలోని పాండ్రంగి దివాన్జీ కాలువ, కురపల్లి ఛానల్, పోట్నూరు నూకాంబికా చెరువు, మద్ది రాజు, వెంకట పతిరాజు చెరువు, పాండ్రంగి కాటమయ్య చెరువు, కోరాడలోని కృష్ణం రాజుచెరువు, గందవరంలో కద్రివాని చెరువు, నరసింహ రాజు చెరువు, పెంటలో గుండం చెరువుకు ఎన్నికలు నిర్వహిస్తారు. అలాగే ఆనందపురం మండలంలోని గంభీరం రిజర్వాయర్, గుడిలోవ ఛానల్, కుసులువాడ లోని పల్లి చెరువు, సోంట్యాంలోని పెద్ద చెరువుకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 6న ఓటరు జాబితాను విడుదల చేసి 11వ తేదీ వరకూ అభ్యంతరాలు స్వీకరిస్తారు. 13న తుది జాబితాను ప్రకటించి 21 నుంచి 23 వరకూ నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తారు.

## వాణిజ్య దుకాణాల టెండర్లు షురూ..
### వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో వచ్చె నెల 11న టెండర్ -ఈఎండి రూ. 20వేల నుండి రూ.50 వేలకి పెంపు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

ఎండాడ (సాగర్‌నగర్)లో ఇస్కాన్ టెంపుల్ ప్రక్కనే వున్న ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ భవనంలో మెదటి, రెండవ అంతస్తులోని ఆఫీసు స్థలములు నెల సరి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై ఇచ్చుటకు ఇంకా కొన్ని ఆఫీసు స్థలములు బహిరంగ వేలం పాట ద్వారా అద్దెకు ఇవ్వదలుచుకున్నట్టు వీఎంఆర్డీఏ సెక్రెటరీ తెలిపారు. వీటి పూర్తి వివరములు అనగా విస్తీర్ణము, అద్దె, వి.యం.ఆర్.డి.ఏ అప్సెట్ ధర మొదలగునవి విఎం ఆర్డీఏ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.విఎంఆర్డీఏ.జీవోవి.ఇన్ నందు చూసుకోవచ్చన్నారు. ఈ ఆఫీసు స్థల ములు యదాతథంగా 3సం.ల కాల పరిమితి కొరకు నెలసరి అద్దె ప్రాతిపదికపై వేలం వేయబడుతుం దన్నారు. ఆశక్తిగల వారు, ధరఖాస్తులను వి.యం.ఆర్.డి.ఏ వెబ్ సైట్ నందు గాని లేదా వి.ఎం.ఆర్. డి.ఎ కార్యాలయము (8వ అంతస్తు) రెవిన్యూ విభాగం నందు గాని తీసుకోవచ్చునన్నారు. ధరఖాస్తుతో పాటుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (వీఎంఆర్డీఏ బ్రాంచ్) సిరిపురం లో ధరఖాస్తు రుసుము ఒక్కింటికి రూ.2 వేలు చలానా రూపములో చెల్లించి, ధరావత్తు సొమ్ము ఒక్కింటికి రూ.50 వేలను ది మెట్రో పాలిటన్ కమీషనర్, వి.యం.ఆర్.డి.ఏ, విశాఖపట్నం పేరున డి.డి. తీసుకొని, పూరించిన ధరఖాస్తు, చలానా, డి.డి. లు మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కార్యాలయములో (8వ అంతస్తు)లో వచ్చే నెల 8వ తారీఖు సాయంత్రం 5 గంటల లోపు ఇవ్వలన్నారు. వచ్చే నెల 11న ఈ టెండర్లను వుడా చిల్డ్రన్ ఏరీనాలో నిర్వహిస్తామన్నారు.

## ఐటీ సెజ్‌లో సెక్యూరిటీ ఆడిట్‌ను నిర్వహించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఐటీ సెజ్‌లో శుక్రవారం సీపీ శంఖబ్రత బాగ్చి సెక్యూ రిటీ ఆడిట్‌ను నిర్వహించారు.ఐటీ సంస్థల ప్రతిని ధులు, ఏపీఐఐసీ, జీవీఎంసీ, పోలీసు శాఖ అధికా రులు పాల్గొన్న ఈ సెక్యూరిటీ ఆడిట్‌లో ఐటీ సం స్థలు నగరంలో తమ కార్యకలాపాలు ప్రారంభిం చనున్న నేపథ్యంలో సదరు ప్రాంతాల లో భద్రతకు తీసుకోవలసిన చర్యలపై, అనుసరిం చవలసిన ముందస్తు చర్యలపై అన్ని శాఖలు చర్చించి తగు నిర్ణయాలు తీసుకున్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి నిర్వహణా, లైటింగ్‌లేని ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాటు, పొదలు తొలగించి అన్ని ప్రాంతాలను విజిబుల్‌గా కనిపించేలా చేయడం, 24/7 పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించడం వంటి పలు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

## నర్సీపట్నంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తనిఖీలు



నర్సీపట్నం అక్టోబర్, 25 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం పోలీస్ స్టేషన్ సిఐ గోవిందరావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం టౌన్ పోలీస్ వారు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో ప్రయాణికుల లగేజ్, ఆర్టీసీ పార్సెల్సు తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ గోవిందరావు మాట్లాడుతూ గంజాయి తదితర మత్తు పదార్థాలు రవాణా అరికట్టడానికి తనిఖీలు నిర్వహించినామని తెలిపారు ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ప్రతిచోట నిఘ పెంచామని తెలిపారు.ఎవరికైనా గంజాయి గురించి సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు ఈ తనిఖీలలో సిఐ గోవిందరావు SI రమేష్గా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# పాఠశాల పునఃప్రారంభించడమే లక్ష్యమం

బొబ్బిలి:అక్టోబర్25ప్రభాతవార్త

ఎంతో చరిత్ర కలిగిన సిఎం పాఠశాల పునఃప్రారంభించడమే లక్ష్యమని కాకినాడ సిబిసిఎన్‌సిట్రస్టు చైర్మన్ దీపక్‌కుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక సిబిఎం చర్చఆవరణలో సిబిఎం బొబ్బిలి బొబ్బిలి చైర్మన్ గుంట వేణు ఆద్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సిబిఎం పాఠశాల అన్యాక్రాంత మైయిందని దీనిని పరిరక్షించి యదాస్థానం కల్పించి పేద బడుగు వర్గాల ఆడపిల్లల జీవితాలకు వెలుగు చూసే వరకు మేము పోరాడుతామని అన్నారు. గతప్రభుత్వం చేసిన అక్రమాలకు ప్రస్తుత ప్రభుత్వం వ్యతిరేకించి పేదవిద్యార్థులకు అండగా సంక్షేమ పథకాలు అంద జేస్తుందని అన్నారు.ఈప్రభుత్వం మాకు అంటే మాసంస్థకు చేయూత అందిస్తుంని ఆశాభావం వ్యక్తం చేసారు.స్థానిక ఎమ్మెల్యే సౌరవతో సిబిఎం పాఠశాల మళ్ళీపూర్వవైభవ వస్తుందని అన్నారు. ముత్తబత్తుల రత్నకుమార్‌ను విదులనుంచి తప్పించడంలో బేబినాయన పాత్ర మరువలేనిదని అన్నారు.పాఠశాల అడ్డూరు రత్నకుమార్ మళ్ళీ తెరిపంచేయందుకు చర్యలుతీసుకొంటామని మాసంఘ ప్రతినిధలును మోసం చేడాని ఆయన పై మేము చర్యలుతీసుంటామని బొబ్బిలి సంఘ చైర్మన్‌గుంటవేణు అన్నారు కాకినాడ కార్యదర్శి రాజకుమార్ మాట్లాడుతూ పాఠశాల తెరిచేవరకు న్యాయస్థానంను ఆశ్రయింస్థామన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి జైతిప్పారావు,ట్రెజరర్ విజయ్, టి బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# చీకటి పనులకు నిలయాలుగా సచివాలయ భవనాలు

చీపురుపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :



ప్రజల సొమ్ము కదా మనకేమి పోయింది అనుకున్నారేమో పాలకులు లక్షలాది రూపాయలు ఖర్చుతో హడావుడిగా సచివాలయ భవనాలు మంజూరు చేయడం నిర్మాణం జరపడం కొన్నింటిని ప్రారంభించడం కొన్నింటిని వదిలేయడం అంతా గడచిన ప్రభుత్వం పాలనలో సినీపక్కిలో ముగిసిపోయింది. అవసరమైన చోట సచివాలయం ప్రారంభించి వాడుకులోకి తీసుకురాగా, అవసరమైన చోట నిర్మించిన సచివాలయ భవనాలకు పూర్తిస్థాయిలో బిఉల్లలు చెల్లించకపోవడంతో గుత్తేదారులు సైతం చేతులేత్తాశారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం సగం నిర్మాణం చేసి ఆపేసిన సచివాలయ భవనాలు చీకటి పనులకు కేంద్రాలుగా మారాయి. ఆకతాయిల ఆటపాలకు మందుబాబుల చిందులు చీకటి పనులకు కేంద్రాలుగా మారాయి. గత ప్రభుత్వం సగం చేసి చేతులు దులుపేసుకుని వదిలేసిన భవనాలపై ప్రస్తుత పాలకులు అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ప్రజాధనం వృదా చేసి కట్టిన ఈ నిర్మాణాలను వాడుకులోకి తీసుకురావాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# డ్రైవర్‌లు పాటించాల్సిన జాగ్రత్తలు : టౌన్ సిఐ

సాలూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త



అమరవీరులు పోలీసుల సంస్మరణ వారోత్సవాల భాగంగా టౌన్ సిఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పట్టణంలో ఉన్న లారీ యూనియన్ కార్యాలయంలో వాహనదారులు డ్రైవింగ్ చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు పార్కింగ్ చేసినప్పుడు పాటించాల్సిన నియమాలు వివరించారు. అలాగే మత్తు పదార్థాలు తీసుకుని లారీ ఇతర వాహనాలు ఎటువంటి పరిస్థితులలో నడపరాదని అలా చేసిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదానికి గురైనప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్ నారాయణరావు అవగాహన కల్పించారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.వి.ఎస్.ఎస్.ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ తాతాలకు నేత్ర శస్త్ర చికిత్సలకు తరలింపు

కురుపాం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



పుష్పగిరి కంటి ఆసుపత్రిలో గత వారం శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి వారంతర చికిత్సలు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో 15 మందికి నేత్ర తనిఖీలు నేత్ర వైద్య అధికారి నగేష్‌రెడ్డి నిర్వహించారు. గురువారం దృష్టి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. పరీక్షలు అనంతరం ఎంత జాగ్రత్తగా ఉండాలి, ఏమి ఆహారం తీఉకోవాలి తదితర జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలంలో పరిధిలో ఉన్న సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాలలో గతంలో నిర్వహించిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్ ఉన్న వారిని 28 మందిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరానికి తరలించారు. వీరికి శుక్రవారం శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్‌రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా, వసతి, భోజనం, కళ్లజోళ్లు మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలకు వెళుతున్న రోగులకు పలు సూచనలు జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాలాంటి పేదలకు కంటి చూపులు తెప్పించే బాధ్యతగా తీసుకుని మాకు దగ్గరుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర రజని, సురేష్, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద పోలీసులు మాక్‌డ్రిల్

పాచిపెంట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :



మండలంలో పనసపెద్ది కొనవలస అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు శుక్రవారం సాలూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రామకృష్ణ, పాచిపెంట ఎస్.ఐ కె.వి.సురేష్ మాక్ డ్రిల్‌ను ప్రారంభించారు. మాక్‌డ్రిల్ వలన చెక్‌పోస్టును అంతర్గతంగా పటిష్టం చేస్తుందని సిఐ అన్నారు. మాదక ద్రవ్యాలైనటువంటి గంజాయి వంటి వాటిని, అదేవిధంగా నాటుసారాను అక్రమంగా రవాణా చేస్తున్న సందర్భంలో గుర్తించడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందినటువంటి డాగ్స్‌ను అదేవిధంగా డ్రోన్ కెమెరాలను ఉపయోగించి మాక్ డ్రిల్ నిర్వమించడం జరిగిందని ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ చెక్‌పోస్టు సిబ్బందికి వాహనాలు తనిఖీ విషయంలో మెళికలు సలహాలు సూచనలు ఇచ్చారు.

# వరి పంటకు తెగులు రైతులు ఆందోళన



రామభద్రపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల వరి పంటలు తెగుళ్ళు రావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ అన్నారు. ఈ ఏడాది వర్షాలు అంతంత మాత్రమే కురవడంతో తెగుళ్ల ఎక్కువైపోతున్నాయన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించి వివిధ పంటలకు తెగుళ్ళుకు నివారణకు వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు అందిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పలువురు రైతులు కూడా పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాస రచన పోటీలు

గుర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త




పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా స్థానిక కళాశాలలో వ్యాసరచన పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా సైబర్ నేరాలు అరికట్టడంతో యువత పాత్ర అనే అంశంపై విద్యార్థులకి వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ మేరకు స్థానిక ఎస్.ఐ నారాయణరావు పాల్గొని పర్యవేక్షించారు. ఎస్.ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలను అరికట్టడంతో యువత అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా యువత ఇంటర్ మీడియట్ స్థాయిలోనే వ్యసనాలకు బానిస కాకుండా తమ గోల్ సాదించేందుకు కృషి చేయాలని కోరారు. మంచి సత్ప్రర్తనతో కూడిన విద్యనభ్యసించాలన్నారు. తద్వారా తమ ఆనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.సురేష్‌కుమార్, జాతీయ సేవా పథకం పొగ్రాం అధికారులు టి.ప్రసాద్, గంగరాజు పాల్గొన్నారు.

# ప్రతి మూడు సంఘాలకు విఓఏలను మార్చుకునే అవకాశం ఉంది : మంత్రి కొండపల్లి

విజయనగరం, అక్టోబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రతీ మూడేళ్ళకు విఓఏలను మార్చుకునే అవకాశం డ్వాక్రా సంఘాలకు ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆ యా సంఘాల తీర్మానం ద్వారా విఏఓలను మార్చు కోవచ్చున్నారు. శుక్రవారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశం అనంతరం మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి మీడియాతో మాట్లాడారు. జిల్లాకు ఉపాధి హామీ నిధులు రూ.350 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, ఈ నిధులతో గ్రామాలకు రోడ్లు తదితర మౌలిక వసతులను కల్పించుకునే అవకాశం ఉందన్నారు. వెండార్ షిప్ ద్వారా ఉపాధి హామీ పనుల్లో కాంట్రాక్ట్ వ్యవస్థ వస్తుందనే అపోహ సభ్యుల్లో ఉందని, వెండార్ షిప్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత ప్రభుత్వ హయాంలోనే ప్రవేశపెడుతూ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వాటిని తాము అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూఉపాధి పనుల కోసం తాము రూ.366 కోట్లు తీసుకొ చ్చామన్నారు. గ్రామాల్లో పనులు ఆగినట్లయితే ప్రజలకు నష్టం కలుగుతుందన్నారు. ఉచిత ఇసుకను ప్రజలు తమ వ్యక్తిగత అవసరాల కోసం గ్రామానికి సమీపంలోని గెడ్డ, వాగుల నుంచి ఎడ్ల బళ్ళు, ట్రాక్టర్లపై తెచ్చుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తోందన్నారు. ఈ సమావేశంలో ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు అదితిగజపతిరాజు, బోనెల విజయచంద్ర పాల్గొన్నారు.

## జడ్పీ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం ..

జిల్లాపరిషత్ సమావేశంలో పలు తీర్మానాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. తాటిపూడి జలాశయానికి గొర్రెపాటి బుచ్చి అప్పారావు పేరును కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలుపగా సభ్యులంతా మద్దతు పలికారు. గుర్ల మండలంలో ఇటీవల డయేరియాతో మరణించిన వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానాన్ని చైర్మన్ ప్రతిపాదించగా సభ్యులు ఆమోదించారు.

# సొంత అవసరాలకు ఇసుక ఎక్కడ నుంచైనా తెచ్చుకోవచ్చు

## మంత్రులు కొండపల్లి, సంధ్యారాణి

విజయనగరం, అక్టోబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుకను అందించడానికి కొత్త విధానాన్ని తీసుకొచ్చిందని, సొంత అవసరాల కోసం ఇసుక ఎక్కడ నుంచైనా ఎంతైనా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా తీసుకు వెళ్లే అవకాశాన్ని కల్పించినట్లు మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. సొంత అవసరాలకు తెచ్చుకునే వారిపై ఎలాంటి కేసులు ఉండబోవని, లారీల ద్వారా తెచ్చి పోగుచేసి వ్యాపారాలు చేసే వారిపై మాత్రమే కేసులు పెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణిలు పాల్గొన్నారు. హౌసింగ్‌పై చర్చలో భాగంగా ఉచిత ఇసుకపై సభ్యులు మాట్లాడుతూ ఇసుక దొరకడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. మంత్రులు స్పందిస్తూ



ఇసుకపై ఎలాంటి సీనరేజ్ లేదని, రుసుము లేదని, ఎక్కడ ఇసుక అందుబాటులో ఉంటే అక్కడ నుంచి తెచ్చుకోవచ్చని తెలిపారు. ఇసుక ఉచితమేనని, రవాణా ఖర్చులు లబ్దిదారులే భరించాలని మంత్రులు స్పష్టం చేశారు. ప్రైవేటు భూముల్లో కూడా ఇసుకను తవ్వుకోవచ్చని అయితే మైన్స్‌శాఖ అనుమతిని పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వంతెనలు, రైల్వే ట్రాక్‌ల వద్ద తవ్వితే నేరమని, మిగిలిన చోట ఎక్కడైనా గృహ అవసరాలకు ఇసుకను తీసుకోవచ్చని తెలిపారు. నదులు, ఇసుక రీచ్‌లు లేని ప్రాంతాలు వారు ఇసుకను పొందడం కష్టంగా ఉందని, వారికి ప్రత్యామ్నాయాన్ని చూపాలని ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని జిల్లా పరిషత్ చైర్మన్ కోరారు. ఇసుక అంశంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో గత నాలుగు నెలల్లో 92 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉండేదని, రోజుకు సుమారుగా వెయ్యి టన్నులను ఉచితంగా సరఫరా చేశామని, మెట్రిక్ టన్నుకు 605 రూపాయల నిర్వహణ చార్జీలను మాత్రమే వసూలు చేశామని తెలిపారు. వంగర మండలంలో 75 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను తీసి బొబ్బిలిలో స్టాక్ పాయింట్‌ను పెట్టామని తెలిపారు. తెర్లాం, సంతకవిటిలలో మరో రెండు రిచ్‌లకు అనుమతి ఇచ్చామని తెలిపారు. ప్రస్తుతం 60 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, ప్రస్తుతం జిల్లా అవసరాలకు ఇసుక సరిపోయేటంత ఉందని తెలిపారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రారంభం కాని 12 వేల గృహాలు ఉన్నాయని, వచ్చే మార్చి 31లోగా ప్రారంభం కానివి రద్దవుతాయని, ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో అవగాహన కలిగించి గృహాలు కట్టుకునేలా లబ్దిదారులను చైతన్యం చేయాలని తెలిపారు. గ్రామ సంఘాల అద్యక్షులను కనీసం ఎలాంటి నోటీసు జారీ చేయకుండా 75 వివోలను మార్చేశారని, ఆరోపణలు ఉంటే మార్చవచ్చు గానీ ఎలాంటి ఆరోపణలు లేని వారిని సభ్యులకు కూడా తెలియకుండా మార్చేశారని, దీనికి డిఆర్‌డిఎ సమాధానం చెప్పారని పలువురు జడ్పీటీసీలు డిమాండ్ చేశారు. మంత్రి కొండపల్లి స్పందిస్తూ గ్రామ సంఘాల మార్పుపై శాఖకు ఎలాంటి సంబంధం ఉండదని, 30 సంఘాల సభ్యులు కలిసి అధ్యక్షుడిని ఎన్నుకుంటాయని, వారికి నచ్చపోతే వారే ఓటింగ్ ద్వారా మార్చుకుంటారని వివరించారు. గ్రామ సభల్లో తీర్మానం చేసి 51 శాతం మంది ఓటింగ్ ఎవరికి ఉంటే వారే అధ్యక్షులుగా ఉంటారని చెబుతూ ఇందుకు విరుద్ధంగా జరిగి ఉంటే ఆ యా తీర్మానాలను పంపాలని డిఆర్‌డిఎ పిడికు సూచించారు. జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాట్లా డుతూ ఉపాధి హామీ నిధులతో గ్రామ సభల్లో ఆమోదం పొందిన పనులను మాత్రమే చేయడం జరుగుతోందని, పంచాయతీ తీర్మానం లేకుండా చేస్తున్న పనులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు,ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర, పార్వతీపురం జె.సి శోభిక, జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ, రెండు జిల్లాలకు చెంది జడ్పీటీసీలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మక్కువ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

తుండ పీడర్‌లో 111 కె.విపైనా ఆర్డీఎస్ఎస్ వర్క్స్ కారణంగా ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇజనీరు కె.గోపాలరావు నాయుడు తెలిపారు. ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

# గ్రామ దేవత పండుగ సందర్భంగా రోడ్లు వేస్తున్న యువకులు

మెంటాడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండలంలో జగన్నాథపురం పంచాయతీ లో గ్రామదేవత పండుగ సందర్భంగా కిలోమీటరు ఉన్నారా రోడ్డును జెసిబి ట్రాక్టర్ జంగిల్ క్లియర్స్ చేసి గొయ్యిలు కప్పేశారు. గ్రామాలకు చినుకు పడితే ఎటు వెళ్ళలేని పరిస్థితి నెలకొంటున్నప్పటికీ గ్రామ దేవత పండుగ అందరూ కలిసికట్టుగా చేసుకోవాలని ఉద్దేశ్యంతో ఆటో డ్రైవర్లు ట్రాక్టర్ ఓనర్స్‌తోనే రోడ్డును ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనాలకు గత రెండు రోజులుగా కష్టపడి పని చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దశాబ్దాల గడుస్తున్న పాలక పక్ష నేతలు ఎన్నికలు వచ్చేసరికి మీకు అది చేస్తా ఇది చేస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు వేసుకున్న తరువాత తమ ముఖాన్ని చాటేసే రోజులు లేకపోలేదు. మొత్తానికి గ్రామ దేవత పండుగ సందర్భంగా గుంతలను యువత పునుకుని గుంతలను పూడుస్తున్నారని అక్కడ గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అఖిల భారత పశుగణన కార్యక్రమం



గరుగుబిల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా ఈ నెల 25 నుంచి 28 ఫిబ్రవరి వరకు అఖిల భారత పశు గణన చేపట్టేందుకు అనిన చర్యలు తీసుకున్నామని పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల కార్యదర్శి ఎం.నాయక్ తెలిపారు. పశు సంవర్ధకశాఖ కార్యాలయం నుంచి పశు సంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల కార్యదర్శి ఎం.ఎం.నాయక్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారులకు 21వ అఖిల బారత పశు గణన నిర్వహణపై తగు సలహాల, సూచనలు అందించామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మన రాష్ట్రంలో మొత్తం 1.50 కోట్ల కుటుంబాలకు సంబందించిన పశువుల వివరాలను నమోదు చేయాల్సి ఉందన్నారు. గ్రామీణ బారతదేశంలో పశువుల పెంపకం కీలకమైన ఆర్థిక వనరు, ఇది జాతీయ ఆర్థిక వ్యవస్థా అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందన్నారు. పశు గణన ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారన్నారు. టివీచానళ్ళల్లో స్క్రోలింగ్ సందేశాలతో వమా ప్రజలకు అగాహన కల్పించే ప్రచారం 25 అక్టోబర్ నుంచి ప్రారంభిస్తామన్నారు.

# అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

లక్కవరపుకోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :



మండలంలో శు క్రవారం 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎల్.కోట వెటర్నరీ కేంద్రంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. అలాగే విషయసేకరణ దారులకు కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమం ఎల్.కోట వెటర్నరీ డాక్టర కె.గాయత్రి ఎమ్మెల్యేకి వివరించారు. ఐదు సంవత్సరాలకి ఒకసారి ఈ పశుగణన కార్యక్రమం పశుసంవర్ధకశాఖ వారిచే జరపబడుతుందన్నారు. ఆవులు, గేదెలు గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, తదితరాలు సమాచారం సేకరించి తద్వారా వచ్చే ఐదు ఏళ్ళలో పశుగణ రంగ పథకాలు రూపకల్పనికి ప్రణాళికలు తయారు చేస్తారని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస, ఎస్.కోట, సహాయ సంచాలకులు గంగాదర్, అలాగే చలపతి రావులు పాల్గొన్నారు.

# డాక్టర్ వరలక్ష్మికు అత్యున్నత పురస్కారం

శృంగవరపుకోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :



ఎస్.కోట డాక్టర్ వరలక్ష్మి హాస్పటల్ అలాగే సిబిఎస్ఈ స్కూల్ అధినేత డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి అత్యున్నత పురస్కారం అందుకున్నారు. మద్యం వ్యసన పరులకు దూరంగా ఉండేందుకు ఉచితంగా మందులు పంపిణీ అలాగే వారి కుటుంబాలకు సహాయ కార్యక్రమాలు అదేవిధంగా పేద విద్యార్థులకు ఉచితంగా సహాయం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఈ నెల 17న దేశ రాజధాని డిల్లీలో నిర్వహించిన గ్లోబల్ ఉమెన్ ఇన్‌స్పేరేషన్ కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మికు అత్యున్నత పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది హాస్పటల్ సిబ్బంది డాక్టర్ వరలక్ష్మికు అభినందనలు తెలిపారు.

# సివిల్ సప్లయి గొడౌన్ తనిఖీ



పాచిపెంట, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

పాచిపెంట సివిల్ సప్లయి గొడౌన్‌ను సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నిల్వలను పరిశీలించి రికార్డులు సక్రమంగా ఉండాలని లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్‌కు హెచ్చరించారు. తరువాత సమీపంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పదోతరగతి విద్యార్థినులను పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేశారు. భోజనశాలను అలాగే స్నాన గదులను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో 371 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారని వారికి స్నానం గదులు మరుగుదొడ్లు సరిపోవడం లేదని అదనంగా మంజూరు చేయాలని సబ్ కలెక్టర్ హెచ్ఎంకు సూచించారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ

చీపురుపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కంపొనెంట్ వర్క్స్‌లో భాగంగా అభివృద్ధి పనులకు పట్టణంలో జగన్నాథరాజ కాలనీవీధిలో సుమారు పది లక్షల రూపాయల నిధులతో మంజూరైన సిమెంటు కాలువ పనులను ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సర్పంచ్ మంగళగిరి సుధారాణి మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, జిల్లా యువజన ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, తదితరులు శురకవారం భూమి పూజ చేశారు. వీరిటో పాటు వైఎస్ ఎంపిపి పతివాడ రాజారావు, సిమెంటు కాలువపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యరకమంలో ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సరపంచ్ మంగళగిరి సుధారాణి, జడ్పీటీసీ మీసాల వరలహాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# చోరీ సొత్తు స్వాదీనం నిందితుడు అరెస్టు

గరివిడి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

స్థానిక గర్భాం రోడ్డులో నివసిస్తున్న చెరుకూరి వెంకటరమణమూర్తి ఇంట్లో జరిగిన చోరీ కేసులో నిందితులను శుక్రవారం గరివిడి ఎస్.ఐ లోకేశ్వరరావు అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాదీనం చేసుకున్నారు. విజయనగరం పూల్‌బాగ్ కాలనీకి చెందిన దశమంతుల జగదీష్, బంగారు సోమశేఖర్‌లను ఎస్.ఐ సిబ్బందితో విజయనగరం పూల్‌బాగ్ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహ వద్ద పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల నుంచి పదకుండా గ్రాముల బంగారుం ఆభరణాలు, ఒకటివి, వెండి సామాన్లు స్వాదీనం చేసుకున్నారు. కాగా నిందితుల నేరాన్ని అంగీరించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలి



కురుపాం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

భారత జనతాపార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లాలో పెద ్ద ఎత్తున చేపట్టినట్లు జిల్లా బిజెపి అద్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కురుపాంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఐదువేలుకు పైడి సభ్యత్వ నమోదు చేయించాలని ఆయన అన్నారు. కురుపాం అడ్డాకుల గీతారాణి తదితరులు సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేషన్ కౌన్సిల్ మెంబర్ నడుకూరి దూళికేశ్వరరావు, మండల అద్యక్షుడు ఆనంద్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు నాయుడు, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జరజాపుపేట ముత్యాలమ్మ అమ్మవారి

# వనం గుడి ప్రతిష్టా మహోత్సవాలు

నెల్లిమర్ల,అక్టోబరు 25 ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట గ్రామ దేవత ముత్యాలమ్మ వనం గుడి ప్రతిష్టా మహోత్సవాలు గత రెండు రోజుల పాటు అట్టహాసంగా జరిగాయి. చంపావతి నది తీరంలో ఉన్న ముత్యాలమ్మ వనం గుడి ని లక్షలాది రూపాయిలు వెచ్చించి అన్ని హంగులతోఅభివృద్ధి చేశారు. వనం గుడికి భారీ ప్రహరీ గోడతో పాటు భక్తులు కూర్చునేందుకు వీలుగా పార్కింగ్ టైల్స్‌తో గచ్చు, ముఖద్వారం నిర్మాణం, వేడుకలు, ఉత్సవాలు జరుపుకునేందుకు వీలుగా భారీ షెడ్, సిమ్మెంట్ బల్లలు ఏర్పాటుచేశారు. అలాగే తాగు నీటి సౌకర్యం కూడా కల్పించారు. ఈ ప్రతిష్టా మహోత్సవాలను పురస్కరించుకుని గత రెండు రోజుల పాటు గవ్యాంత పూజలు, వాస్తు పూజు, వాస్తు హోమం, పీఠార్చన, యంత్ర రాజార్చన, యంత్ర స్థాపన, శాంతి హోమం, దిశోహోమం, తత్వాను సంధానాది హోమాలు, మహాపూర్ణాహుతి, గోదర్శనం, ప్రజాదర్శనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర మ్మన్ కర్రోతు బంగార్రాజు, టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, అవనాపు సత్యనారాయణ,జనసేన నాయకులు లోకం ప్రసాద్, చనమల్లు వెంకటరమణ, అవనాపు విక్రమ్, రవా ్వ నాని, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని,ఎం.ఎం,నాయుడు, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, బిజెపి నాయకుడు బూర్లె శ్రీధర్,నల్లి శేఖర్,తుమ్మ్మ వెంకటరమణ, కాళ్ల రాజశేఖర్,ఆలయ కమిటి పెద్దలు మద్దిల సన్యాసిరావు, మద్దిల వాసు, మద్దిల సత్యనారాయణ, వైసిపి నాయకుడు చిక్కాల సాంబశివరావు, చిన్న శ్రీను కుమార్తె సిరిసహస్ర,ఎంఇఓలు సప్పా భాను ప్రకాష్, మజ్జి శ్రీనివాసరావు, పోలుబోతు రామారావు, ఉపాధ్యాయులు చిప్పాడ రమేష్‌కుమార్, రేవల్ల ఆదినారాయణ, కడలి సత్యసాయి గణేష్ ,సుంకర మోహనరావు, తాలాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ ప్రజా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 15 వినతులు



శ్రీకాకుళం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ప్రజల నుంచి 15 ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్స్ ద్వారా తక్షణమే తెలియపర్చి చట్ట ప్రకారం చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి: జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సిబ్బంది ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఎచ్చెర్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో నిర్వహించిన పోలీస్ పరేడ్‌కు జిల్లా ఎస్పీ హాజరయ్యారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, ప్రతి రోజు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించి మానసిక, శారీరకంగా ధృడంగా ఉండాలని అలాంటప్పుడే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది కొరకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలువురు పోలీసు సిబ్బంది వారి యొక్క వ్యక్తిగత, ఉద్యోగ రీత్యా సమస్యలను వినతుల రూపంలో తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్.శేషాద్రి, ఆర్ఐ కె.నర్సింగరావు, ఎస్సైలు ఏ.ఆర్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా 'డబుల్ ఇస్మార్ట్'

గార, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వస్తుందని పూరి జగన్నాథ్ డైరెక్షన్, ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన డబుల్ ఇస్మార్ట్ సినిమాను అక్టోబర్ 27 ఆదివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ ప్రీమియర్‌గా అందిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుందని, అతను గ్లియోమా నిర్ధారణ అయిన తర్వాత మరణం నుంచి తప్పించుకోవడానికి ఆరాటపడతాడని అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుందన్నారు.

## జెనరేటివ్ ఏఐని ముఖ్యమైనవిగా పరిగణించిన భారతీయ వ్యాపార నాయకులు

అరసవిల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

వచ్చే రోజుల్లో ఏఐ వ్యాపార విజయానికి దోహదపడుతుంది అనే బలమైన ఏకాభిప్రాయాన్ని సుమారు 300మంది సి సూట్ నాయకులు సేల్స్ ఫోర్స్ సర్వేలో కనుగొన్నారు. ఆకట్టుకునే 99% మంది ప్రతివాదులు ఉత్పాదక ఏఐని ఒక ముఖ్యమైన అంశంగా గుర్తించారు. ఇది భారతీయ కార్పోరేట్ ల్యాండ్ స్కేప్‌లో ఏఐ ఆధారిత పరివర్తన వైపు ప్రధాన మార్పును హైలెట్ చేస్తోంది.

## కష్టాలను, పేదరికాన్ని ధైర్యంగా అధిగమించండి

సంతకవిటి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



సంతకవిటి మండలం మందరాడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపకుల ఆహ్వానం మేరకు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ పాఠశాలకు విచ్చేసి మాట్లాడారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని ధైర్యంగా ఎదర్కోవాలని మహాత్ముల జీవిత చరిత్రలు వారు పడ్డ కష్టాలు తెలుసుకుని మనం కూడా అంతే ధైర్యంతో ముందుకు సాగాలని, మనిషి ఉన్నత స్థితికి చేరుకోవడానికి పేదరికం కష్టాలు ఎంత మాత్రం అడ్డు కాదని, బలమైన సంకల్పంతో మంచి లక్ష్యాలను ఏర్పరుచుకుని నిరంతర శ్రమతో ధైర్యంతో విజయాలను సాధించి నలుగురికి ఆదర్శంగా నిలవాలని, విలువలతో జీవించాలని మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉరిటి రవిశంకర్, ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు, ఎం.శ్రీనివాసరావు, పల్లి గౌరీనాయుడు, రేవంత్‌కుమార్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కపాసుకుద్దిలో వైద్య శిబిరం



కవిటి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలం రాజపురం పిహెచ్‌సి డాక్టర్ శశిధర్ నేతృత్వంలో శుక్రవారం కపాసుకుద్ది గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధ పడుతున్న పలువురు రోగులను పరిశీలించి మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రస్తుతం వైరల్ జ్వరాలు ఉన్నాయని, అవి కూడా పూర్తిస్థాయిలో కాకుండా కొద్ది మందికి మాత్రమే ఉన్నట్లు తెలిపారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత లేనిదే జ్వరాలు అదుపులోకి రావని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

## పాలకమండలిలో నాయీబ్రాహ్మణులకు చోటు

వీరఘట్టం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



దేవాలయాల పాలక మండలిలో సభ్యులుగా నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అరకు పార్లమెంటరీ సాధికార సమితి కన్వీనర్ దల్లవలస శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులకు అన్ని దేవాలయాల పాలక మండలిలో సభ్యులుగా అవకాశం కల్పించే విధంగా కేబినేట్ మీటింగ్‌లో తీర్మానం చేయడం మంచి శుభపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అలాగే దేవాలయాల్లో పని చేసే నాయీబ్రాహ్మణులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే కనీస వేతనం 25వేల రూపాయలు ప్రకటించడం ఎంతైనా హర్షణీయమని ఆయన అన్నారు. దేవాలయాల్లో పని చేసే వాయిద్య కళాకారులకు, వృత్తిదారులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. కార్పోరేట్ సంస్థల స్థాయిలో సెలూన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రోత్సాహలను అందించాలన్నారు. షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందివ్వాలని, పోలీస్ బార్బర్, హాస్పిటల్‌లలో బార్బర్ పోస్టుల నియామకం కోసం ఇచ్చిన జీవో 26ను అమలయ్యే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు. మున్సిపల్, పంచాయతీ కాంప్లెక్స్‌లో నాయీబ్రాహ్మణులకు షాపులు కేటాయించాలని అన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బ్యూటిషన్ కోర్సులు, సంగీత కాలేజీలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు. గత వైకాపా 5 ఏళ్ల పాలనలో సంక్షేమం పేరుతో పది వేల రూపాయలు ఇవ్వడం ఎలా సంక్షేమవుతుందని ఆయన ప్రశ్నించారు. చేతి వృత్తుల వారికి పరికరాలు ఇచ్చి వారిని అక్కున చేర్చుకుని ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు.

## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

కోటబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా పలాసలో నవంబర్ 9, 10 తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని మండల సీపీఎం కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో సీపీఎం నాయకులు బోర శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో సీపీఎం మండల కార్యదర్శిగా హెచ్ ఈశ్వరరావును మండల మహాసభకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆనందరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషణ కీలక ఆర్థిక వనరు : తమ్మినేని



ఆముదాలవలస, అక్టోబర్ 25 ప్రభాతవార్త

గ్రామీణ భారతదేశంలో పశువుల పెంపకం కీలకమైన ఆర్థిక వనరు అని టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరనలో పశువు గణన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు పసుపుసన అదనపు ఆదాయాన్ని అందిస్తుందని తెలిపారు. భూమి లేని కుటుంబాలకు ప్రాథమిక ప్రకృతి వైపరీత్యాలు సంక్షోభ సమయాల్లో గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ఆదాయ వనరుగా ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ నెల 25 నుంచి 2025 ఫిబ్రవరి వరకు పశు గణన చేపట్టేందుకు పశుసంవర్ధకశాఖ సిద్ధమైందని వివరించారు. కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పశుగణన భవిష్యత్ ప్రణాళిక విధాన రూపకల్పనకు కీలకమైన సమాచారాన్ని అందిస్తుందని వివరించారు. ఇది పశుసంవర్ధక రంగానికి ఏపీలోని పశుసంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాలు సమర్ధవంతంగా రూపొందించడానికి దోహద పడుతుందని అన్నారు. ఈ పశుగణన ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి ఆర్.ఆనందరావు, మున్సిపల్ ఆర్ఐ తమ్మినేని గోవిందరావు, పీవీకే రాజు, మున్సిపల్ సిబ్బంది, పశుసంవర్ధకశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుల్లపాడు పాఠశాల పరిశీలన

రేగిడి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని గుల్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి.ప్రసాదరావు అలాగే బి.ఎరకయ్యలు ఇన్‌స్పెక్షన్ పానల్ మెంబర్ సీతన్నాయుడుతో కలిసి పిల్లల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. అభ్యాసన సామర్థ్యాన్ని చూసి తెలుసుకుని సంతృప్తి చెందారు. పిల్లలకు సృజనాత్మక శక్తిని పెంపొందించేలా విద్యను బోధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.అప్పలనాయుడును కోరారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి చెందారు.

## నర్సరీని పరిశీలించిన ఏపీఓ



వీరఘట్టం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని కిమ్మి గ్రామంలో పెంచుతున్న నర్సరీని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ జి.సత్యంనాయుడు శుక్రవారం పరిశీలించారు. ఇక్కడ నర్సరీలో మునగ పంటకు సంబంధించి నర్సరీని తయారు చేస్తున్నారు. అయితే రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ మునగ పంటను విస్తృతం చేయాలని తద్వారా రైతులు ఆర్థికంగా ఎదుగుతారని ఆయన చెబుతూ అక్కడ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈయనతో పాటు సర్పంచ్ గురనా రామ్మోహన్‌రావు, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## ఆరుబయట విద్యార్థులకు బోధన



సీతంపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఐటిడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పశువులు శాలను తలపిస్తోంది. కనీసం విద్యార్థులు చదువు కోవడానికి అవసరమైన వసతి సౌకర్యంలేక ఆరుబయట విద్యార్థులకు పాఠాలు బోధించవల్సిన పరిస్థితి నెలకొందని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు ఆరోపించారు. సీతంపేట మండలం మర్రిపాడు పంచాయతీ మూడు గిరిజన గ్రామాల్లో ఉన్న విద్యార్థులు ఎగువదార బంధంలో ఉన్న పాఠశాలకు వెళ్లి చదువుకోవల్సిన పరిస్థితి ఉంది. ఎత్తయిన కొండ శిఖర ప్రాంతం కావడం రహదారి సౌకర్యం లేకపోవడం ఈ గ్రామంలో ఆదివాసి విద్యార్థుల పాలిట శాపంగా మారింది. కనీసం చదువుకుందామన్నా సరైన పాఠశాల లేకపోవడం గ్రామస్తుల శ్రమదానంతో ఏర్పాటు చేసిన తాత్కాలిక రేకుల షెడ్‌లోనే పాఠశాల నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో 20 మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. ఐటిడిఏ అధికారులు ఎన్నిసార్లు విన్నవించిన ప్రయోజనం లేదని తిరుపతిరావు ఆరోపించారు. నాడు నేడు నిధులు ఏమయ్యాయో అధికారులకే తెలియాలని అన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రాథమిక పాఠశాలలకు శాశ్వత భవనాలు కల్పించాలని కోరారు.

## శాంతినికేతన్‌లో ప్రపంచ కళాకారుల దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో ప్రపంచ కళాకారుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, చేతిరాత పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సృజనాత్మకత వెలికి తీసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేనేజర్ కెసిపూరి, ఉపాధ్యాయులు సురేఖపట్నాయక్, సునీత, తనూజ, శ్రీధర్, సుదీప్త పట్నాయక్ పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బెల్లుపడ కస్తూర్భా గాంధీ బాలిక విద్యాలయంలో పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. టౌన్ ఎస్సై చిన్నంనాయుడు, హెడ్ కానిస్టేబుల్ రామారావు పర్యవేక్షించారు. అలాగే పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైం నిరోధనలో యువత పాత్ర అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. రూరల్ ఎస్సై శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎం.తోటూరు ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రూరల్ హెచ్‌సి భోగిరాజు ఈ పోటీలను పరిశీలించారు.

## రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి

జలుమూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని కరవంజి సచివాలయ పరిధిలోని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మార్ జె.రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములు విషయంలో పడుతున్న సమస్యలను సరిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు కార్యక్రమాన్ని అమలు చేసిందని పేర్కొన్నారు. భూముల విషయంలో రైతులు సరి చేయించుకోవడానికి రెవెన్యూ సదస్సులలో వారి వద్దనున్న పత్రాలను సమర్పిస్తే వాటిని అధికారులు పరిశీలించి సరిచేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరవంజి సర్పంచ్ రీ సర్వే డిటి శంకరరావు, మండల సర్వేయర్ తర్ర నాగేశ్వరరావు, ఆర్ఐ కిరణ్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఐక్యతగా ఉందాం... కుట్రలు తిప్పికొడదాం

### ఎల్ఐసి ఏజెంట్ల సమావేశంలో వక్తలు



కంచిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

భారతీయ జీవిత బీమా సంస్థ అక్టోబర్ 1 నుంచి అమలు చేస్తున్న కొత్త వ్యాపార విధానం ఇటు ఏజెంట్లకు అటు గ్రామీణ ప్రజలకు సమస్యాత్మకంగా మారిందని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి సమస్యలు పరిష్కరానికి ఆలిండియా ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు దేశం యావత్తు ఏజెంట్లు చేపడుతున్న ఆందోళన పట్ల కొన్ని స్వార్థపర శక్తులు కుట్రలకు పాల్పడుతున్నారని వక్తలు ఆరోపించారు. సోంపేటలో శుక్రవారం పలాస ఏజెంట్లు అసోసియేషన్ సమావేశం జరిగింది. యూనియన్ నేతలు రాజేంద్రనాయుడు, కోదండరావు, ప్రకాష్, ఢిల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, చిన్నారావు తదితరులు మాట్లాడుతూ ఐక్యతగా ఏజెంట్లు చేస్తున్న పోరాటం ద్వారా యాజమాన్యం ఆలోచనలో పడిందని అన్నారు. ఈ పరిస్థితిలో ఏజెంట్లు ఐక్యత దెబ్బ తీసేలా కొందరు ఉద్యోగులు చేస్తున్న నిర్వాకం ఎట్టి పరిస్థితుల్లోను సహించేది లేదని అన్నారు. ఇటువంటి కుట్రపూరిత చర్యలను ఏజెంట్లు ఐక్యతగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పాలసీదారుల బోనస్ పెంచాలని, ఏజెంట్స్ కమిషన్ పెంచాలని, లక్ష రూపాయలు కనీస పాలసీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఏజెంట్లు వసంతరావు, రామ్మూర్తి, వాసుదేవరావు, పద్మలోచన తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



సంతబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని అప్పుడే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకుంటామని సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఉపయోగంపై శుక్రవారం బోరుభద్ర కూడలిలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవడానికి హెల్మెట్ చాలా అవసరమన్నారు. ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది మృత్యువాత పడుతున్నారని చెప్పారు. హెల్మెట్ ధరించని వారిపై తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలన్నారు. ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. వాహనదారులు హెల్మెట్ బరువు కాకుండా బాధ్యతగా భావించాలని చెప్పారు. హెల్మెట్ మా శాసనం కాదు, మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధమని అన్నారు. రోడ్డు చిన్నదైనా పెద్దదైనా పడితే ప్రమాదమేనని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

## రెండు ఇసుక లారీలు సీజ్



ఆముదాలవలస, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఇసుక అక్రమణదారులు ప్రభుత్వం ఉచిత పాలసీ విధానాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. పగలు నది పరివాహక ప్రాంతాల్లో ఇసుకను ట్రాక్టర్లతో తెచ్చి అనువైన ప్రదేశంలో ఉంచి సాయంత్రం నుంచి ఇసుక లారీలతో ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. దీనిలో భాగంగా కొత్తవలస సమీపంలో సాయంత్రం ఐదు గంటలకు రెండు ఇసుక లారీలను తహశీల్దార్ రాంబాబు తన సిబ్బందితో దాడి చేసి సీజ్ చేశారు. సీజ్ చేసిన లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఆర్ఐపి గోవిందరావు, మైన్స్ అధికారి మాణిక్యలరావు, వీఆర్వో అప్పన్న, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల పెంపకంలో అప్రమత్తత చాలా కీలకం



ఆముదాలవలస, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం ఆమదాలవలస సంయుక్తంగా స్వదేశీ మత్స్యకార సహకార సంఘ సభ్యులకు వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చేపల పెంపకంలో వాతావరణ ప్రభావం అధికంగా ఉంటుందని అప్రమత్తత చాలా ముఖ్యమని తెలిపారు. శిక్షణలో భాగంగా మత్స్యశాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ సహజ మంచినీటి వనరులలో చేపల దిగుబడికి నేల, నీరు గుణాల యాజమాన్యం చాలా కీలకమని, రైతులు చేప పిల్లల పెంపకం చేపట్టడంలో నూతన పద్ధతులను ఆచరించి ఆదాయ మార్గాలను ఏర్పరుచుకోవచ్చని ప్రస్తుత పరిస్థితుల్లో చేపలకు వచ్చే వ్యాధులను నివారించుకోవడానికి సూచనలు చేస్తూ శిక్షణల ద్వారా సాంకేతికను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని స్వదేశీ మత్స్యకార సహకార సంఘ సభ్యులు, మత్స్య సహాయకుడు భాస్కర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు జిఎస్ రాయ్, సునీత, హరికుమార్, కిరణ్, అనూషలు పాల్గొన్నారు.

## కోరన్న మంగన్న వర్ధంతి జయప్రదం చేయండి

సీతంపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త

గిరిజన హక్కుల కోసం పోరాడి ఆసువులు బాసిన కోరన్న మంగన్న 55వ వర్ధంతి ఈ నెల 31న సీతంపేటలో నిర్వహించడం జరుగుతుందని ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

# ఎదురు లేని టీమిండియా



## పేస్ అస్త్రంతో సత్ఫలితాలు
## సొంత గడ్డపై టెస్టుల్లో జెట్ స్పీడ్

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా టీమిండియాతో సిరీస్ అంటేనే ఇతర దేశాల జట్లు భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో స్పిన్‌తో దెబ్బకొట్టిన టీమిండియా, ఇప్పుడు పేస్ అస్త్రాన్ని ప్రయోగించి ఫలితం రాబట్టడంలో పట్టు బిగిస్తోంది. ఇలాంటి ఫిట్‌ను సాధించిన ఏకైక జట్టుగా భారత్ నిలిచింది. ఒకటి రెండు టెస్టు మ్యాచ్‌ల్లో మినహా టీమిండియా గత 12 ఏళ్లుగా సిరీస్ ఓటమే లేకుండా జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. దీంతో ఎంతటి ప్రత్యర్థి అయినా సొంత గడ్డమీద భారత్ జట్టును ఓడించాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. తాజాగా స్వదేశంలో తమకు తిరుగులేదని టీమిండియా మరోసారి నిరూపించింది. పాకిస్థాన్‌ను ఓడించి జోష్ మీదున్న బంగ్లాదేశ్‌ను రెండు టెస్టుల సిరీస్‌లో టీమిండియా మట్టి కరిపించింది.

బంగ్లాదేశ్‌తో తొలుత చెన్నై మైదానంలో జరిగిన మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచిన భారత్, వర్షం కారణంగా ఫలితం వస్తుందో లేదోనన్న సందేహాల మధ్య సాగిన రెండో టెస్టులోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయం సాధించింది. ఇప్పటికే ఓటముల కంటే విజయాలే ఎక్కువగా సాధించిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టిస్తోంది. ఇప్పటి వరకూ 581 టెస్టులు ఆడిన టీమిండియా 180 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, 178 టెస్టుల్లో ఓటమి పాలైంది. అయితే గత 12 ఏళ్లుగా భారత్ ఒక్క సిరీస్‌ను కూడా కోల్పోలేదు. ధోనీ కెప్టెన్సీలో టీమిండియా 2012/13 సీజనులో ఇంగ్లండ్‌తో 1-2 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఆ తర్వాత నుండి తాజాగా బంగ్లాతో సిరీస్ వరకూ 18 టెస్టు సిరీస్‌లను వరుసగా గెలుచుకుంది. ఇప్పటి వరకూ స్వదేశంలో జరిగిన ఏ ఒక్క సిరీస్‌ను ప్రత్యర్థికి ఇవ్వలేదు. అంటే దాదాపు 4,300కు పైగా రోజుల నుండి గెలుస్తూనే ఉంది. ఇక దక్షిణాఫ్రికా జటుటన దాదాపు 1,704 రోజుల పాటు స్వదేశంలో సిరీస్ ఓటమే లేకుండా సాగిపోయింది. చివరిసారిగా 2019/20లో ఆ జట్టు ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగు టెస్టు సిరీస్‌ను 3-1 తేడాతో కోల్పోయింది. అలాగే ఆస్ట్రేలియా స్వదేశంలో బలమైనదే కాని భారత్ చేతిలోనే బోర్డర్-గవస్కర్ ట్రోఫీ-2021ని కోల్పోయింది. అప్పటినుండి 1,348 రోజుల పాటు సొంత మైదనాంలో ఒక్క టెస్టు సిరీస్‌ను కూడా చేజార్చుకోలేదు. కాగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ టీమ్‌ల మధ్య పోరాటం ఉత్కంఠంగా ఉంటుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌కు చెక్ పెట్టే అవకాశం భారత్‌కు వచ్చినా కాస్తలో అది మిస్ అయింది. కానీ ఆసిస్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదలిపెట్టే జట్టు కాదు. దాదాపు మూడున్నరేళ్ల క్రితం 1,200 రోజులకు పైగా ఇంగ్లండ్‌ను ఆస్ట్రేలియా దెబ్బ కొట్టింది. ఆ తర్వాత బజ్‌బాల్ క్రికెట్‌తో ఇంగ్లీష్ జట్టు వరుసగా గెలుస్తూ వస్తోంది. ఇక పసికూనగా పేరొందిన జింబాబ్వే కూడా గత 589 రోజులుగా తమ దేశంలో టెస్టు సిరీస్‌ను కోల్పోలేదు. చివరిగా 2023 ఫిబ్రవరిలో వెస్టిండీస్ చేతిలో సిరీస్‌ను చేజార్చుకుంది. ఆ తర్వాత ఒక్క టెస్టూ ఆడకపోవడం గమనార్హం.

పాకిస్థాన్ విషయానికి వస్తే గత కొన్నేళ్లలో ఎవరిపైనైనా గెలిచిందంటే అది ఒక్క శ్రీలంకపైనే అని చెప్పుకోవచ్చు. 2023 జూలైలో రెండు టెస్టుల సిరీస్‌ను శ్రీలంక కోల్పోయింది. అప్పటి నుండి మూడు సిరీస్‌లు జరిగితే అన్నింటినీ లంక కైవసం చేసుకుంది. దీంతో 427 రోజులుగా సిరీస్‌ను ఓడిపోని జట్టుగా శ్రీలంక కొనసాగుతోంది.




## భారత్ ముంగిట భారీ లక్ష్యం
### టెస్ట్‌లో 301 పరుగుల ఆధిక్యంలో కివీస్

**న్యూఢిల్లీ:** టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టు బిగిస్తోంది. భారత్ కంటే ఇప్పటికే భారీ స్కోర్ చేసి ఆధిక్యంలో కొనసాగుతోంది. పూణే వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో రెండో రోజు శుక్రవారం నాటి ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 301 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 5 వికెట్ల నష్టానికి 195 పరుగులతో ఉంది. ఓపెనర్ టామ్ లేథమ్ 133 బంతుల్లో 86 పరుగులు, 10 ఫోర్లు చేసి సెంచరీతో ఆకట్టు కున్నాడు. ప్రస్తుతం క్రీజులో గ్లెన్ ఫిలిప్ 9 పరుగులు, టామ్ బ్లండెల్ 30 పరుగులతో ఉన్నారు. భారత్ బౌలర్లు వాషింగ్టన్ సుందర్ 4 వికెట్లను పడగొట్టగా, రవిచంద్రన్ అశ్విన్ 1 వికెట్ దక్కించుకున్నాడు. అంతకు ముందుకు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 156 పరుగులకు ఆలౌట్ అయింది. బౌలింగ్‌లో అదరగొట్టిన టీమిండియా, బ్యాటింగ్‌లో తడబాటుకు గురైంది. 16-1 ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ రెండో రోజు శుక్రవారం పెద్దగా రాణించ లేకపోయింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ 30 పరుగులు, శుభ్‌మన్ గిల్ 30 పరుగులు, రవీంద్ర జడేజా 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. భారీ అంచనాలతో క్రీజులోకి దిగిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 1పరుగుతో తీవ్ర నిరాశ పర్చాడు. మిచెల్ శాట్నర్ 7 వికెట్లతో సత్తా చాటగా, గ్లెన్ ఫిలిప్ 2 వికెట్ల, టిమ్ సౌథీ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా తొలి ఇన్నింగ్స్‌లోనే 103 పరుగుల ఆధిక్యం సంపాదించిన కివీస్, రెండో ఇన్నింగ్స్‌లోనూ పట్టు బిగిస్తోంది. ఇప్పటికే సగం వికెట్లు కోల్పోయినా 301 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇక మూడో రోజు న్యూజిలాండ్ ఎక్కువ సమయం బ్యాటింగ్ కొనసాగితే టీమిండియా ముందు భారీ టార్గెట్ ఉంచడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో సహజ ఓటమి



**న్యూఢిల్లీ:** అబిర్టో టాంపికో ఓపెన్ డబ్ల్యూటీఏ-125 ఛాలెంజర్స్ టెన్నిస్ టోర్నీలో భారత్‌కు ఎదురు దెబ్బతగిలింది. భారత్ నంబర్ వన్, తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ ఓటమిని చవిచూసింది. మెక్సికోలో జరుగుతున్న ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ మెయిన్ డ్రా తొలి రౌండ్‌ను దాట లేక సహజ పరాజయం పాలైంది. టాప్ సీడ్, ప్రపంచ 97వ ర్యాంకర్ స్పెయిన్‌కు చెందిన నూరియా పారిజా దియాజ్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 284వ ర్యాంకర్ సహజ 5-7, 4-6తో ఓడిపోయింది. గంటా 55 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును ఒకసారి బ్రేక్ చేసింది.

## ఒక్క పరుగుకు 8 వికెట్లు



### 53 పరుగులకే కుప్పకూలిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా దేశీ టోర్నీ వన్డే కప్‌లో వెస్టర్న్ ఆస్ట్రేలియాకు ఊహించిన పరాభవం ఎదురైంది. టాస్మానియాతో మ్యాచ్‌లో 52 పరుగుల వద్ద కేవలం 2 వికెట్లు కోల్పోయిన ఈ జట్టు తదుపరి ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. ఈ స్కోరుకు కేవలం ఒక్క పరుగు జత చేసి మిగిలిన 8 వికెట్లు నష్టపోయింది. ఆ ఒక్క రన్ కూడా వైడ్ రూపంలో కావడం విశేషం. లిస్ట్-ఎ మ్యాచ్‌లో భాగంగా టాస్ గెలిచిన టాస్మానియా కెప్టెన్ జోర్డాన్ సిల్క్ వెస్టర్న్ ఆసియాను తొలుత బ్యాటింగ్‌కు అహ్వానించాడు. ఈ క్రమంలో ఓపెనర్ అరోన్ హారీడ్ 7 పరుగులతో పేసర్ టామ్ రోజర్స్ ఔట్ చేయగా, మరో ఓపెనర్ ఆర్సీ షార్ట్ 22 పరుగులకు చేరుకోగానే బ్యూ వెబ్‌స్టర్ పడగొట్టాడు. వన్‌డౌన్ బ్యాటర్ బాన్ క్రాఫ్ట్ 14 పరుగులుతో ఉండగా అతడిని కూడా పడగొట్టి తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ నేపథ్యంలో వెస్టర్న్ ఆస్ట్రేలియా 15 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 49 పరుగులు చేసింది. అయితే ఆ తర్వాతి ఓవర్ నుంచే టాస్మానియా స్పిన్నర్ బ్యూ వెబ్‌స్టర్ తన మ్యాజిక్ మొదలుపెట్టాడు. 16వ ఓవర్లో 2 వికెట్లు తీయగా, వెస్టర్న్ ఆస్ట్రేలియా స్కోరు 52/4గా ఉంది. ఇక ఆ తర్వాత వెబ్‌స్టర్ వెనుదిరిగి చూడలేదు. పేసర్ బిల్లీ స్టాన్‌లేక్‌తో కలిసి కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లకు దిమ్మతిరిగేలా షాకిస్తూ వరుసగా పెవిలియన్‌కు పంపాడు. వెస్టర్న్ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 17వ ఓవర్లో బిల్లీ స్టాన్‌లేక్ 2 వికెట్లు కూల్చగా, 18వ ఓవర్ ఆఖరి బంతికి వెబ్‌స్టర్ తన ఖాతాలో మరో వికెట్‌ను జమ చేసుకున్నాడు. అదే విధంగా 20వ ఓవర్లో మరో 2 వికెట్లు తీసిన ఈ రైటార్మ్ ఆఫ్ బ్రేక్ స్పిన్నర్ ఆ మరుసటి ఓవర్లో 10 వికెట్‌ను కూల్చాడు. దీంతో వెస్టర్న్ 20.1 ఓవర్లలో 53 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ క్రమంలో 28 బంతుల వ్యవధిలో వైడ్ రూపంలో ఒక్క పరుగు పొందిన వెస్టర్న్ ఏకంగా 8 వికెట్లు కోల్పోవడంగమనార్హం. 53 పరుగులకే చాపచుట్టేసిన వెస్టర్న్ ఆస్ట్రేలియా వన్డే కప్ చరిత్రలో రెండో అత్యల్ప స్కోరు నమోదు చేసింది.

## హాకీ టెస్ట్‌లో జర్మనీ గెలుపు
### రెండో ఆటలో భారత్ ఆధిక్యం




**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత జర్మనీకి భారత్ గట్టి షాక్ ఇచ్చింది. పురుషుల హాకీ టెస్ట్ టోర్నమెంట్‌లో ఢిల్లీ మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో జర్మనీతో తన చివరిదైన రెండో మ్యాచ్‌లో టీమిండియా 5-3 గోల్స్ తేడాతో ఆధిక్యం సంపాదించి జర్మనీని ఓడించింది. భారత్ తరపున సుఖ్‌జీత్ సింగ్ 34వ నిముషం, 48వ నిముషంలో 2 గోల్స్ చేశాడు. అలాగే కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ 42వ నిముషంలోను, 43వ నిముషంలోను 2 గోల్స్ కొట్టాడు. ఇక అభిషేక్ 45వ నిముషంలో ఒక గోల్ చేసి భారత్ హాకీ జట్టు విజయానికి మార్గం చూపించాడు. ఈ విజయంతో జర్మనీ, భారత్ గోల్స్ సమమైంది. ఇక జర్మనీ జట్టుకు ఇలియన్ మస్కోర్ 7వ నిముషం, 57వ నిముషంలో 2 గోల్స్ అందిచాడు. అలాగే 60వ నిముషంలో హెన్రిక్ మెర్ట్‌జెన్స్ ఒక గోల్ చేశాడు. ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో భారత్ జట్టు 0-2 తేడాతో ఓడిపోయింది. దీంతో రెండో మ్యాచ్‌లో భరత్ నెగ్గడంతో సిరీస్ 1-1తో సమమైంది. ఈ నేపథ్యంలో సిరీస్ విజేతను నిర్ణయించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా షూటౌట్ నిర్వహించి విజేతను నిర్ణయించారు. ఈ షూటౌట్‌లో 3-1 తేడాతో జర్మనీ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకుంది.

## వాణిజ్యం


## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 25:** గత కొన్నిరోజులుగా ఇన్వెస్టర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు, శుక్రవారం మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్లు మేర నష్టపోగా, తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24,200 పాయింట్ల దిగువకు చేరింది. బలహీన త్రైమాసిక ఫలితాలు, ఎఫ్ఐఐల అమ్మకాల కారణంగా సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయి రెండున్నర నెలల కనిష్ట స్థాయికి చేరాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.6లక్షల కోట్లు క్షీణించి దాదాపు రూ.43.7 లక్షల కోట్లకు చేరింది. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే చలించింది. చివరికి సెన్సెక్స్ 662 పాయింట్ల నష్టంతో 79,402 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 218.60 పాయింట్లు క్షీణించి 24,180.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.09గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారీ నష్టాలను చవిచూసింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్ ప్రధానంగా నష్టపోయాయి. ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకువంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.70 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,732 డాలర్ల వద్ద ట్రేడయింది. బలహీన త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపరుస్తున్నాయి. పెద్ద పెద్ద, ప్రధాన కంపెనీల త్రైమాసిక ఫలితాల్లో మెరుపులు లేకపోవడం సూచీల పతనానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. గతేడాదితోపోలిస్తే లాభంలో 40శాతం క్షీణత నమోదు చేసిన ఇండస్ ఇండ్ బ్యాంకు, శుక్రవారం ఇంట్రాడేలో ఏకంగా 19శాతం నష్టపోయింది. విదేశీయ ఇన్వెస్టర్ల అమ్మకాలు కూడా మన సూచీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. గత 19సెషన్లుగా ఎఫ్ఐఐలు విక్రయదారులుగా కొనసాగుతున్నారు. ఈ యేడాది ఎన్నడూ లేనిరీతిలో అమ్మకాలకు తెగబడుతున్నారు. గురువారం నాటి ట్రేడింగ్‌లో రూ.5,062కోట్ల విలువైనషేర్లను వీరు విక్రయించగా, డిఐఐలురూ.3,620కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.



## 63% పెరిగిన సత్య నాదెళ్ల వేతనం

**వాషింగ్టన్, అక్టోబరు 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల జీతం పెరిగింది. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆయన 79.1 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు. ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో అదుకున్న 48.5 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 63శాతం ఎక్కువ. జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మైక్రో సాఫ్ట్ వృద్ధిలో దూసుకెళ్లింది. దీంతో కంపెనీ షేర్లు దాదాపు 31.2 శాతం లాభపడ్డాయి. అలా మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 3 లక్షల కోట్ల డాలర్లను దాటింది. దీంఒ నాదెళ్ల స్టాక్ అవార్డులు 39 మిలియన్ డాలర్ల నుంచి 71 మిలియన్ డాలర్లకు పెరిగాయి. కృత్రిమ మేధ (ఎఐ) రేసులో రాణించేందుకు కంపెనీ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అందులో భాగంగానే చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ పెట్టుబడులు పెట్టింది. మైక్రోసాఫ్ట్‌లో అందించిన సేవలకుగానూ నాదెళ్ల కు 5.2 మిలియన్ డాలర్లు నగదు ప్రోత్సాహకం అందునున్నట్లు కంపెనీ ఫైలింగ్ తెలిపింది. అయితే ఆయనకు రావాల్సిన 10.7 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో అనేక సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనల కారణంగా ప్రోత్సాహకం తగ్గినట్లు తెలుస్తోంది. ఇక కంపెనీ సిఇఒల వేతనాల విషయానికి వస్తే, ఆపిల్ సిఇఒ టీమ్ కుక్ 2023లో 63.2 మిలియన్ డాలర్ల జీతం పొందారు. చిప్ తయారీ కంపెనీ ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్ 2024లో 34.2 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు.



## పిఎం ముద్ర యోజన రుణ పరిమితి రెట్టింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ప్రధాన మంత్రి ముద్ర యోజన రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఈ పథకం కింద అందించే రుణాలను రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సూక్ష్మ, చిన్నతరహా సంస్థలకు రుణాలను అందించడమే లక్ష్యంగా కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకానికి సంబంధించి రుణ పరిమితిని పెంచుతున్నట్లు బడ్జెట్‌లో ఇదివరకే నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలు ఉంటాయి. శిశు రుణాల కింద రూ.50వేల వరకు, కిశోర రుణాల కింద రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు, తరుణ్ రుణాల కింద రూ.5-10 లక్షల మేర ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు. అయితే తాజాగా తరుణ్ ప్లస్ పేరిట కొత్త కేటగిరీని జోడించారు. ఈ తరహా రుణ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇంతకుముందు ఎవరైతే ఈ తరహా రుణాలు పొంది వాటిని తిరిగి చెల్లించి ఉంటారో వారికి మాత్రమే ఈ రుణాలు అందుతాయని స్పష్టం చేసిది. 2015లో కేంద్రం పిఎంఎంవైను ప్రారంభించింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నిధులు సమకూర్చాలనే ఉద్దేశంతో కేంద్రం దీన్ని తీసుకొచ్చింది.



## బాధలో కూరుకుపోయిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, అక్టోబరు 25:** ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సేవలు అందిస్తున్న ట్విట్టర్ ప్లాట్‌ఫారమ్‌ను దాదాపు 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. మస్క్ వచ్చిన తర్వాత ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ కంపెనీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. వీటన్నింటి తర్వాత 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆర్థిక ఫలితాల వివరాలను కార్పొరేట్ వ్యవహారాల శాఖలో దాఖలు చేసింది. ఇండియాలో ట్విట్టర్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా పనిచేస్తున్న ఎక్స్ ఆదాయాలతో పాటు లాభాలు భారీగా క్షీణించినట్లు వెల్లడైంది. గత యేడాదితో పోలిస్తే కంపెనీ భారతీయ విభాగం ఆదాయం దాదాపు 90శాతం పడిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.207.7 కోట్లుగా ఉన్న ట్విట్టర్ ఆదాయం ప్రస్తుతం రూ.21.1 కోట్లకు తగ్గింది. ఇదే క్రమంలో కంపెనీ లాభం కూడా 90శాతం తగ్గి రూ.30.4 కోట్ల నుంచి రూ.3.1 కోట్లకు పడిపోయింది. ట్విట్టర్ కంపెనీని మస్క్ స్వాధీనం చేసుకున్న తర్వాత ఇండియాలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 90శాతం మందిని తొలగించింది. దీని తర్వాత కంపెనీ ఆదాయం కూడా భారీ క్షీణతను చూసింది. ట్విట్టర్‌లో ప్రస్తుతం భారతదేశంలో 12 మంది మాత్రమే పని చేస్తున్నారు. వారి జీతాలు,ఖర్చులు కేవలం రూ.6.2 కోట్లుగా, తొలగింపులకు ముందు వ్యయాలురూ.130.1 కోట్లుగా ఉన్నాయి. ఉద్యోగుల తొలగింపులతో ఖర్చులు దాదాపు 95శాతం తగ్గిపోయాయి. మస్క్ ట్విట్టర్ కంపెనీని సొంతం చేసుకున్న తర్వాత సబ్‌స్క్రిప్షన్ మోడల్ తీసుకురావడంతో ఆదాయాల మార్గం ఏర్పడింది. అయితే ఇతర మార్గాల్లో వస్తున్న ఆదాయాలు భారీగాక్షీణతను చూసినట్లు వెల్లడైంది. వాస్తవానికి ఇండియాలో కోట్ల మంది కస్టమర్లు ఉన్న ట్విట్టర్ దాని ద్వారా ఆదాయాలను ట్యాప్ చేయడంలో భారీగా వెనపడిందని చెప్పుకోవచ్చు. కేవలం ఒక్క రోజులో ఎలాన్ మస్క్ సంపద ఏకంగా 33.5 బిలియన్ డాలర్లు పెరిగి 270 బిలియన్ డాలర్లకు చేరుకుంది. వాస్తవానికి ఇదొక పెద్ద రికార్డు. ఎందుకంటే ఇంత భారీ స్థాయిలో డబ్బును కేవలం ఒక్క రోజులో ఏ బిలియనీర్ సంపాదించి ఉండకపోవచ్చు. మస్క్ తర్వాత బిలియనీర్ల జాబితాలో రెండవ స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ మధ్య దాదాపు 61 బిలియన్ డాలర్లు తేడా ఉంది.



## రతన్ టాటా పెంపుడు శునకం 'టిటో'కు వాటా!

**ముంబై, అక్టోబరు 25:** రతన్ టాటా మూగజీవాలపై ఎంత ప్రేమ చూపించేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన చివరి శ్వాస వరకూ తన పెంపుడు జంతువుల సంరక్షణకు లోటు రాకుండా ఏర్పాట్లు చేశారు. ఒక నివేదిక ప్రకారం రతన్ టాటా రాసిన రూ.10వేల కోట్ల వీలునామాలో తన పెంపుడు జర్మన్ షెపర్డ్ శునకం 'టిటో'ను చేర్చారు. ఈ శునకానికి 'అపరిమిత' సంరక్షణ కోసం ప్రత్యేక నిబంధనలను రూపొందించినట్లు తెలిసింది. ఐదారేళ్ల క్రితం ఇదే పేరుతో ఇంతకు ముందున్న శునకం చనిపోయిన తర్వాత ఇప్పుడున్న టిటోను ఆయన తెచ్చుకుని సంరక్షణ బాధ్యతలు చూసేవారు. రతన్ టాటా దగ్గర చాలా యేళ్లుగా వంటమనిషిగా పనిచేస్తున్న రాజన్ షా ఇకపై టిటో సంరక్షణ బాధ్యతలు చూసుకుంటారు. నివేదిక ప్రకారం టాటాతో మూడు దశాబ్దాలుగా ఉంటున్న పనిమనిషి సుబ్బయ్యకు సంబంధించిన నిబంధనలను కూడా వీలునామాలో చేర్చారు. రూ.10 వేల కోట్లకుపైగా ఉన్న రతన్ టాటా ఆస్తులలో అలీ బాగ్‌లోని 2వేలచదరపు అడుగుల బీచ్ బంగ్లా, ముంబైలోని జుహు తారా రోడ్‌లోని 2-అంతస్తుల ఇల్లు, రూ.350 కోట్లకు పైగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు, టాటా సన్స్‌లో 0.83శాతం వాటా ఉన్నాయి. దీన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్‌కి బదిలీ చేయనున్నారు.



నాణ్యతకు సీల్,

## మరో కొత్త సేవలకు స్విగ్గీ శ్రీకారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** త్వరలో పబ్లిక్ ఇష్యూకు రాబోతున్న ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో ఉండే తమ బంధుమిత్రులకు ఫుడ్ ఆర్డర్ చేసుకునేలా ఇంటర్నేషనల్ లాగిన్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. అమెరికా, కెనడా, జర్మనీ, యుకే తదితర దేశాల నుంచి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. స్విగ్గీలో ఫుడ్ ఆర్డర్‌తో పాటు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో వస్తువులు, డైనవుట్ ద్వారా టేబుల్స్ కూడా బుక్ చేయొచ్చని స్విగ్గీ తెలిపింది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులు, యుపిఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని పేర్కొంది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో నివసిస్తున్న తమ వారిని సర్‌ప్రైజ్ చేసేందుకు ఈ సదుపాయం వినియోగించుకోవచ్చని స్విగ్గీ సహ వ్యవస్థాపకులు ఫణి కిషన్ పేర్కొన్నారు. త్వరలో స్విగ్గీ ఐపిఒకు రాబోతోంది. ఇప్పటికే సెబి నుంచి ఆమోదం పొందిన ఆ సంస్థ, సుమారు రూ.10వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఫ్రెష్, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనుంది. ఈ క్రమంలోనే ఇటీవల ప్లాట్‌ఫామ్ ఫీజు పెంచింది. దీంతో పాటు ఆహార బోల్ట్ పేరుతో 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ, బల్క్ ఆర్డర్ల కోసం ఎక్స్ఎల్ పేరిట కొత్త తరహా సేవలకు శ్రీకారం చుడుతూ వస్తోంది. తాజాగా ఇంటర్నేషనల్ లాగిన సదుపాయాన్ని తీసుకురావడం విశేషం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.